Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారము

Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.

RNI No.52722/90 సంపుటి : 32 సంచిక : 191 విశాఖపట్నం, 11 మే 2023 గురువారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## స్టాంపు పేపర్ల స్థానే ఈ-స్టాంపింగ్

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** అఫిడవిట్లకు, అగ్రిమెంట్లకు, దస్తావేజుల రిజిస్ట్రేషన్‌కు స్టాంపు పేపర్ల స్థానంలో ఇకపై స్టాక్ హోల్డింగ్ కార్పొరేషన్ వారిచే ఈ-స్టాంపింగ్ విధానం అమలులోకి వచ్చిందని డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ విశాఖపట్నం జి.బాలకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ స్టాంపింగ్ విధానంలో కూడా ప్రజలు తమకు అవసరమైన నాన్ జ్యూడీషియల్ స్టాంపులను పొందవచ్చునని ఈ-స్టాంపింగ్ ద్వారా చేయబడిన స్టాంపులు సాధారణ నాన్ జ్యూడీషియల్ బాండ్ పేపర్లతో సమానంగా పరిగణించబడతాయని, వీటిని దస్తావేజుల రిజిస్ట్రేషన్ నిమిత్తం నిరభ్యంతరంగా వాడుకోవచ్చునని ఆయన తెలిపారు. ఈ-స్టాంపింగ్ ద్వారా స్టాంపు వెండర్లు లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకుంటే స్టాక్ హోల్డింగ్ కార్పొరేషన్ వారు వెంటనే లైసెన్సులు మంజూరు చేస్తారని, ఈ-స్టాంపింగ్ ద్వారా ముద్రలు పొందిన దస్తావేజులను సబ్ రిజిస్ట్రార్లు ఆమోదిస్తారని, ఈ మేరకు వారికి ఆదేశాలు జారీ చేయబడ్డాయని బాలకృష్ణ తెలిపారు. విశాఖపట్నం రేంజ్ డిఐజి పరిధిలో విశాఖపట్నం, అనకాపల్లి మరియు అల్లూరి సీతారామరాజు జిల్లాలలో ఉన్న అన్ని జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలలో నాన్ జ్యూడీషియల్ స్టాంప్ పేపర్లు కూడా అందుబాటులో ఉన్నాయని, 10, 20, 50, 100 ముఖ విలువ గల స్టాంపులు రిజిస్ట్రార్ కార్యాలయాల్లోను, అధికృత స్టాంప్ వెండర్ల వద్ద అమ్మకానికి సిద్ధంగా ఉన్నాయని ఆయన తెలిపారు.

నాన్ జ్యూడీషియల్ స్టాంపుల కృత్రిమ కొరత సృష్టించినను, అధిక ధరలకు విక్రయించినను తమకు ఫిర్యాదు చేయాలని వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని బాలకృష్ణ తెలిపారు.

## రాజస్థాన్‌లో 5500 కోట్ల ప్రాజెక్టులను జాతికి అంకితం చేసిన ప్రధాని

**విజయవాడ, (పీఐబీ):** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈ రోజు న రాజస్థాన్ లోని నాథ్ ద్వారా లో 5500 కోట్ల రూపాయల కు పైగా విలువ కలిగిన ప్రాజెక్టుల కు శంకుస్థాపన చేయడం, ప్రారంభించడం మరియు వాటిని దేశ ప్రజల కు అంకితం ఇవ్వడం చేశారు. ఈ అభివృద్ధి ప్రాజెక్టు లు మౌలిక సదుపాయాల ను వృద్ధి చెందింప చేయడం తో పాటుగా ఆ ప్రాంతంలో కనెక్టివిటీ పైన కూడాను దృష్టి ని సారించనున్నాయి. ఆ ప్రాంతం లో రైల్ వే మరియు రోడ్డు ప్రాజెక్టు లు సరకుల తో పాటు, సేవల అందజేత కు మార్గాన్ని సుగమం చేయనున్నాయి. తద్వారా ఆ ప్రాంతం లో వ్యాపారాని కి మరియు వాణిజ్యానికి ఉత్తేజం లభించి మరి ప్రజల సామాజిక స్థితి, ఆర్థిక స్థితి మెరుగు పడనున్నాయి.

సభికులు నుు ఉద్దేశించి ప్రధాన మంత్రి ప్రసంగిస్తూ, వైభవోపేతం అయినటువంటి భగవాన్ శ్రీనాథ్ విరాజిల్లుతున్నటువంటి ఈ మేవాడ్ గడ్డ ను సందర్శించే అవకాశం లభించినందుకు కృతజ్ఞత ను వ్యక్తం చేశారు. ముందుగా నాథ్ ద్వారా లో శ్రీనాథ్ జీ ఆలయం లో తాను దైవాన్ని దర్శించి, పూజ కార్యక్రమం లో పాలుపంచుకొన్న సంగతి ని ప్రధాన మంత్రి ప్రస్తావించారు. 'అజాదీ కా అమృత్ కాల్' లో ఒక 'ఏకసిత భారత్' తాలూకు లక్ష్యాల ను సాధించడం కోసం ఆశిస్సు లు అందజేయవలసింది గా దైవాన్ని వేడుకొన్నట్లు ప్రధాన మంత్రి వెల్లడించారు.

ఈ రోజు న ఏయే ప్రాజెక్టుల కు అయితే శంకుస్థాపన మరియు వాటి ని దేశ ప్రజల కు అంకితమివ్వడం జరిగిందో ప్రధాన మంత్రి ప్రస్తావిస్తూ, ఆయా ప్రాజెక్టు లు రాజస్థాన్ లో కనెక్టివిటీ ని వృద్ధి చెందింప చేస్తాయన్నారు. ఉదయ్ పుర్ మరియు శ్యామలాజీ మధ్య జాతీయ రాజమార్గాన్ని ఆరు దోవల ను కలిగివుండే విధం గా తీర్చిదిద్దే కార్యంతో ఉదయ్ పుర్, డుంగర్ పుర్, బాంస్ వాడా ప్రాంతాల కు చాలా ప్రయోజనం కలుగుతుందని ఆయన వివరించారు. ఎన్ హెచ్-25 లోని బిలాడా-జోధ్ పుర్ సెక్షన్ నిర్మాణం తో జోధ్ పుర్ మరియు సరిహద్దు ప్రాంతం వరకు చేరుకోవడం చాలా సులభం అవుతుందన్నారు. జయ్ పుర్ నుండి జోధ్ పుర్ కు మధ్య ప్రయాణం సైతం మూడు గంటల మేరకు తగ్గిపోతుంది. అంతేకాకుండా కుంభల్ గఢ్, ఇంకా హల్దీ ఘాట్ ల వంటి ప్రపంచ వారసత్వ ప్రదేశాల కు చేరుకోవడం చాలా సులభం అయిపోతుందని ఆయన అన్నారు. "శ్రీ నాథ్ ద్వారా నుండి ఏర్పాటు చేసే క్రొత్త రైల్ వే లైను మేవాడ్ ను మార్ వాడ్ తో కలుపుతుంది, దీని ద్వారా చలువరాయి, గ్రానైటు వంటి రంగాల తో పాటు గనుల తవ్వకం పరిశ్రమ కు దన్ను లభిస్తుంది" అని ఆయన అన్నారు.

"రాష్ట్రం యొక్క అభివృద్ధి తో దేశం యొక్క అభివృద్ధి సిద్ధిస్తుంది అనే సిద్ధాంతాన్ని భారతదేశం ప్రభుత్వం నమ్ముతున్నది" అని ప్రధాన మంత్రి వ్యాఖ్యానించారు. భారతదేశం లో అతి పెద్ద రాష్ట్రాల లో ఒక రాష్ట్రం గా రాజస్థాన్ ఉందని ఆయన అన్నారు. ఈ రాష్ట్రం భారతదేశం యొక్క ధైర్యం, భారతదేశం యొక్క సాహసం, భారతదేశం యొక్క వారసత్వం, ఇంకా భారతదేశం యొక్క సంస్కృతి లకు ఆలవాలం గా ఉంది అని ప్రధాన మంత్రి స్పష్టం చేశారు. రాజస్థాన్ అభివృద్ధి తో దేశం యొక్క అభివృద్ధి ప్రత్యక్షం గా ముడిపడి ఉందని ప్రధాన మంత్రి అన్నారు. ఈ రాష్ట్రం లో ఆధునిక మౌలిక సదుపాయాల కల్పన కు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యాన్ని ఇస్తోందని ఆయన చెప్పారు. ఆధునిక మౌలిక సదుపాయాలంటే అవి రైలుమార్గాల కు మరియు రోడ్డుమార్గాల కు పరిమితం కాదు, అవి పల్లెల కు మరియు నగరాల కు మధ్య కనెక్టివిటీ ని సైతం పెంచుతాయిబీ అంతేకాదు, సదుపాయాల కు దన్నుగా నిలచి సమాజాన్ని జోడిస్తాయి. డిజిటల్ కనెక్టివిటీ ని విస్తరించడం ప్రజల జీవన సౌలభ్యాని కి దోహదపడుతుందని ఆయన వివరించారు. ఆధునిక మౌలిక సదుపాయాలు సదర ప్రాంత వారసత్వాన్ని ప్రోత్సహించడం ఒక్కటే కాకుండా అభివృద్ధి కి ఒక ఉత్తేజాన్ని కూడా ఇస్తాయి అని ఆయన

(మిగతా 2లో)

## విజయవాడలో ఐదు రోజుల శ్రీలక్ష్మీ మహా యజ్ఞం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దేవాదాయ ధర్మాదాయ శాఖ నిర్వహణలో తేదీ 12 /5/ 2023. శుక్రవారం నుండి 17 /5 /2023 బుధవారం వరకు ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియం విజయవాడ నందు అష్టోత్తర శత కుండాత్మక చండీ రుద్ర రాజశ్యామల సుదర్శన సహిత శ్రీ లక్ష్మి మహా యజ్ఞము భారతీయ సంస్కృతి సనాతన ధర్మ పరిరక్షణ ఆంధ్ర ప్రదేశ్ సర్వతోముఖాభివృద్ధి సమస్త రాష్ట్ర ప్రజల శాంతి సౌభాగ్యాల కోసం పాడిపంటలు సమృద్ధి ప్రకృతి మాత అనుగ్రహం కొరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ దేవాదాయ ధర్మాదాయ శాఖ ద్వారా 108 కుండమలతో చతురాగమయుతముగా గావించే మొట్టమొదటి "మహా యజ్ఞము " వైఖానసం పాంచరాత్రం శైవం దైవం వైదిక స్మార్తం అనే నాలుగు ఆగమములతో యజ్ఞములు వామములు మరియు వీరశైవము తంత్రసారము గ్రామ దేవత ఆరాధన చత్రాద శ్రీ వైష్ణవము అనే నాలుగు ఆగమముల ప్రకారముగా జప పారాయణములు నిర్వహిస్తూ ప్రజాసంక్షేమం కోసం హోమం చేస్తున్న మహోన్నత మైన యజ్ఞం ఇది. ఈ కార్యక్రమాన్ని దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లుగా సింహాచల దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వి. త్రినాథరావు తెలియజేశారు శాఖా పరంగా రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ ఎస్ సత్యనారాయణ ఆధ్వర్యంలో అన్ని చర్యలు చేపడుతున్నామని ఈ మహా యజ్ఞానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ దంపతులు దీక్షాధారణ చేయునట్లుగా వివరించారు ఈ ఐదు రోజుల మహా యజ్ఞ కార్యక్రమంలో భాగంగా ఉదయము పూజలు అభిషేకాలు హోమాలు జరుగుతాయని సాయంత్రం వేళలో వివిధ ప్రముఖ దేవస్థానాల స్వామివారిల ఉత్సవ మూర్తులకు కల్యాణోత్సవాలు పీఠాధిపతుల అనుగ్రహ భాషనాలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వివరించారు ఈ మహా యజ్ఞాన్ని భక్తులు వేలాదిగా తరలివచ్చి యజ్ఞమును వీక్షించి తీర్థమును యజ్ఞ ప్రసాదమును స్వీకరించి తరించవలసిందిగా దేవాలయ శాఖ తరపున కోరుతున్నామని సింహాచలం దేవస్థానం ఈవో వి త్రినాథరావు తెలియజేశారు.

## టిడ్కో లబ్ధిదారులచే జమ్మానకు సన్మానం

పార్వతీపురం మన్యం జిల్లా : ఈ రోజు ఏ.పి.టిడ్కో ఛైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్ పర్యటనలో భాగముగా పార్వతీపురం 22 వ వార్డ్ పార్టీ ముఖ్య నాయకుల ఆహ్వానం మేరకు టిడ్కో లబ్ధిదారుల తో కలిసి జగనన్న కు చెబుదాం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగింది.

ఈ సందర్భంగా మాట్లాడుతూ అర్హులైన అందరికి గృహ సదుపాయం కల్పిస్తూ టిడ్కో గృహాలను అందిస్తూ రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయని తెలుపుతూ ఇంకా అర్హులై ఎవరికైన సంక్షేమ కార్యక్రమాలు అందకపోతే లిజగనన్న కి చెప్పుదాం ..... కార్యక్రమాని వివరిస్తూ ముఖ్య అతిథిగా విచ్చేసిన టిడ్కో ఛైర్మన్ శ్రీ.జమ్మాన ప్రసన్న కుమార్ వార్డ్ ప్రజలు మరియు నాయకులు హర్ష ధ్వానాలతో హారతులు విజయ తిలకము దిద్దుతు ఆత్మీయంగా పలకరిస్తూ సాదర స్వాగతం పలుకుతూ ఘనముగా సత్కరిస్తు రాబోయే రోజుల్లో అత్యున్నత స్థాయిలో ప్రజా సేవలో కొనసాగాలని ఆశీర్వదించడం జరిగింది.

అర్హులైన ఏ వ్యక్తులు సంక్షేమ కారక్రమాలు పొందకుండా ఉండకూడదు అనే వినూత్నమైన కార్యక్రమంలో 1902 కి కాల్ చేసి తమ సమస్యకు పరిష్కారం పొందుతారు అని తెలపడమైనది

ఈ కార్యక్రమములో గౌరవ.శ్రీ.వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి గా అంధ్రప్రదేశ్ కు ముఖ్యమంత్రి అయిన తర్వాత వారి సారధ్యంలో ప్రవేశపెట్టిన అనేక సంక్షేమాభివృద్ధి పథకాలు, సుపరిపాలన ద్వారా ప్రజలకు చేస్తున్న మేలును క్షేత్రస్థాయిలో గడప గడపకు వెళ్లి ప్రజలకు వివరించి ఈ ప్రభుత్వం చేస్తున్నటువంటి కృషిని అందరికి తెలియజేసి రాబోయే రోజుల్లో ఈ అంధ్రప్రదేశ్ కు ముఖ్యమంత్రి గా జగన్ మోహన్ రెడ్డి గారే ఉండాలనే ఆకాంక్షతో పెద్ద ఎత్తున చూసి కొంత మంది ప్రతిపక్ష నేతలు ఓర్వలేకపోతున్నారని ప్రజలకు వివరించడం జరిగింది,అదే విధముగా ఈ

(మిగతా 2లో)

## విశాఖలో సైనిక భవన్ నిర్మాణానికి రక్షణ మంత్రిని కోరిన ఎంపీ జీవీఎల్



విశాఖపట్నంలో సైనిక్ భవన్, సైనిక్ రెస్ట్ హౌస్ నిర్మాణానికి మద్దతు కోరుతూ రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను కలిసిన బీజేపీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు.

విశాఖపట్నంలో సేవలందిస్తున్న సైనికులు మరియు మాజీ సైనికులకు మెరుగైన ఆరోగ్య సౌకర్యాల కోసం తన ఎంపీ లాడ్స్ నిధులను ఇవ్వడానికి ముందుకొచ్చిన బీజేపీ ఎంపీ జీవీఎల్.

జీవీఎల్ కు పలువురి రక్షణ దళాల అధికారులు, మాజీ సైనికుల అభినందనలు కృతజ్ఞతలు.

దేశ రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో జరిగిన సమావేశంలో, భాజపా రాజ్యసభ ఎంపీ జీవీఎల్ నరసింహారావు విశాఖపట్నంలో సైనిక భవన్ మరియు సైనిక్ రెస్ట్ హౌస్ నిర్మాణం యొక్క ఆవశ్యకతను ప్రధానంగా ప్రస్తావించారు

విశాఖపట్నం తూర్పు నౌకాదళ కమాండ్‌కు ప్రధాన కార్యాలయం అయినందువల్ల, అక్కడ ఎక్కువ మంది మాజీ

(మిగతా 2లో)

## నేడు విశాఖలో ముఖ్యమంత్రి పర్యటన

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ నగరానికి అంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి పర్యటించనున్న ప్రాంతాలలో ఏర్పాట్లను జివిఎంసి కమిషనర్ సి ఎం సాయికాంత్ వర్మ అధికారులతో కలసి పరిశీలించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, విశాఖ నగరంలో ఈ నెల 11వ తేదీన ముఖ్యమంత్రి పలు కార్యక్రమాలపై పర్యటించనున్నందున సి ఎం పాలెం క్రికెట్ స్టేడియం నుండి ఆరిలోవ అపోలో హాస్పిటల్ వరకు, అపోలో హాస్పిటల్ నుండి బీచ్ రోడ్డు లోని సీ హ్యారియర్ మ్యూజియం, సీ హ్యారియర్ మ్యూజియం నుండి ఎయిర్ పోర్ట్ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. సెంటర్ మీడియన్ లలో గ్రీనరి బాగా ఉండేటట్లు ఏర్పాటు చేయాలని డిడి(హార్టికల్చర్) ఎం. దామోదర రావు ను ఆదేశించారు. రోడ్లపై, రోడ్ల మధ్యలో గల సెంటర్ మీడియన్ లలో వ్యర్థాలు లేకుండా పారిశుద్ధ్య పనులను నిత్యం పరిశీలించాలని అదనపు కమిషనర్ డాక్టర్ వి సన్యాసిరావుకు, విద్యుత్ దీపాలను పరిశీలించాలని, జరుగుచున్న రోడ్ల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ప్రధాన ఇంజనీర్ రవికృష్ణ రాజుకు కమిషనర్ ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటించనున్న ప్రాంతాలలో ఎటువంటి లోపాలు లేకుండా అధికారులు పర్యటిస్తూ పరిశీలించాలని కమిషనర్ అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో పర్యవేక్షక ఇంజనీర్లు, కార్యనిర్వాహక ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

# మంగళంపల్లి జయంతికి సంగీత విభావరి

విశాఖ మ్యూజిక్ అకాడమి ప్రతియేటా ప్రముఖ వాగ్గేయకారులు పద్మవిభూషణ్ డా. మంగళంపల్లి బాలమురళీకృష్ణ జన్మదినాన ఆయనకు గౌరవ సూచకంగా ప్రత్యేకంగా ఒక సంగీతసభను నిర్వహిస్తూ వస్తోంది రసజ్ఞులకూ విశాఖవాసులకూ విదితమే.

అంతటి గొప్పవాగ్గేయకారులూ, సంగీతవిద్వాంసులూ, గానమరుర ధరూలూ, వివిధ సంగీతవాద్యనిపుణులూ, అనేక అపూర్వరాగాల సృష్టికర్త అయిన మహోన్నతమైన తెలుగువానికి తగినవిధంగా నివాళుల నర్పించాలంటే, అంతమాత్ర ప్రయత్నం సరిపోదని అకాడమి భావించింది. సంగీతప్రపంచంలోనే అంతటి జ్ఞానఖని, వాగ్గేయకారుడూ, సంగీతనిధి, మరొకరు జన్మించలేదంటే అతిశయోక్తి కానేరదు.

అందువలన, ఆ వాగ్గేయకారుని రచనలు కేవలం పుస్తకాలకో, సిడిలకో పరిమితమైపోకుండా, భవిష్య తరాలకు అందజేసే ప్రయత్నంగా ప్రస్తుతతరం సంగీతకళాకారులద్వారా ఆ గొప్పరచనలకు ప్రాముఖ్యతను సంతరించవజేస్తూ, ప్రాచుర్యాన్ని సమకూర్చడానికి అకాడమి ఒక ప్రణాళికను రూపొందించుకుంది.

ఆ బాధ్యతను అకాడమీ ఆనందంగా స్వీకరిస్తూ, ప్రణాళికలో భాగంగా బాలమురళీకృష్ణ రచించి గానం చేసిన వివిధ సంగీత ప్రక్రియలపై మొట్టమొదటిమారు గతసంవత్సరం జూన్ నెలలో లిగాత్రసంగీతపోటీలనులిని నిర్వహించింది. విజేతలకు ఆకర్షణీయమైన నగదుబహుమతులను, మెమెంటోలను, ప్రామాణికపత్రాలను, బాలమురళీకృష్ణగారి జన్మదినాన జూలైనెలలో అందించి ప్రోత్సహించింది.

లెరెండవయేదాది ఈసంవత్సరం మరికొంతమంది కళాకారులకు అవకాశం కల్పించేవిధంగా, ఆంధ్ర, తెలంగాణా రాష్ట్రాల పోటీదారులు ప్రత్యక్షంగా పాల్గొనదలచినవారు పాల్గొనగ, అంతర్జాల మాధ్యమంలోకూడా పాల్గొనేవారికి కూడా అవకాశం యీయదలచింది.

వయసు ప్రాతిపదికపై ఈ క్రింద సూచించిన విధంగా నాలుగు విభాగాలలో పోటీలు నిర్వహించడం జరుగుతుంది. ముందుముందు ప్రోత్సాహాన్ని అందించే విధంగా ఆకర్షణీయమైన నగదు బహుమతులు, మెమెంటోలు, సర్టిఫికేట్లను విజేతలకు అందిస్తాంది అకాడమి.

వాగ్గేయకారులు డా.మంగళంపల్లి బాలమురళీకృష్ణ రచనలపై విశాఖ మ్యూజిక్ అకాడమి నిర్వహిస్తున్న గాత్రసంగీత పోటీ వివరాలు

మొదటివిభాగము, 12-18 సం. వయస్సువారికి, ఒకవర్ణము -ఒకకీర్తన, 10 ని. సమయము.

**రెండవ విభాగము:** 18-25 సం. వయస్సువారికి ఒక మేళకర్తరాగ కీర్తన ఒక తిల్లానా 15 ని. సమయము

**మూడవ విభాగము:** 25-35 సం. వయస్సువారికి మనోధర్మంతో కూడిన ఒక కీర్తన ఒక తిల్లానా 20 ని. సమయము

**నాల్గవ విభాగము:** 25 సం. పైబడిన వయస్సువారికి బాలమురళికృష్ణ సృష్టించిన రాగంలో రాగం-తానం-పల్లవి 30 ని. సమయము పాటిలన్ని యీాత్రింది చిరునామాలో జరుగుతాయి

CA చంద్రశేఖర్ పీరమంట నివాసం (సద్యోజాతం ట్రస్టు నిర్వాహకులు), 6-20-8, ఈస్ట్ పాయింట్ కాలనీ, విశాఖపట్నం 530017

దరఖాస్తులు పంపుటకు చివరితేది 10.06.2023 పోటీలు జరుగు తేదీలు జూన్ 16 - 17, లి(పోటీదారుల సంఖ్యనుబట్టి ఈ తేదీలలో మార్పులుండవచ్చు)

పీలైనంతవరకూ పోటీదారుల సౌకర్యార్థం అంతర్జాలమాధ్యమంలో వారికి నిర్దేశించిన సమయం ముందుగా తెలియజేయడం జరుగుతుంది. ఒకమారు నిర్దేశించిన సమయంలో మార్పు చేయడం జరగదు. పీలైనంతవరకూ పోటీదారులు ప్రత్యక్షంగా పాడవలసిందిగా అకాడమీ కోరుతోంది.

# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన గుడివాడ, ఆదిమూలపు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** బీచ్ రోడ్డులో ప్రారంభానికి సిద్ధమవుతున్న సీ-హారియర్ మ్యూజియం విశాఖపట్నంలో స్థాపించడమనేది రాష్ట్రానికి గర్వకారణం అని రాష్ట్ర పరిశ్రమల, ఐటి శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. ఈ నెల 11వ తేదీన విశాఖలో జరుగు ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను మంత్రులు గుడివాడ అమర్నాథ్,ఆదిమలుపు సురేష్, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ మల్లికార్జున, జీవీఎంసీ కమిషనర్ సాయికాంత వర్మ, జాయింట్ కలెక్టర్ కె.ఎస్ విశ్వనాథన్ లతో కలిసి ముఖ్యమంత్రి పర్యటన చేయ ప్రదేశాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ముందుగా సీ- హారియర్ మ్యూజియం పనులు అధికారులతో కలిసి పరిశీలించారు. ముఖ్యమంత్రి మ్యూజియం సందర్శన సమయంలో చేయు ఏర్పాట్లపై వివిఎఆర్డిఏ అధికారులకు పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా మంత్రి గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి విశాఖ పర్యటనలో బాగంగా కొన్ని అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు చేస్తున్నట్లు తెలిపారు. మొట్టమొదటిగా ఏ.ఎమ్ పాలెం లో గల వైయస్సార్ క్రికెట్ స్టేడియం దగ్గర రాజశేఖర్ రెడ్డి విగ్రహావిష్కరణ, ఆరిలోవ అపోలో ఆసుపత్రి లో నిర్మించిన అన్కాలజి బ్లాక్ ప్రారంభోత్సవం , అనంతరం బీచ్ రోడ్డులో ఉన్నంటువంటి సి-హారియర్ యుద్ధ విమాన మ్యూజియంను ప్రారంభించడం జరుగుతుందన్నారు. సీ-హారియర్ యుద్ధ విమాన మ్యూజియంను దాదాపు 10 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించినట్లు తెలిపారు. దేశానికి ప్రతిష్టగా నిలబడినటువంటి సీ- హారియర్ మ్యూజియం ప్రపంచంలో ఇతర దేశంలో కేవలం రెండు చోట్ల మాత్రేమే ఉండని, భారతదేశంలో ఒక్క విశాఖపట్నంలో స్థాపించడమనేది రాష్ట్రానికి గర్వకారణం అని తెలిపారు. వివిఎఆర్డిఏ ఆధ్వర్యంలో ఇక్కడ ఏర్పాటు చేసిన సి-హారియర్ మ్యూజియం విశాఖ వాసులకు , టూరిస్టులకు మరింత సమాచారాన్ని , ఆహ్లాదాన్ని చేకూరుస్తుందని అన్నారు. టి యు 142 , కురుసుర సబ్ మెరైన్ పాటు సి- హారియర్ మ్యూజియం కూడా చేర్చడం వలన విద్యార్థులు, యువత ఎన్నో విషయాలను తెలుసుకోడానికి అవకాశం ఉందని తెలిపారు.ఇక్కడ ఏర్పాటు చేసిన యుద్ధ విమానాన్ని గోవా నుంచి తీసుకురావడం జరిగిందన్నారు. రాంనగర్ లోని వివిఎంఆర్డిఏ కాంప్లెక్స్, ఎంవీపీలోని ఇండోర్ స్పోర్ట్స్ ఎరీనాను సీ-హారియర్ మ్యూజియం వద్ద ప్రారంభించనున్నారన్నారు. అనంతరం బీచ్ రోడ్డులోని ఏయూ కన్వెన్షన్ హాల్లో ఎమ్మెల్యే గొల్ల బాబూరావు కుమారుడి వివాహ రిసెప్షన్ వేడుకలకు హాజరవుతారన్నారు.

మున్సిపల్ పరిపాలన మరియు పట్టణాభివృద్ధి మంత్రి ఆదిమూలపు సురేష్ కుమార్ మాట్లాడుతూ బీచ్ రోడ్డులో ప్రారంభించనున్న సీ-హారియర్ మ్యూజియం ప్రత్యేక ఆకర్షణగా నిలవనుందన్నారు. నేవీ, ఎయిర్ ఫోర్స్ కు సంబంధించిన సాంకేతిక అంశాలు ప్రజలకు తెలుసుకునే అవకాశం చాలా తక్కువగా ఉంటుందని కానీ ఈ మ్యూజియం ఏర్పాటు ద్వారా యువత ,పిల్లలు ఎన్నో విషయాలు తెలుసుకోవచ్చని పేర్కొన్నారు. ఇప్పటికే విశాఖలో కురుసుర సబ్ మెరైన్ , టి యు 142 యుద్ధ విమానాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని దీనితోపాటుగా మ్యూజియం ఇక్కడ ఏర్పాటు చేయడం విశాఖ ప్రజలకు, యువతకు, టూరిస్టులకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు .

ఈ కార్యక్రమంలో జీవియంసి కమిషనర్ సాయికాంత్ వర్మ,జాయింట్ కలెక్టర్ కె ఎస్ విశ్వనాథన్ , వివిఎంఆర్డిఏ , జీవీఎంసీ , ఆర్ అండ్ బి , పోలీస్, ఫైర్, ఏపీఈపీడీసీఎల్ తదితర అధికారులు పాల్గొన్నారు.

**పంచాంగం**

**గురువారం 11-05-2022**
**శోభాకృత్ నామ సంవత్సరము**
**ఉత్తరాయనం వసంత రుతువు**
**వైశాఖ మాసం**

**తిథి : బ. షష్ఠి ప. 12.35**
**నక్షత్రం : ఉత్తరాషాఢ సా. 04.21 వ.**
**వర్జ్యం : రా. 08.04 ల 09.34 వ.**

# నకిలీ సిమ్‌కార్డులపై టెలీకాం దాడులు

**విజయవాడ, (పీఐబీ):** దేశంలో అనేక రకాల అక్రమాలతో బాటుగా కృతిమ మేధస్సును ఉపయోగించి ముఖ గుర్తింపు ద్వారా కొన్ని మోసపూరిత సిమ్‌కార్డు కనెక్షన్లను జారీ చేస్తున్న మొబైల్ ఏజెన్సీలను టెలీ కమ్యూనికేషన్ శాఖ గుర్తించింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాల్లో ఇప్పటివరకు 50,825 మోసపూరిత సిమ్ కనెక్షన్లను రద్దు పరిచింది. అలాగే తప్పుడు మార్గాలలో సిమ్‌కార్డులు జారీచేస్తున్న 72 మోసపూరిత ఏజెన్సీలపై పోలీసుకు ఫిర్యాదు చేసినట్లు ఆ శాఖ ఉన్నతాధికారులు తెలిపారు.

# వైద్యశాస్త్రంలో మరో అద్భుతం... ముగ్గురి డీఎన్ఏతో శిశువు

వైద్య శాస్త్రంలో శాస్త్రవేత్తలు అద్భుతాలను అవిష్కరిస్తూనే ఉన్నారు. ఒకరి గుండెను మరొకరికి అమర్చే టెక్నాలజిని తీసుకు వచ్చిన శాస్త్రవేత్తలు ఇప్పుడు మార్పులేం అంటూ ఇన్నాళ్లు అనుకుంటూ వచ్చిన డీఎన్ఏ విషయంలో కూడా విప్లవాత్మక మార్పులను తీసుకు వచ్చి సంచలనం సృష్టించారు. సాధారణంగా అయితే ప్రతి మనిషి డీఎన్ఏ లో తల్లి లేదా తండ్రి యొక్క యొక్క డీఎన్ఏ ఉంటుంది. రెండు డీఎన్ఏ లు మాత్రమే మనిషి శరీరంలో ఉంటుంది. కానీ తాజాగా వచ్చిన ఒక అవిష్కరణ నేపథ్యంలో ఏకంగా ముగ్గురి డీఎన్ఏ తో ఒక శిషువు జన్మించడం అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. మైటోకాండ్రియా అనే వ్యాధి నుండి చిన్నారులను కాపాడేందుకు గాను మూడవ వ్యక్తి డీఎన్ఏ ను శిషువులో క్రియేట్ అయ్యేలా చేసినట్లుగా వైద్యులు పేర్కొన్నారు. మైటోకాండ్రియల్ డోనేషన్ ట్రీట్మెంట్ గా ఈ అరుదైన చికిత్సకు నామకరణం చేయడం జరిగింది. ఈ విధానం ద్వారా జన్మించిన పిల్లల్లో ముగ్గురి డీఎన్ఏ ఉంటుంది. పుట్టిన పిల్లలు గంటల్లో లేదా రోజుల్లో మరణించే మైటోకాండ్రియా జబ్బు నుండి రక్షించేందుకు ఈ విధానం ను అనుసరిస్తున్నారు. తల్లి ద్వారా పిల్లలకు ఈ జబ్బు వస్తుంది. అలాంటప్పుడు ఆరోగ్యవంతమైన మహిళ యొక్క అండాల కణజాలాలు ని ఉపయోగించి ఐవీఎఫ్ పద్ధతి ద్వారా గర్భం దాల్చేలా చేస్తారు.

ఈ పద్ధతి ద్వారా జన్మించిన శిషువు ఆరోగ్యంగా ఉండటంతో పాటు తల్లిదండ్రుల యొక్క పోలికనే కలిగి ఉండటం మరియు ఎక్కువ శాతం కూడా తల్లిదండ్రుల యొక్క డీఎన్ఏ ఉండటం వల్ల ముందు ముందు ఈ పద్ధతిని ప్రముఖంగా వినియోగించే అవకాశాలు ఉన్నాయి అంటూ వైద్య శాస్త్ర నిపు/లు పేర్కొన్నారు.

(మొదటి పేజీ తరువాయి)

# రాజస్థాన్‌లో 5500 కోట్ల ప్రాజెక్టులను జాతికి అంకితం చేసిన ప్రధాని

తెలిపారు. "రాబోయే 25 సంవత్సరాల లో ఒక 'నికిషే భారత్' ను అవిష్కరించాలన్న సంకల్పం వెనుక ఒక శక్తి గా ఆధునిక మౌలిక సదుపాయాలు కీలక పాత్ర ను పోషించనున్నాయి" అని ప్రధాన మంత్రి అన్నారు. దేశం లో సాధ్యం అయిన ప్రతి మౌలిక సదుపాయాల సంబంధి పథకాల లో ఇదివరకు ఎన్నడూ లేని స్థాయి లో పెట్టుబడుల ను పెట్టడం జరుగుతోంది. మరి అభివృద్ధి శరవేగం గా జరుగుతోంది అని ప్రధాన మంత్రి అన్నారు. మౌలిక సదుపాయాల కల్పన కు సంబంధించిన ప్రతి ఒక్క రంగం లో అది రైలుమార్గాలు కావచ్చు, వాయు మార్గాలు కావచ్చు, లేదా రాజ మార్గాలు కావచ్చు.. కేంద్ర ప్రభుత్వం వేల కొద్దీ కోట్ల రూపాయల ను పెట్టుబడి పెడుతోందని ప్రధాన మంత్రి తెలిపారు. మౌలిక సదుపాయాల కల్పన కు ఈ సంవత్సరం బడ్జెట్ లో పది లక్షల కోట్ల రూపాయల కేటాయింపు ను గురించి ప్రధాన మంత్రి ప్రస్తావించి, మౌలిక సదుపాయల కు ఇంత పెద్ద ఎత్తున పెట్టుబడి ని పెట్టడం జరిగిందంటే అది సదరు ప్రాంతం లో అభివృద్ధి పైన మరియు ఉద్యోగ అవకాశాల పైన ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుందని వివరించారు. భారతదేశం ప్రభుత్వం యొక్క ఈ పథకాలు ఆర్థిక వ్యవస్థ కు ఒక క్రొత్త వేగాన్ని ఇచ్చాయని ఆయన అన్నారు.

దేశం లో సకారాత్మకత ను వ్యాప్తి చేయడం జరుగుతోంది, ఇది శోచనీయం అని ప్రధాన మంత్రి అన్నారు. ఆటా కు మరియు డాటా కు, సడక్ కు మరియు శాటిలైట్ కు ఇస్తున్న ప్రాధాన్యాల ను ప్రశ్నిస్తున్నటువంటి ప్రతిదాని కి అడ్డు చెప్పే వర్గాలంటూ ఉన్నాయని ఆయన అన్నారు. కనిస సౌకర్యాల తో పాటు, అధునిక మౌలిక సదుపాయాల కల్పన సమాన ప్రాముఖ్యం కలిగినటువంటి అంశం అని ప్రధాన మంత్రి అన్నారు. వోట్ల దృష్టి తో కూడిన రాజకీయాలు దేశం యొక్క భవిష్యత్తు పరం గా అమలు చేయవలసిన ప్రణాళిక ను అసాధ్యమైనవి గా మార్చుతున్నాయని ఆయన అన్నారు. వృద్ధి చెందడాని కి అంతగా అస్కారం ఉండనటువంటి చిన్న అస్తుల ను ఏర్పాటు చేయడం అనేటువంటిది స్వల్పకాలిక ఆలోచన విధానం శర వేగం గా పెరుగుతున్న అవసరాల ను తీర్చజాలదని ఆయన అన్నారు. ఈ విధమైన ఆలోచన లు మౌలిక సదుపాయాల నిర్మాణాన్ని నిర్లక్ష్యం చేయడాని కి దారితీశాయని, దానంతో దేశాని కి ఎంతో చేటు జరిగిందని ఆయన అన్నారు.

"దేశం లో మౌలిక సదుపాయాల పరం గా రాబోయే కాలాని కి సంబంధించిన దృష్టి కోణం అంటూ ఒకటి లేకపోవడం వల్ల రాజస్థాన్ ఎంతగానో నష్టపోయింది" అని ప్రధాన మంత్రి వ్యాఖ్యానించారు. ప్రజలు ఎదుర్కొన్న యాతనలు ఒక చోట నుండి మరొక చోటు కు ప్రయాణించడాని కి మాత్రమే పరిమితం కాలేదు, ఆ కష్టాలు వ్యవసాయాని కి, వ్యాపార సంస్థల కు మరియు పరిశ్రమల కు కూడా దాపురించాయి అని ఆయన అన్నారు. 'ప్రధాన మంత్రి గ్రామీణ్ సడక్ యోజన' 2000 వ సంవత్సరం లో, పూర్వ ప్రధాని శ్రీ అటల్ బిహారీ వాజ్ పేయీ హయాం లో, ఆరంభమైన విషయాన్ని ప్రధాన మంత్రి ప్రస్తావించి, 2014 వ సంవత్సరం వరకు దాదాపు గా 3 లక్షల ఎనభై వేల కిలో మీటర్ ల పొడవైన గ్రామీణ రహదారుల ను నిర్మించడం జరిగింది. అదే ప్రస్తుత ప్రభుత్వం గడచిన తొమ్మిది సంవత్సరాల లో ఇంచుమించు మూడున్నర లక్షల కిలో మీటర్ ల రహదారుల ను నిర్మించింది అని ఆయన పేర్కొన్నారు. మరి వీటి లో 70 వేల కిలో మీటర్ ల గ్రామీణ రహదారుల ను రాజస్థాన్ గ్రామీణ ప్రాంతాల లో నిర్మించడమైందని ఆయన తెలియ జేశారు. "ప్రస్తుతం దేశం లో చాలా వరకు పల్లెలు పక్కా రహదారుల తో జతపడ్డాయి" అని ఆయన అన్నారు.

భారతదేశం ప్రభుత్వం రహదారుల ను పల్లెల చెంత కు తీసుకొని పోవడం తో పాటు నగరాల లో ఆధునికమైన హైవేల ను కూడా ఏర్పాటు చేస్తోందని ప్రధాన మంత్రి అన్నారు. 2014 వ సంవత్సరాని కి పూర్వపు రోజుల తో పోలిస్తే జాతీయ రాజమార్గాల ను రెట్టింపు వేగం తో నిర్మించడం జరుగుతోందని ఆయన అన్నారు. దిల్లీ-ముంబయి ఎక్స్ ప్రెస్ వే లో భాగమైన ఒక సెక్షన్ ను ఇటీవల దౌసా లో దేశ ప్రజల కు అంకితమిచ్చిన ఘటన ను ఆయన గుర్తు కు తెచ్చారు.

"నేటి భారతదేశం ఒక ఆకాంక్షయుక్త సమాజం గా ఉంది. మరి తక్కువ కాలం లో ఎక్కువ సదుపాయాల ను దక్కించుకోవాలని ప్రజలు కోరుకొంటున్నారు. భారతదేశం ప్రజల మరి రాజస్థాన్ ప్రజల ఆకాంక్షల ను నెరవేర్చడం మా బాధ్యత గా ఉంది" అని ప్రధాన మంత్రి అన్నారు.

సామాన్య పౌరుల జీవనం లో రైలు మార్గాని కి ఉన్న ప్రాముఖ్యాన్ని ప్రధాన మంత్రి స్పష్ట చేస్తూ, ఆధునికమైన రైళు ్ల, ఆధునికమైన రైల్ వే స్టేషన్ లు మరియు ఆధునికమైన రైలు పట్టాల వంటి బహుళ చర్య ల ద్వారా రైల్ వే స్ ను ఆధునికీకరించాలనే ప్రణాళిక లు ఉన్నాయని వివరించారు. రాజస్థాన్ ఇప్పటికే తన ఒకటో వందే భారత్ రైలు ను అందుకొందని ఆయన అన్నారు. మావ్ లీ- మార్ వాడ్ సెక్షన్ లో గేజింగ్ మార్పిడి మరియు అహమదాబాద్- ఉదయ్ పుర్ మధ్య పూర్తి మార్గాన్ని బ్రాడ్ గేజ్ మార్గం గా తీర్చిదిద్దడం అనే కార్యాలు కూడా పూర్తి అయినట్లు అయిన తెలియ జేశారు.

మనిషి కాపలా ఉండనటువంటి రేల్ వే గేట్ లను తొలగించిన తరువాత, దేశం లో యావత్తు రేల్ నెట్ వర్క్ యొక్క విద్యుతీకరణ పైన ప్రభుత్వం ద్రష్ట తీసుకొంటోందని ప్రధాన మంత్రి తెలియ జేశారు. ఉదయ్ పుర్ రేల్ వే స్టేషన్ పునరభివృద్ధి జరుగుతోంది, అలాగే దేశం లోని పందల కొద్దీ రేల్ వే స్టేషన్ ల ఆధునికీకరణ చోటు చేసుకొంటోంది, ఆయా రేల్ వే స్టేషన్ లలో సందర్శకుల రద్దీ పెరిగిందా అంటే గనక ఆ రద్దీ ని తట్టుకోవడాని కి అనువైనటువంటి ఏర్పాటుల ను చేయడం జరుగుతోందని ఆయన చెప్పారు. సరకు రవాణా రైళ్ళ విషయాని కి వస్తే ఒక ప్రత్యేకమైన రైలు మార్గాన్ని, ఒక డెడికేటెడ్ ఫ్రైట్ కారిడర్ ను నిర్మించడం జరుగుతోందని ప్రధాన మంత్రి అన్నారు. 2014వ సంవత్సరం తో పోల్చి చూసినప్పుడు ఈ సంవత్సరం లో రాజస్థాన్ యొక్క రేల్ వే బడ్జెట్ పద్నాలుగు రెట్లు పెరిగిందనే విషయాన్ని ఆయన ప్రముఖం గా ప్రకటించారు. రాజస్థాన్ లో 75 శాతం రేల్ నెట్ వర్క్ ను ఈసరికే విద్యుతీకరించడం జరిగింది, దీని తాలూకు ప్రయోజనాల ను దుంగర్ పుర్, ఉదయ్ పుర్, చిత్తౌడ్, పాలీ, సిరోహి మరియు రాజ్ సమంద్ వంటి జిల్లా లు అందుకొన్నాయని ఆయన వివరించారు. "వంద శాతం రేల్ వే విద్యుతీకరణ ను కలిగివున్న రాష్ట్రాల లో ఒక రాష్ట్రం గా రాజస్థాన్ నిలచే రోజు ఎంతో దూరం లో లేదు" అని శ్రీ నరేంద్ర మోదీ అన్నారు.

రాజస్థాన్ లో ధార్మిక స్థలాల కు మరియు పర్యటన స్థలాల కు కనెక్టివిటీ పెరగడం తో అందిన ప్రయోజనాల ను గురించి కూడా ప్రధాన మంత్రి నొక్కి చెప్పారు. మహారాణా ప్రతాప్ యొక్క పరాక్రమాన్ని, భామాషా యొక్క ఔదార్యాన్ని, వీరాంగన పన్నా దాయా గాథ ను గురించి ఆయన గుర్తు కు తీసుకు వచ్చారు. నిన్నటి రోజు న దేశం మహారాణా ప్రతాప్ జయంతి సందర్భం లో ఆయన కు శ్రద్ధాంజలి ని ఘటించిన విషయాన్ని ప్రధాన మంత్రి ప్రస్తావించారు. దేశం యొక్క వారసత్వాన్ని పరిరక్షించడం కోసం వేరు వేరు సర్క్యూట్ ల తాలూకు పనుల ను ప్రభుత్వం భుజాని కి ఎత్తుకొందని ప్రధాన మంత్రి అన్నారు. కృష్ణ భగవానుడి కి సంబంధించిన యాత్రా స్థలాల ను జోడించే పని జరుగుతోంది అని ఆయన అన్నారు. రాజస్థాన్ లో గోవింద్ దేవ్ జీ, భాటూ శ్యామ్ జీ మరియు శ్రీనాథ్ జీ ల దర్శనాన్ని సులభతరం గా మార్చడం కోసం కృష్ణ సర్క్యూట్ ను అభివృద్ధి పరచడం జరుగుతోందని ఆయన అన్నారు. ప్రభుత్వం సేవా భావం తో పని చేస్తోంది. దీనిని ఒక భక్తి భావం గా ఎంచుతోందని ప్రధాన మంత్రి అన్నారు. "జనతా జనార్దన్ కు జీవన సౌలభ్యాన్ని కలుగజేయడానికి మా ప్రభుత్వం ప్రాధాన్యాన్ని ఇస్తోంది" అని చెప్పా, ఆయన తన ప్రసంగాన్ని ముగించారు.

ఈ సందర్భం లో పాలుపంచుకొన్న వారి లో రాజస్థాన్ గవర్నరు శ్రీ కల్ రాజ్ మిశ్రా, రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ అశోక్ గహ్ లోత్, పార్లమెంటు సభ్యులు, రాజస్థాన్ ప్రభుత్వం లో మంత్రులు మరియు తదితరులు ఉన్నారు.

**పూర్వరంగం:** రాజ్ సమంద్ లో మరియు ఉదయ్ పుర్ లో రెండు దోవ లు ఉండేటటువంటి రహదారి నిర్మాణ పథకాల కు ప్రధాన మంత్రి శంకుస్థాపన చేశారు. ప్రజల కు మరింత ఉన్నతమైనటువంటి సౌకర్యాల ను అందించడం కోసం తలపెట్టిన ఉదయ్ పుర్ రేల్ వే స్టేషన్ యొక్క పునరభివృద్ధి పనుల కు కూడాను ప్రధాన మంత్రి శంకుస్థాపన చేశారు. గేజ్ మార్పిడి పథకాని కి మరియు రాజ్ సమంద్ లోని నాథ్ ద్వారా నుండి నాథ్ ద్వారా పట్టణం వరకు ఒక క్రొత్త మార్గాన్ని చేసే పనుల కు కూడా ఆయన శంకుస్థాపన చేశారు.

దీనికి అదనంగా, ప్రధాన మంత్రి మూడు జాతీయ రాజమార్గ పథకాల ను దేశ ప్రజల కు అంకితం చేశారు. వాటి లో ఎన్ హెచ్-48 లో భాగం అయినటువంటి ఉదయ్ పుర్ నుండి శ్యామలాజీ వరకు గల 114 కి.మీ. పొడవైనటువంటి ఆరు దోవ ల ప్రాజెక్టు, ఎన్ హెచ్-25 లోని బార్-బిలారా-జోధ్ పుర్ సెక్షన్ లో ద్విచక్ర వాహనాల కోసం రహదారి ని వెడల్పు చేసే (సేఫ్ షోల్డర్) తో కూడిన 110 కి.మీ. పొడవైన రహదారి ని నాలుగు దోవల ను కలిగి ఉండేది గా విస్తరించేటటువంటి మరియు పటిష్ట పరచేటటువంటి ప్రాజెక్టు, ఇంకా ఎన్ హెచ్-58ఇ లో షేఫ్ షోల్డర్ సెక్షన్ సహా 47 కి.మీ. పొడవు ను కలిగిన రెండు లేన్ లతో కూడి ఉండేటటువంటి రహదారి నిర్మాణం ప్రాజెక్టు లు కూడా భాగం గా ఉన్నాయి.

## టిడ్కో లబ్ధిదారులచే జమ్మూకు సన్మానం

రాష్ట్రానికి ప్రస్తుతం జగనన్న ఎంత అవసరమో అనే దానిని ప్రజల పద్దకు వెళ్లి వివరించడం అనేది ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం.

భారతదేశములోనే ఏ ముఖ్యమంత్రి చెయ్యలేని విధముగా ఒక వినూత్న రీతిలో మంత్రులు, ఎమ్మెల్యేలు, నేతలు, వైసీపీ శ్రేణులు ప్రజలతో మమేకమవుతు ప్రజల పద్దకు వెళ్ళి ప్రభుత్వ కార్యక్రమాలు పై ప్రజలకు అవగాహన కల్పించడం అనేది ఒక దార్శికాత్మక ఘట్టంగా భావించడం అనేది నిజముగా గర్వించదగ్గ విషయము.

ప్రతిపక్షాలు సాగిస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టడమే లక్ష్యంగా వైయస్ఆర్ సీపీ చేపట్టిన 'జగనన్న కి చెప్పుదాం ' ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రజలు, యువజన నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొనడం జరిగింది.

**విశాఖలో సైనిక భవన నిర్మాణానికి రక్షణ మంత్రిని కలిసిన ఎంపీ జీవీఎల్**

సైనికులు (ఈఎస్ఎం) నివసిస్తున్నారని, విశాఖపట్నంలోని ముఖ్యమైన డిఫెన్స్ స్టేషన్‌లో మాజీ సైనికుల అవసరాలను తీర్చడానికి కనీస మౌలిక సదుపాయాలు కూడా లేవని ఎంపీ జీవీఎల్ బాధను వ్యక్తం చేశారు.

జిల్లా సైనిక సంక్షేమ కార్యాలయం (జిల్లా సైనిక బోర్డు) కు కూడా కనీస సౌకర్యాలు కూడా లేక శిథిలావస్థలో ఉన్న భవనం నుండి పనిచేస్తుందని, విశాఖపట్నం నగరంలో సైనిక్ విశ్రాంతి గృహం లేదని, సమీపంలోని జిల్లాల నుండి నిత్యం వందలాది మంది మాజీ సైనికులు చికిత్స కోసం ఇతరత్రా పనుల పై విశాఖకు వస్తున్నారని ఎంపీ జీవీఎల్ మంత్రికి సమర్పించిన లేఖలో స్పష్టంగా పేర్కొన్నారు.

మాజీ సైనికుల అవసరాలను రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విస్మరిస్తున్నందుకు చింతిస్తూ, విశాఖపట్నంలో కొత్త, పూర్తి స్థాయి సైనిక భవనం మరియు సైనిక్ విశ్రాంతి గృహం నిర్మాణానికి భూమి,తగిన నిధులు మంజూరు చేయడానికి గౌరవ రక్షణ మంత్రి తక్షణమే జోక్యం చేసుకోవాలని ఎంపీ జీవీఎల్ కోరారు.

దేశ రక్షణకై తమ జీవితాలను సైతం త్యాగం చేసిన,చేస్తున్న మాజీ సైనికులు మరియు సేవలందిస్తున్న సిబ్బందికి విశాఖపట్నంలో ఏర్పరచవల్సిన మెరుగైన ఆరోగ్య సదుపాయాల అవశ్యకతను ఎంపీ జీవీఎల్ మంత్రి తో ప్రస్తావించారు.

43,000 మంది ESIS కార్డ్ హోల్డర్లు మరియు వారిపై ఆధారపడిన వారికి సేవలందించేందుకు విశాఖపట్నంలోని మాజీ సైనికులకు ప్రస్తుతం ఉన్న వైద్య మౌలిక సదుపాయాలు మరియు సౌకర్యాలు ఏమాత్రం సరిపోవని, మాజీ సైనికులకు ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలను మెరుగుపరచడానికి, విశాఖపట్నం కోసం మరొక పాలీక్లినిక్‌ని ఏర్పాటు చేయాలని, మరియు సరైన మౌలిక సదుపాయాలు మరియు సిబ్బందితో ప్రస్తుత పాలీక్లినిక్ (కనీసం బైప్-బిక) అప్‌గ్రేడ్ చేయాలని ఎంపీ జీవీఎల్ మంత్రిని అభ్యర్థించారు.

సైనికులు మరియు మాజీ సైనికుల అవసరాలను తీర్చడానికి మరియు ఎంపానెల్డ్ ఆసుపత్రులపై ఆధారపడటాన్ని తగ్గించడానికి విశాఖపట్నంలోని ఐఎన్‌హెచ్‌ఎస్ కళ్యాణ్ హాస్పిటల్‌ను 206 పడకల నుండి 604 పడకలకు అప్‌గ్రేడ్ చేయాలని కూడా ఆయన కోరారు.

పై భవనాల నిర్మాణానికి తన ఎంపీ లాడ్స్ నుండి జీవీఎల్ నిధుల సహాయం.

జీవీఎల్ నరసింహారావు తన MPLADS నిధుల నుండి పైన పేర్కొన్న ఏదైనా భవనాల నిర్మాణానికి లేదా మాజీ సైనికుల అవసరాల కోసం ఒకటి లేదా రెండు మొబైల్ పాలీక్లినిక్ వ్యాన్‌లను కొనుగోలు చేయడానికి రూ.50 లక్షలను అందించడానికి ముందుకొచ్చారు. అవసరమైతే కొంతమేర సీఎస్ఆర్ నిధులను కూడా సమీకరించుకోవచ్చని ఎంపీ జీవీఎల్ రక్షణ మంత్రికి రాసిన లేఖలో పేర్కొన్నారు.

సమావేశానంతరం ఎంపి జీవీఎల్ నరసింహారావు వ్యాఖ్యానిస్తూ, శ్రీ రాజ్‌నాథ్ సింగ్ సానుకూలంగా స్పందించి ఫిర్యాదులను త్వరలో పరిశీలిస్తామని హామీ ఇవ్వడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

కాక దీనిపై పలువురు రక్షక దళాల సిబ్బంది, మరియు మాజీ సైనిక అధికారులు హర్షం వ్యక్తం చేస్తూ ఎంపీ జీవీఎల్ కు అభినందనలు,మరియు కృతజ్ఞతలు తెలియజేశారు.

విశాఖ సమాచారమ్
గురువారం 11-05-2023

# మానవ సంబంధాలు

పలచబడి పోతున్న మానవ సంబంధాలు
హద్దులు గీస్తున్న హోదా , డబ్బులు, అహం ,ఈర్ష్య.
గత ముప్పై ఏళ్లుగా కుటుంబ సంబంధాలు మానవ సంబంధాలు లో వస్తున్న మార్పులను చాలా దగ్గరగా చూస్తూ వచ్చాము .

పెద్దగా అన్నులు..చెప్పుకోదగ్గ ఆదాయ వనరులు.. సమాజంలో హోదా.. సొకర్యాలు సొఖ్యాలు పెద్దగా లేని రోజుల్లోనే మనుషుల మధ్య ఆప్యాయత అనుబంధాలు చక్కగా (చక్కగా )వుండేవి..

ఒకరికి ఒకరు చేదోడుగా.. నిజాయితీగా అరమరికలు లేని సంబంధాలు కొనసాగించారు..

వున్నంతలో తృప్తిగా వున్నారు.. కష్టానికి సుఖానికి ఒకరొకరకు కలుసుకోవడం.. అందరం దగ్గర వాళ్ళం అనే అనుభూతి పుష్కలంగా వుండేది..

కుటుంబంలో ఎవరి పిల్లలు అయినా ఏదైనా సాధిస్తే అది కుటుంబం మొత్తం ఉమ్మడిగా సంతోషం వ్యక్తం చేసేవారు..

మా మనవడు లేదా మనవరాలు..అని తాతలు.. మా మేనకోడలు లేదా మేనల్లుడు అని అమ్మమ్మ ఇంటివారు నానమ్మ ఇంటి వారు అందరూ గర్వంగా చెప్పుకునే వారు..

కానీ ఎప్పుడైతే 1983-84 నుంచి కార్పొరేట్ కాలేజ్ సంస్కృతి పెరగడం మొదలైందో.. ఎప్పుడైతే ఒక్కొక్కరు పిల్లలను చదివించడానికి %జూతీజశితీజ్ఞ% ఇవ్వడం మొదలైందో.. ఎప్పుడైతే పిల్లలు కూడా ఒకరికి మించి ఒకరు అవకాశాలు అందిపుచ్చుకుంటూ.. కెరీర్ సృష్టించుకోవడం మొదలైందో..ఈ సంబంధాల్లో కూడా competition మొదలైంది... పిల్లలో ఉర్వ, పెద్దల్లో అసూయ..

మొదట్లో success అయిన వారి కుటుంబాలలో మిగిలిన వారికి మార్గనిర్దేశనం చేసే వారు.. మిగిలిన వారికి అరమరికలు లేకుండా అందదండలు అందించే వారు.. తాము ఎదగడంతో పాటు తమ వారు కూడా ఎదగడం కోసం సహాయ పడ్డారు..

కానీ ఎప్పుడైతే సర్వీస్ సెక్టార్ ప్రాముఖ్యత పెరగడం మొదలైందో.. ఎప్పుడైతే వేగంగా కెరీర్ దొరకడం మొదలైందో.. వేగంగా కుటుంబాల ఆర్థిక స్థితిగతులు మారడం మొదలైందో..

అంతకు ముందు కన్నా జీవితంలో సౌఖ్యాలు.. విలాసాలు.. పెరిగాయో ఎందుకో మనుషుల వ్యక్తిత్వం మరింత పరిణతి చెందాల్సిన దగ్గర రివర్స్ లో కుంచించుకు పోవడం మొదలైంది పక్కాగా సంబంధాలు పలుచపడటం మొదలైంది.... అంతా కమర్షియల్ అయిపోయింది

ఏ ఇద్దరు కలిసినా తమ పిల్లలు సాధించిన విజయాలు.. కొన్న ఆస్తులు.. చేయించుకున్న నగలు.. వారు పొందుతున్న సాలరీ ప్యాకేజ్.. వారు పొందుతున్న కంపర్డ్ గురించి తప్ప..

వెనుకటి రోజుల్లో లాగా ఆప్యాయంగా నోరారా పలకరించు కోవడమే తగ్గిపోయింది..పలకరించుకున్నా ఏదో మొక్కుబడిగానే ఆనాటి రోజుల్లో ఇంట్లో కీడు జరిగినా..శుభకార్యం జరిగినా కనీసం 10 మంది చుట్టాలు వారం పది రోజుల ముందు నుంచే వచ్చి వుండేవారు..

తరువాత కూడా ఇంకో వారం రోజులు వుండేవారు..

రాత్రి పూట ఆరుబయట మంచాలు వేసుకుని పొద్దుపోయిందాక చక్కగా కబుర్లు చెప్పుకుంటూ పడుకునే వారు..

ఇప్పుడు ఎంత దగ్గర వారి కార్యక్రమం అయినా.. చేసే వారు కూడా ఆప్సా సొప్సా చేసి పక్క వాడి కన్నా ఘనంగా చేయాలి అని చూపించే శ్రద్ధ మన వాళ్ళను దగ్గరగా నిలుపుకుందాము అని మర్చిపోతున్నారు..

అటెండ్ అయ్యే వారు కూడా తమ అతిశయం చూపించుకోవడానికి.. తమ స్థితిలో వచ్చిన మార్పు చూపించుకోవడనికి ఇస్తున్న ప్రయారిటీ..

పారదర్శక సంబంధాల కి ఇవ్వడం లేదు.. చాలా మొక్కుబడిగా అహ్వానాలు హబరులు మిగిలిపోతున్నాయి.

అందరికి పిల్లలు దూరంగా వుంటున్నా.. ఇరుగు పొరుగునే వుంటున్న రక్త సంబంధీకులు తో కూడా ఆత్మీయ అనుబంధాలు పుంచుకోవడం లేదు..

నిస్వార్థంగా చిన్న చిన్న కారణాలు తోనే విపరీతమైన అహం అతిశయం తో వ్యవహరిస్తూ.. అందరికి అందరూ గిరిగీసుకుని బతకడానికి అలవాటు పడుతున్నారు..

వయసు పెరిగే కొద్దీ ఓర్పు సహనం పెరగాల్సిన దగ్గర అసూయ ద్వేషాలు పెంచుకుంటున్నారు..

నూటికి 90% కుటుంబాలలో పిల్లలు దూరంగానే వుంటున్నారు.. వీళ్లకు పెద్దతనం.. ఒంటరి తనం.. అనారోగ్య సమస్యలు.. మనిషి తోడు అవసరం..

అయినా కొద్దిపాటి కూడా సర్దుబాటు ధోరణితో వుండడం లేదు.. విపరీతమైన స్వార్థం పక్క వాడి నీడ కూడా సహించడం లేదు..

దగ్గరి వాళ్ళ మధ్య కూడా గొడవలు.. మాట్లాడుకోక పోవడం.. షరా మామూలు అయిపోయింది...

సినిమాలో రాసిన ఓ చక్కని డైలాగ్ గుర్తుకొస్తుంది.

"'మనం బాగున్నప్పుడు లెక్కలు చూసుకుని... కష్టాల్లో ఉన్నప్పుడు విలువలు మాట్లాడకూడదు" ,

వీలైతే మనం బాగున్నప్పుడు కూడా అందరితో కలిసి ఉండాలి మన వారికి అవసరమైన సహాయం అందించాలి.

చాలా కుటుంబాలలో ఇప్పటికే మనుషులు పలచబడ్డారు..

వలసలు పుణ్యాన.. గత 60-70 సంవత్సరాలుగా అనుసరిస్తూ వచ్చిన ఫ్యామిలీ ప్లానింగ్ వల్ల ఇప్పటికే కుటుంబాల సైజ్ తగ్గిపోయింది..

దానికి తోడు కేవలం కూడా గుడ్డా కూడా పెట్టని ఈ అడ్డు గోడలు పర్యవసానం..

బాధాకరమైన విషయం ఏంటంటే ఒక వేళ పిల్లలు కజిన్స్ మన రూట్స్ కాపాడుకుందాం అనుకున్నా..రిలేషన్స్ లో ఎమోషన్ పుంచుకుందాము అనుకున్నా మెజారిటీ కుటుంబాలలో పెద్ద వాళ్ళు దూరిపోయి ఆగాధం పెంచుతున్నారు..

# జగనన్న ఇళ్లను పరిశీలించిన రత్నాకర్

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి మండలంలో కోదూరు ప్రాంతంలో పేదలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా కోదూరు 1, కోదూరు 2 లలో నిర్మిస్తున్న అనకాపల్లి 80, 81 వార్డులలో పట్టాలు పొందిన లబ్ధిదారులకు నిర్మిస్తున్న జగనన్న కాలనీ ఇళ్ల పనులను అనకాపల్లి వైసిపి పార్లమెంటరీ పరిశీలకులు శ్రీ దాడి రత్నాకర్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా శ్రీ దాడి రత్నాకర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాత్మకంగా చేపట్టిన పేదలందరికీ ల్లు పథకంలో భాగంగా ప్రతి పేదవానికి ఒక సెంటు భూమి చొప్పున కేటాయించి వారికి పట్టాలు అందజేయడం జరిగిందన్నారు. వీటి నిర్మాణ పనులు త్వరితగతిన జరుగుతున్నాయని సమీప భవిష్యత్తులో బి ఆర్ టి కాలనీ, రామభద్రపురం కాలనీ ల మాదిరిగా ప్రజలు వెంటనే వచ్చి ఇక్కడ నివాసం ఏర్పాటుకు ఈ జగనన్న లేఅవుట్లలో అన్ని రకాల సొకర్యాలు రోడ్లు, మంచినీరు, స్కూల్ వంటి కనీస సొకర్యాలు కల్పించడం కోసం ఇప్పటికే ఏర్పాటు చేయడం జరిగిందని అవి కూడా మరో 6 మాసాలలో పూర్తవుతాయని అన్నారు. ఈ ప్రాంతంలో సుమారు 1675 ఇళ్ళ నిర్మాణాలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ ఇల్లు మంచి నాణ్యత ప్రమాణాలతో నిర్మించే విధంగా కాంట్రాక్టర్లతో మాట్లాడటం జరిగిందన్నారు. ఈ ప్రాంతంలో ఒక 10 మోడల్ ఇళ్లను నిర్మించాలని వాటిని లబ్ధిదారులు చూడడం ద్వారా వారికి ఇల్లు ఎలా పూర్తవుతాయో ఒక భరోసా కల్పించడం జరుగుతుందన్నారు. కోదూరు -4, కోదూరు-5 లలో కూడా పనులు వేగవంతం అయ్యే విధంగా చర్యలు తీసుకుంటు న్నామన్నారు.

జగనన్న ఆశయం మేరకు ప్రతి పేదవానికి ఎటువంటి అప్పు లేకుండా సొంత ఇంటి కల నెరవేర్చే విధంగా పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటున్నామన్నారు. అదేవిధంగా 80 వార్డు కార్పొరేటర్ కొణతాల నీలిమ భాస్కర్, 81 వ వార్డు కార్పొరేటర్ పీలా లక్ష్మి సొజన్య రాంబాబు పీట నిర్మాణ పనులను నిరంతరం వారం వారం పర్యవేక్షిస్తున్నారని నాణ్యత ప్రమాణాలు విషయంలో కాంట్రాక్టర్లతో నిరంతరం సమన్వయ పరుచుకుంటూ పర్యవేక్షిస్తున్నారని అన్నారు. జిల్లా కలెక్టర్ గారు మరియు ప్రాజెక్ట్ డైరెక్టర్ గారితో మాట్లాడి పనులు మరింత వేగంగా జరిగే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు 80 వార్డు కార్పొరేటర్ కొణతల నిర్మా భాస్కర్, 81 వార్డు ఇంచార్జ్ పీలా రాంబాబు హౌసింగ్ స్పెషలాఫీసర్ హౌసింగ్ ఏయ్ మరియు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి జాబ్ కార్డులకై సీఐటీయూ ఆందోళన

**పరవాడ, (విశాఖ సమాచారమ్):** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి బడ్జెట్లో కేటాయింపులు పెంచాలనీ సిఐటియు డిమాండ్ చేస్తూ బుధవారం ఉపాధి హామీ కూలీలతో పరవాడ మండల పరిషత్ కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం గడిచిన 9 సంవత్సరాల కాలంలో రెండు లక్షల కోట్ల బడ్జెట్ నుండి ఈ సంవత్సరం 60 లక్షల కోట్లకు ఉపాధి పథకానికి బడ్జెట్లో కేటాయింపులు తగ్గించింది దీంతో ఉపాధి కూలీలకు క్రమ తగ్గ కూలి అందడం లేదు పని దినాలు తగ్గుతున్నాయి ఉపాధి హామీ పథకంలో అనేక మార్పులు తీసుకొచ్చి రెండు పూటలా పనిచేయాలని పనులు చేస్తున్న ఫొటోలు ఫేస్ యాప్ వంటి నిబంధనలు పెట్టి కూలీలను పనికి దూరం చేస్తున్నారు గతంలో పనిముట్లకు అదనంగా డబ్బులు ఇచ్చేవారు వేసవి అలవెన్స్ తీసేశారు పాత పద్ధతిలో పనులు చేపట్టే విధంగా ఉపాధి పనుల రక్షణకై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఉపాధి హామీ పథకానికి లక్ష కోట్లు బడ్జెట్ పెంచి కోరిన అందరికీ జాబ్ కార్డులు మంజూరు చేయాలని కనీస కూలి కొలతలతో సంబంధం లేకుండా రోజుకు 600 రూపాయలు సంవత్సరానికి 200 రోజులు పని దినాలు కల్పించాలని కోరారు సమ్మర్ అల్వాన్స్ ఇవ్వాలని మెడికల్ కిట్టు పని ప్రదేశంలో ఉంచాలని మంచినీటి సొకర్యం కల్పించాలని టెంట్లు ఏర్పాటు చేయాలని పేస్లిప్పులు ఇవ్వాలని గుణపాం పార తట్టకి డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు ప్రమాద బీమా సొకర్యం కల్పించాలన్నారు పని ప్రదేశంలో మజ్జగ కేంద్రాలు ప్రభుత్వం ఏర్పాటు చేయాలని కోరారు .అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం ఎంపీడీవో హేమ సుందర్ కి అందజేశారు. ఎంపీడీవో స్పందించి వెంటనే పని ప్రదేశంలో మెడికల్ కిట్టు ఏర్పాటు చేస్తామని ఇతర డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లనని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కార్మిక సంఘం నాయకులు సిహెచ్ వెంకటలక్ష్మి, పి.భవాని, రెడ్డి ముత్యాలమ్మ, అర్ కొండమ్మ, పి పార్వతి, పి జయ భారతి, ఎం పద్మ, ఏ పుష్ప, ఆర్ కళ్యాణి, బి వెంకటలక్ష్మి, వి నాగమణి, ఎన్ కుమారి, వెన్నెలపాలెం, భరిణికం, గొర్లివానిపాలెం, పరవాడ, గ్రామాలకు చెందిన ఉపాధి కార్మికులు పాల్గొన్నారు.

# "డయల్ యువర్ మేయర్" ఫిర్యాదుపై నగర మేయర్ తక్షణ స్పందన

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నగర పరిధిలో ప్రజా సమస్యలను "డయల్ యువర్ మేయర్" ద్వారా స్వీకరించిన ఫిర్యాదులను నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి నేరుగా ఆయా ప్రాంతాలను పరిశీలిస్తూ ప్రజా మన్నలను పొందుతున్నారు. బుధవారం ఆమె సోమవారం "డయల్ యువర్ మేయర్" కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులను పరిశీలించేందుకు నేరుగా 3వ జోన్ పరిధిలోని డిఆర్ఎం ఆఫీస్ పరిసర ప్రాంతాలలో పర్యటించారు.

ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ "డయల్ యువర్ మేయర్" లో వచ్చిన ఫిర్యాదులను స్వయంగా ఆకస్మితక తనిఖీ చేయడం జరుగుతుందని అందులో భాగంగా ఈ ప్రాంతంలో పారిశుద్ధ్యం నిర్వహణ, రోడ్ల ఆసంపూర్తి నిర్మాణాలపై ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణ సరిగాలేదని, పారిశుద్ధ్య నిర్వహణలో ఆలసత్యం ప్రదర్శించారాదని శానిటరీ ఇన్స్పెక్టర్లు ఆదేశించారు. అలాగే అసంపూర్ణంగా వేసిన రోడ్లను పరిశీలించి సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను వివరాలు అడిగి తెలుసుకుని మిగిలిన రోడ్లను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు.

పర్యటనలో భాగంగా స్థానిక ప్రజల నుండి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజా సమస్యలను తెలుసుకునే విధంగా "జగనన్నకి చెబుదాం" అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని అందులో అందరూ పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ విజయలక్ష్మి, ఏఎంఓహెచ్ డాక్టర్ సునీల్, ఇంజనీరింగ్ అధికారులు, ప్రజా ఆరోగ్యపు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు

## రెవిన్యూ డివిజనల్ అధికారి చిన్ని కృష్ణ

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** లింగ నిర్ధారణ పరీక్షలు చేసే వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని అనకాపల్లి రెవిన్యూ డివిజనల్ అధికారి, డివిజనల్ ఎప్రోప్రియేట్ అథారిటీ చైర్మన్ చిన్నికృష్ణ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆర్డీవో కార్యాలయంలో పీసీ అండ్ పీఎన్డిటి అమలుపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉన్న 58 స్కానింగ్ సెంటర్ లపై తరచుగా తనిఖీలు నిర్వహించాలన్నారు. సమాజంలో ఆడపిల్లల జనాభా తగ్గిపోతున్నందున స్త్రీ పురుష నిష్పత్తిలో తేడాలు వస్తున్నాయని దాని వలన ఎదురయ్యే సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. లింగ నిర్ధారణ పరీక్ష నిరోధ చట్టం గూర్చి, చట్టం అతిక్రమిస్తే కలిగే శిక్షలను గూర్చి కూడా అందరికీ తెలియజేయాలన్నారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేయించారనే సమాచారం తెలిస్తే వెంటనే 102, 104 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేయాలన్నారు. ఏఎన్ఎం, ఆశా కార్యకర్తల ద్వారా అందరికీ అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ఎం. శారదాబాయి, గైనకాలజిస్ట్ డాక్టర్ విజయ్ కుమార్, లీగల్ అడ్వైజర్ డాక్టర్ హరిత, డి ఏ ఆర్ ఓ సాయిబాబా మహాలక్ష్మి, డెమో రూన్సీ రాణి తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడ లో జరిగే శ్రీ లక్ష్మీ మహా యజ్ఞానికి నగర మేయర్‌కు ఆహ్వానం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విజయవాడ కు చెందిన అసిస్టెంట్ కమిషనర్ కె శిరీష మర్యాదపూర్వకంగా నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి ని అమె ఛాంబర్లో ను బుధవారం కలసి విజయవాడలోని గాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించే శ్రీ లక్ష్మీ మహా యజ్ఞానికి నగర మేయర్ ఆహ్వానించారు. తేదీ.12-05-2033 నుండి తేదీ.17-05-2023 వరకు మూడు దినములు అంగరంగ వైభవంగా జరగబోయే శ్రీలక్ష్మీ మహా యజ్ఞం కార్యక్రమానికి నగర మేయర్ ను పాల్గొనవలసినదిగా విజయవాడకు చెందిన అసిస్టెంట్ కమిషనర్ కె శిరీష కోరారు.

# 12 నుంచి శ్రీ లక్ష్మీ మహా యజ్ఞం

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో మహా యజ్ఞం జరుగుతుందని శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం కార్యనిర్వహణాధికారి శిరీష వెల్లడించారు. వన్ టౌన్ బురుజుపేట లో గల దేవస్థానంలో బుధవారం అమె మీడియా సమావేశంలో మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం నందు అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న అష్టోత్తర శతకందాత్మక చండీ రుద్ర రాజశ్యామల సుదర్శన సహిత శ్రీ లక్ష్మి మహాయజ్ఞంలో రాష్ట్ర వ్యాప్తంగా భక్తులు వస్తారని, విశాఖ జిల్లా భక్తులు కూడా పాల్గొనాలని కోరారు. ఇందులో భాగంగా ఈనెల 15 న మల్లికార్జున - భ్రమరాంబల కళ్యాణం జరుగుతుందని అన్నారు. ఈనెల 16 న సింహాద్రి అప్పన్న కళ్యాణం వుంటాయి అన్నారు. ఆఖరి రోజు 17 తేదీన పూర్ణాహుతి జరుగుతుందని అన్నారు. ముఖ్య అర్చకులు శేష బట్టర్ మాట్లాడుతూ, ప్రజలంతా సుఖిక్షంగా వుండాలని, వర్షాలు కురవాలని ప్రభుత్వం యజ్ఞం తలపెట్టిందని అన్నారు. ప్రతి రోజు స్వాముల చేత ప్రవచనాలు వుంటాయి అన్నారు.

మీడియా సమావేశంలో దేవస్థానం ధర్మకర్త సుబ్రహ్మణ్యం, ఏ ఈ వో రాంబాబు, వేద పారాయణ దారు కోట పంచ ముఖి శర్మ, తదితరులు పాల్గొన్నారు.

# కొండవాలు ప్రజలకు సౌకర్యాలపై మంత్రి హామీ

## అధికారులను ఆదేశించిన మంత్రి అమర్నాథ్

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** గ్రామాలలో రోడ్డు, తాగునీటికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అధికారులను ఆదేశించారు. అనకాపల్లి మండలం మూలపేట గ్రామంలోని ఎన్టీఆర్ నగర్లో బుధవారం జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన పథకాలను ఆయన లబ్ధిదారులకు అందజేశారు. కొండవాలు ప్రాంతాలలో నివసిస్తున్న తమకు తాగు నీరు అందడం లేదని, ఇక్కడ ప్రజలు మంత్రి అమర్నాథ్ దృష్టికి తీసుకువచ్చారు. అలాగే రోడ్డు నిర్మాణం కూడా 30 ఏళ్ల నుంచి జరగలేదని, ఇప్పటివరకు ఈ ప్రాంతానికి ప్రభుత్వ అధికారి గాని, మంత్రులు గాని రాలేదని తమ సమస్యలను మీరైనా పరిష్కరించండి అంటూ స్థానికులు మంత్రి అమర్నాథ్ వద్ద తమ ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన మంత్రి అమర్నాథ్ రెండు, మూడు రోజుల్లో ఈ ప్రాంతంలో బోర్లు ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలని, అలాగే రోడ్ల నిర్మాణానికి కూడా అంచనాలు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పథకాలు అందుతూ మధ్యలో నిలిచిపోయిన వారు మంత్రి అమర్నాథ్ ను కలిసి తమ సమస్యలు చెప్పుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాలు ఇటువంటి గ్రామాలను పూర్తిగా విస్మరించడం వల్లే సమస్యలు పేరుకుపోయాయని, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టిన తర్వాతే, గ్రామాలలోని సమస్యలు వెలుగుచూస్తున్నాయని, వాటికి ఒక పరిష్కార మార్గం కూడా దొరుకుతోందని అన్నారు. చిన్న చిన్న పల్లెలకు కూడా మంత్రులు వచ్చి, సమస్యలు తెలుసుకుని వాటికి పరిష్కారం

చూపిస్తున్నారంటే ఆ ఘనత జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని అమర్నాథ్ పునరుద్ఘాటించారు. ప్రజలకు చేరువుగా ఉండి, వారి కష్టసుఖాలను తెలుసుకుంటున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని తిరిగి అధికారంలోకి తీసుకురావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో అనకాపల్లి ఎంపీపీ గొర్లి సూరిబాబు, సర్పంచులు ఎంపీటీసీలు వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# దోసకాయలు ఎక్కువగా తింటే కిడ్నీలకు మంచిది కాదా

వేసవిలో చాలా మంది దోసకాయలు తింటారు. అదే విధంగా మూమూలు రోజుల్లోనూ వీటిని తింటూనే ఉంటారు. వీటిని తినడం వల్ల దాహం తీరుతుంది. ఆకలిగా అనిపించదు. కడుపులో చల్లగా ఉంటుంది. అందుకే వీటిని చాలా మంది ఇష్టంగా తింటారు. అయితే వీటి గురించి కొన్ని షాకింగ్ విషయాలు ఉన్నాయి. అవేంటో ఇప్పుడు చూద్దాం.

**డీహైడ్రేషన్..** దోసకాయ గింజలు ఫైబర్‌కి మూలం. మూత్ర విసర్జన లక్షణాలను కలిగి ఉన్న కుకుర్బిటిన్ అనే సమ్మేళనం ఇందులో పుష్కలంగా ఉంటాయి. అయితే దోసకాయలో మూత్ర విసర్జన సమ్మేళన పరిమాణం తక్కువగా ఉంటుంది. కానీ, దోసకాయను ఎక్కువగా తీసుకుంటే అది శరీరంలోని నీటిని అధికంగా బయటకి పంపుతుంది. దీంతో డీహైడ్రేషన్ తలెత్తుతుంది.

**కిడ్నీలకు ప్రాబ్లమ్..** దోసకాయ పొటాషియానికి మంచి మూలం. ఇది రక్తపోటు సమస్యలను తగ్గిస్తుంది. కానీ, ఎక్కువగా తీసుకుంటే హైపర్ కలేమియా వంటి ఆరోగ్య సమస్యలకి కారణమవుతుంది. దీని వల్ల ఉబ్బరం, తిమ్మిరి, గ్యాస్, కిడ్నీల ఆరోగ్యం పాడవ్వడం వంటి సమస్యలకి కారణమవుతుంది.

**ఈ దోసకాయలు అసలే వద్దు..** తాజాగా కట్ చేసిన దోసకాయలు కొన్నిసార్లు చెడుగా కూడా ఉంటాయి. ఎందుకంటే దోసకాయల్లో కుకుర్బిటాసిన్స్, టెట్రాసైక్లిక్ ట్రైటెర్పెనియోయిడ్ వంటి రసాయనాలు ఉండొచ్చు. ఇవి దోసకాయలను చెడుగా మారేలా చేస్తాయి. ఈ డేంజరస్ కెమికల్స్ ఆరోగ్యానికి మంచిది కాదు. ప్రాణాంతకమైన అలర్జీలను కలిగిస్తాయి.

**రక్తనాళాలపై ఒత్తిడి..** దోసకాయల్లో దాదాపు 90 శాతం నీరు ఉంటుంది. ఇది నాళాలలో రక్తం పరిమాణాన్ని పెంచుతుంది. ఇది గుండెకి రక్తాన్ని పంపింగ్ చేసే రక్త నాళాలపై ఒత్తిడిని కలిగిస్తుంది. అధిక ద్రవం తీసుకోవడం నాళాల ఒత్తిడిని పెంచుతుంది. ఎలక్ట్రోలైట్ అసమతుల్యతకి కారణమవుతుంది.

**చివరిగా..** దోసకాయలు మంచివే. కానీ, అవి చెడుగా ఉన్నప్పుడు తినడం, తినాల్సిన వాటి కంటే ఎక్కువ తినడం వల్ల మంచి కంటే ఆరోగ్యానికి నష్టం జరుగుతుంది. ఇదే సూత్రం అన్ని ఆహార పదార్థాలకి వర్తిస్తుంది.

# పసుపు ఛాతీలో కఫాన్ని తొలగించి, దగ్గును నివారిస్తుంది

ఛాతీ రద్దీ అనేది చాలా మందిని చాలా ఇబ్బందులకు గురిచేస్తుంది. కానీ తరచుగా దాన్ని ఎలా తొలగించాలి అనేది చాలా మందిని ప్రభావితం చేసే విషయం. అయితే ఆసుపత్రికి వెళ్లకుండానే ఈ సమస్యను పరిష్కరించుకోవచ్చు

ఛాతీ రద్దీ సాధారణ రద్దీ కంటే చాలా తీవ్రమైన పరిస్థితి.దీనిని పరిష్కరించడానికి ఏమి చేయాలో తరచుగా గందరగోళాన్ని సృష్టిస్తుంది. ఛాతీలో కఫం తరచుగా శ్వాసలోపం మరియు ఛాతీ నొప్పి యొక్క అసౌకర్యాన్ని తీవ్రతరం చేస్తుంది.

పసుపు ఇన్సి హెల్త్ కేర్ బెనిఫిట్స్ అందించేది మరేదీ లేదని చెప్పొచ్చు. ఇది విషానికి కూడా అనేక విధాలుగా సంక్లోభం అని చాలా మందికి తెలియదు. ఆరోగ్యానికి చేటు చేసే ఛాతీలో కఫాన్ని పోగొట్టుకోవడానికి పసుపును ఉపయోగించవచ్చు. ఛాతీ ఇన్ఫెక్షన్ల చికిత్సకు పసుపు ఉత్తమమైనది.

పసుపు ఆరోగ్య పరంగా అనేక సమస్యలను పరిష్కరిస్తుంది. కఫం కోసం పసుపును ఎలా సమర్థవంతంగా ఉపయోగించాలో గమనించాలి. గోరువెచ్చని నీటిలో ఉప్పు, కొద్దిగా పసుపు వేసి మూడు నాలుగు రోజులు ఈ నీళ్ళు తాగితే కఫకట్టు నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇది ఛాతీలో ఏర్పైన పెద్ద కఫాన్ని తొలగిస్తుంది.

పసుపులాగే అల్లం కూడా ఆరోగ్య పరంగా ఎంతో మేలు చేస్తుంది. దీన్ని రోజూ తీసుకోవడం వల్ల కఫమే కాకుండా అనేక ఇతర వ్యాధులకు పరిష్కారాలు కనుగొనవచ్చు. ఇది యాంటీవైరల్ లక్షణాలను కలిగి ఉంటుంది. అల్లంలో యాంటీ బ్యాక్టీరియల్ మరియు యాంటీ వైరల్ పవర్ చాలా ఉంది.

కావలసిన పదార్థాలు ఐదు లేదా ఆరు అల్లం ముక్కలు, ఒక టీస్పూన్ ఎండుమిర్చి, ఒక టీస్పూన్ తేనె మరియు రెండు కప్పుల నీరు. నీటిని వేడి చేసి అందులో అల్లం వేసి మరిగించి వీలైనంత వరకు నీటిని వడకట్టాలి. తర్వాత అందులో కాస్త తేనె మిక్స్ చేసి తినాలి. ఇది ఛాతీలో కఫం వదిలించుకోవడానికి సహాయపడుతుంది.

ఆపిల్ సైడర్ వెనిగర్ ఆరోగ్య సంరక్షణ మరియు అందం రెండింటికీ ఉపయోగించవచ్చు. ఆపిల్ సైడర్ వెనిగర్ కఫం చికిత్సకు కూడా ఉపయోగించవచ్చు. ఇది ఛాతీలో కఫం నుండి త్వరగా ఉపశమనాన్ని అందిస్తుంది. ఈ ప్రమాదకరమైన ఆరోగ్య సంరక్షణ పరిస్థితికి ఇది త్వరిత పరిష్కారం.

ఆరోగ్య రక్షణ కోసం మరియు ఛాతీ రద్దీని తగ్గించడానికి, ఆపిల్ సైడర్ వెనిగర్‌ను కొద్ది మొత్తంలో తీసుకుని, ప్రతిరోజూ మీ బుగ్గలపై రుద్దండి. ఇది అన్ని కఫం మరియు జలుబు సమస్యలను నయం చేస్తుంది. ఆపిల్ సైడర్ వెనిగర్ ఈ సమస్యను త్వరగా పరిష్కరిస్తుంది.

ఇది కాకుండా, ఛాతీలో కఫం వదిలించుకోవడానికి పైన పేర్కొన్న పద్ధతులను ఉపయోగించవచ్చు. ఇవి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను అందించే పద్ధతులు అనడంలో సందేహం లేదు.

మరొక పరిష్కారం ఆవిరి పట్టుకోవడం. ఇది మనమందరం చేసే పని, కానీ మనం కొద్దిగా భిన్నమైన రీతిలో ఆవిరిని పట్టుకోవచ్చు. ఎలాగో చూద్దాం. ఆవిరి పట్టాలంటే కొద్దిగా కర్పూరం తులసిని ఐదు కప్పుల నీళ్లలో వేసి ఆవిరి మీద ఉడికించాలి. ఇది కఫాన్ని వదులుతుంది. ఈ ఆవిరి సంగ్రహణ పెద్ద అస్థిరమైన కఫాన్ని కూడా నిరోధించడంలో సహాయపడుతుంది.

# రోజుకు ఎన్ని నీళ్లు తాగాలి

మనం ఆరోగ్యంగా, ఫిట్‌గా ఉండటానికి రోజూ తగినంత నీరు తాగడం తప్పనిసరి. నీరు మనల్ని హైడ్రేట్‌గా ఉంచి, శరీరంలోని మురికిని తొలగించడంలో సహాయపడుతుంది. అయితే, శరీరాన్ని శుభ్రపరచడానికి ఎంత నీరు త్రాగాలి? అనే ప్రశ్నకు చాలా మంది దగ్గర సమాధానం ఉండదు. నీరు తక్కువగా తాగినా? ఎక్కువగా తీసుకున్నా.. ఆరోగ్యానికి నష్టం జరిగే అవకాశం ఉంది.

సరిపడా నీళ్లు తాగితే.. ఈ లాభాలు ఉంటాయి. నీరు శరీరంలో అనేక విధులు నిర్వహిస్తుంది. కణాలకు పోషణ, ఆక్సిజన్ సంపిణీ చేస్తుంది. మూత్రాశయం, శరీరం నుండి మురికిని (బాక్టీరియా, టాక్సిన్స్) తొలగిస్తుంది. సరైన జీర్ణక్రియ మలబద్ధకాన్ని నివారిస్తాయి. బీపీని కంట్రోల్‌లో ఉంచుతుంది. కీళ్లను ఆరోగ్యంగా ఉంచుతాయి. శరీర భాగాలు, కణజాలాలను రక్షిస్తుంది. సాధారణ శరీర ఉష్ణోగ్రతను నిర్వహిస్తుంది. శరీరంలో ఎలక్ట్రోలైట్ బ్యాలెన్స్ చేస్తుంది. సరిపడా నీళ్లు తాగకపోతే నష్టాలు. కిడ్నీ సంబంధిత సమస్యలు, రక్తప్రసరణ సమస్య, శరీర ఉష్ణోగ్రత పెరగడం, జీర్ణ సంబంధమైన సమస్యలు, శరీరం తాజాదనాన్ని కోల్పోవడం, అధిక బరువు, మూత్రనాళ ఇన్ఫెక్షన్లు మొదలైన సమస్యలు ఎదురవుతాయి.

**నీళ్లు ఎక్కువగా తాగడం వల్ల వచ్చే నష్టాలు..**

మీరు నీరు ఎక్కువగా త్రాగితే, అది ఓవర్‌హైడ్రేషన్‌కు దారితీస్తుంది. దీని వల్ల తరచుగా మూత్రవిసర్జన, శరీరంలో ఎలక్ట్రోలైట్స్ లేకపోవడం, వికారం, చేతులు, కాళ్ల రంగులో మార్పు, కండరాల తిమ్మిరి, తలనొప్పి, అలసట వంటి సమస్యలు ఉన్నాయి.

**ఎన్ని నీళ్లు తాగాలి..**

మన వయస్సు, శారీరక శ్రమ, జండర్, ఉష్ణోగ్రత, శరీర బరువుపై మనం ఎన్ని నీళు తాగాలో ఆధారపడి ఉంటుందని హార్వర్డ్ మెడికల్ స్కూల్ పేర్కొంది. తి గంటకు 2 నుంచి కప్పుల నీరు త్రాగాలని నిపుణులు సిఫారు చేస్తున్నారు. వాతావరణం వేడిగా ఉంటే, రు వ్యాయామం చేస్తుంటే వాటర్ క్వాంటిటీ ఇంకా పెంచాలి. ఒక ఆరోగ్యకరమైన మనిషి ఒక రోజులో 2-3 లీటర్ల నీరు త్రాగాలి.

**మీ యూరిన్‌ను టెస్ట్ చేయండి..**

మన యూరిన్ రంగు.. మన ఆరోగ్యం గురించి చెబుతుంది. మన యూరిన్ ముదురు రంగులో ఉంటే.. అది డీహైడ్రేషన్‌కు సంకేతం. అదే సమయంలో, తరచుగా క్లియర్‌గా యూరిన్ వస్తే.. ఓవర్-హైడ్రేషన్‌కు కారణం.

# జుట్టు పెరగడానికి మరియు చుండ్రు తగ్గించడానికి గ్లిజరిన్ ఎలా ఉపయోగించాలి

గ్లిజరిన్ బ్యూటీ కేర్ ప్రొడక్ట్స్ లో ఉపయోగించే ఒక గొప్ప పదార్థం. ఇది షాంపూలు, కండిషనర్లు, సబ్బులు, బాడీ లోషన్లు మొదలైన వాటిలో కూడా విస్తృతంగా ఉపయోగించబడుతుంది. గ్లిజరిన్ వాతావరణం నుండి తేమను తీసి జుట్టులో ఉంచడానికి సహాయపడుతుంది.

గ్లిజరిన్ స్కాల్ప్‌కు తేమను అందించి, ఆరోగ్యవంతమైన జుట్టును ప్రోత్సహిస్తుంది. పొడి మరియు దురద స్కాల్ప్ కోసం ఇది విలువైనది. గిరజాల మరియు మందపాటి జుట్టుతో సహా అన్ని రకాల జుట్టుకు గ్లిజరిన్ అనుకూలంగా ఉంటుంది.

జుట్టుకు గ్లిజరిన్ ప్రయోజనాలు తేమను నిలుపుకుంటుంది - చర్మం వలె, జుట్టుకు తేమ అవసరం. గ్లిజరిన్ జుట్టు మరియు స్కాల్ప్ హైడ్రేట్ గా ఉంచుతుంది. ఇది వాతావరణం నుండి తేమను జుట్టులోకి లాగడం ద్వారా జుట్టును మృదువుగా మరియు తేమగా చేస్తుంది. జుట్టు పొడవును మెరుగుపరుస్తుంది - గ్లిజరిన్ జుట్టును బాగా హైడ్రేట్ చేస్తుంది కాబట్టి, ఇది విరిగిపోకుండా చేస్తుంది మరియు జుట్టు పొడవును పెంచుతుంది.

జుట్టు కోసం గ్లిజరిన్ యొక్క ప్రయోజనాలు తల దురదను నివారిస్తుంది - గ్లిజరిన్‌ను రెగ్యులర్‌గా ఉపయోగించడం వల్ల తల పొడిబారడం మరియు దురదను నివారించవచ్చు. చుండ్రును నివారిస్తుంది- చుండ్రు అనేది చాలా మందికి సాధారణ సమస్య. మీరు చుండ్రును వదిలించుకోవడానికి గ్లిజరిన్ హెయిర్ మాస్క్‌ని ఉపయోగించవచ్చు. స్ప్లిట్ ఎండ్‌లను నివారిస్తుంది - గ్లిజరిన్ ఆధారిత హెయిర్ స్ప్రేని రోజూ ఉపయోగించడం వల్ల చివర్లు చిలిపోవడాన్ని నివారించవచ్చు. జుట్టుకు పోషణ కోసం హెయిర్ వాష్ తర్వాత గ్లిజరిన్ హెయిర్ స్ప్రేని ఉపయోగించండి.

గ్లిజరిన్ హెయిర్ స్ప్రే ఈ హెయిర్ స్ప్రే చేయడానికి మీకు స్ప్రే బాటిల్, నీరు, రోజ్ వాటర్, ఎసెన్షియల్ ఆయిల్ మరియు గ్లిజరిన్ అవసరం. కంటైనర్‌లో 1/4 వంతు నీరు నింపి, 1/2 కప్పు రోజ్ వాటర్ వేసి, 2-3 చుక్కల ఎసెన్షియల్ ఆయిల్ వేసి, 2 టేబుల్ స్పూన్ గ్లిజరిన్ వేసి బాగా షేక్

చేయండి. మీ జుట్టును తడి చేసి, మీ జుట్టు మీద అప్లై చేయండి మరియు మీ జుట్టును దువ్వెన చేయండి. ఇలా చేయడం వల్ల పొడిబారిన మరియు చిట్లిన జుట్టుకు పోషణ లభిస్తుంది. మీకు ఆయిల్ స్కాల్ప్ ఉంటే, మీ జుట్టు పొడవు మరియు చివర్లలో మాత్రమే ఉపయోగించండి.

గ్లిజరిన్ మరియు గుడ్డు హెయిర్ మాస్క్ దీని కోసం మీకు ఒక గుడ్డు, 1 టేబుల్ స్పూన్ తేనె మరియు ఒక టేబుల్ స్పూన్ గ్లిజరిన్ అవసరం. అన్ని పదార్థాలను కలపండి మరియు హెయిర్ బ్రష్‌ని ఉపయోగించి జుట్టుపై సమానంగా పర్తించండి. 30 నిమిషాల తర్వాత, షాంపూ మరియు కండీషనర్‌తో మీ జుట్టును బాగా కడగాలి.

కండీషనర్‌కు గ్లిజరిన్ జోడించండి 100ml సీసా కండీషనర్‌కు 20ml గ్లిజరిన్ జోడించండి. బాటిల్‌ని బాగా కదిలించి కలపాలి. ఎప్పటిలాగే మీ జుట్టుకు కండీషనర్ ఉపయోగించండి. జుట్టును సమర్థవంతంగా హైడ్రేట్ చేయడానికి కండీషనర్‌ను కడిగే ముందు ఎల్లప్పుడూ కనీసం 3-4 నిమిషాలు వేచి ఉండండి.

గ్లిజరిన్ మరియు తేనె మాస్క్ సమాన పరిమాణంలో తేనె మరియు గ్లిజరిన్ కలపండి. హెయిర్ బ్రష్ ఉపయోగించి జుట్టుకు సమానంగా పర్తించండి. 30 నిమిషాల తర్వాత చల్లటి నీటితో శుభ్రం చేసుకోవాలి. మీరు మృదువైన మరియు మృదువైన జుట్టును పొందవచ్చు.

అలోవెరా, గ్లిజరిన్ ఇది మీ జుట్టుకు చికిత్స చేయడానికి గ్లిజరిన్‌ని ఉపయోగించే మరొక మార్గం. ఒక టేబుల్ స్పూన్ గ్లిజరిన్‌లో 2 టేబుల్ స్పూన్ల కలబంద జెల్ మిక్స్ చేసి 3-4 నిమిషాల పాటు తలకు మృదువుగా మసాజ్ చేయండి. గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోండి. ఇలా చేయడం వల్ల జుట్టు రాలడాన్ని నివారిస్తుంది మరియు జుట్టు పరిమాణం పెరుగుతుంది.

కాస్టర్ ఆయిల్ మరియు గ్లిజరిన్ ఆముదం మరియు గ్లిజరిన్ యొక్క పోషక లక్షణాలలో, ఈ మాస్క్ మీ జుట్టును మృదువుగా మరియు తేమగా ఉంచుతుంది. గ్లిజరిన్ మరియు ఆముదం ఒక్కొక్కటి 5 టేబుల్ స్పూన్లు తీసుకుని బాగా కలపాలి. జుట్టు పొడవు మీద దీన్ని వర్తించండి. 20 నిమిషాల తర్వాత, తేలికపాటి షాంపూతో మీ జుట్టును కడగాలి.

రోజ్మేరీ ఆయిల్ మరియు గ్లిజరిన్ జుట్టు పెరుగుదలను ప్రోత్సహించడానికి మరియు జుట్టు రాలడాన్ని నివారించడానికి ఇది సహజమైన మార్గం. 2 కప్పుల నీటిని తీసుకోండి, కొన్ని చుక్కల రోజ్మేరీ ఎసెన్షియల్ ఆయిల్ మరియు 2 టీస్పూన్ల గ్లిజరిన్ జోడించండి. స్ప్రెడర్ బాటిల్‌లోకి మార్చండి మరియు దానిని తలపై పూయండి. వెడల్పాటి పంటి దువ్వెనతో జుట్టును దువ్వండి. షాంపూ ఉపయోగించకుండా ఒక గంట తర్వాత మీ జుట్టును కడగాలి. జుట్టు పెరుగుదలను వేగవంతం చేయడానికి వారానికి రెండు లేదా మూడు సార్లు ఇలా చేయండి.

గ్లిజరిన్, తేనె, గుడ్డు, ఆముదం, కొబ్బరి నూనె మరియు ఆలివ్ ఆయిల్ మాస్క్ డ్రై మరియు డ్యామేజ్డ్ హెయిర్‌కి ఇది పోషకమైన హెయిర్ మాస్క్. 2 టేబుల్ స్పూన్ల ఆముదం, 2 టేబుల్ స్పూన్ల కొబ్బరి నూనె, 1 టీస్పూన్ గ్లిజరిన్, 1 గుడ్డు మరియు 1 టీస్పూన్ తేనె మిక్స్ చేసి తలకు మరియు జుట్టుకు పట్టించాలి. ఒక గంట తర్వాత, తేలికపాటి షాంపూతో మీ తలను బాగా కడగాలి.

# యాపిల్ సైడర్ వెనిగర్ తాగుతున్నారా.. అయితే జాగ్రత్త

యాపిల్ సైడర్ వెనిగర్ మొత్తం కొలెస్ట్రాల్, LDL అంటే చెడు కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్ స్థాయిలను గణనీయంగా తగ్గిస్తుంది. కొలెస్ట్రాల్‌ని తగ్గిస్తాయన్ని నిరూపణ కాలేదు. అయితే, దీనిని తీసుకోవడం వల్ల జంతువులు, మనుషులల్లో ఎన్నో ఎఫెక్ట్స్ ఉంటాయి.

యాంటి మైక్రోబియల్ బెనిఫిట్స్..

చాలా రోజుల నుండి ACV దాని యాంటీ మైక్రోబియల్ లక్షణాల కోసం వాడతారు. అయితే ఇటీవలి అధ్యయనాలు ఈకోలి వంటి బ్యాక్టీరియాను తగ్గించడంలో ప్రభావాన్ని చూపిస్తాయి. అయినప్పటికీ అంటువ్యాధులను తగ్గించడంలో ఇదొక్కటే పరిష్కారం కాదని కూడా అధ్యయనం చెబుతోంది.

**బరువు తగ్గతారా..**

ACV బరువు తగ్గిస్తుందని ఎక్కడ నిర్ధారణ కాలేదు. కానీ, కొన్ని అధ్యయనాలు ACV గ్యాస్ట్రిక్‌ని తగ్గించడం, లిపోలిసిస్ పెరుగుదల అంటే కొవ్వుని తగ్గించడం, గ్లూకోజ్ పెరిగిన కారణంగా అనేక లాభాలను తీసుకొస్తాయని చెబుతుంది. ఈ కారకాలు పరోక్షంగా బరువు తగ్గడాన్ని ప్రభావిం చేస్తాయి. అయినప్పటికీ ఆహారం, వ్యాయామం లేకుండా ACV మాత్రమే తీసుకుంటే లాభం లేదు.

ACV నష్టాలు..

ACVలో అధికంగా ఆమ్లత్వం ఉంటుంది. ఈ కారనంగా గర్భిణీ, పాలిచ్చే తల్లులకి అంత మంచిది కాదు. దంతాలలో ఉండే ఎనామెల్‌కి అస్సలు మంచిది కాదు. దీనిని తీసుకున్న తర్వాత దంతాల ఎనామెల్‌కి నష్టం జరిగిందని ఎలుకల్లో చేసిన అధ్యయనాలు చూపిస్తున్నాయి. కానీ.. మనుషులపై చేసిన ఏ పరిశోధన నిరూపించలేదు. ACVని డ్రైక్గా ఎప్పుడు తీసుకోకూడదు. ఓ గ్లాస్ నీటిలో కొద్ది పరిమాణంలో కలిపి దానిని మాత్రమే తాగాలి.

**జీర్ణ సమస్యలు..**

కొద్ది మందికి ACV తీసుకోవడం వల్ల అజీర్ణ సమస్యలు కారణమవుతుంది. వారికి వికారంగా అనిపిస్తుంది. అందుకే తీసుకోకపోవడమే మంచిది.

**ఎలా తీసుకోవాలంటే..**

ACVలో ఎక్కువగా ఆమ్లత్వం ఉంటుంది. కానీ, దీని వల్ల కొంతమందికి ఇబ్బంది కలుగుతుంది. అయితే నీటిలో కలిపి తాగితేనే మంచిది.

1 స్పూన్ ఫుల్ ACVని ఓ గ్లాసు నీటిలో కలపండి. భోజనానికి 15 నుంచి 20 నిమిషాల ముందు దీనిని తాగడం మంచిది.

# జొన్న రొట్టెలు తినడం వల్ల ప్రయోజనాలు?

జొన్న రొట్టెలు ఆరోగ్యానికి మంచిపంటారు. మన భారతదేశంలో జొన్నలను బాగానే పండిస్తుంటారు. గతంలో కంటే ఈ మధ్య కాలంలో జొన్న రొట్టెలను తినేవారి సంఖ్య పెరిగిపోయింది. ఎందుకంటే జొన్నల్లో ఆరోగ్య ప్రయోజనాలు ఎన్నో ఉన్నాయి. చపాతీ మాత్రమే తినేవాళ్లు ఇప్పుడు జొన్న రొట్టెలను తినేందుకు ఇష్టపడుతున్నారు. జొన్న రొట్టెలు చాలా బలవర్ధకమైన ఆహారం అనే చెప్పాలి. జొన్న రొట్టెల వల్ల ఎముక బలంగా ఉంటాయి. జొన్న పిండితో చేసిన ఇతర వంటకాలు సులభంగా అరుగుతాయి. దాని వల్ల బరువు పెరగకుండా ఉంటారని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. జొన్నల్లో ఫైబర్ కంటెంట్ అధికంగా ఉండటం వల్ల చెడు కొలెస్ట్రాలను తగ్గిస్తాయి. దాని వల్ల గుండె జబ్బులు రాకుండా స్ట్రోక్ రాకుండా ఉంటాయి. అందుకు క్రమం తప్పకుండా జొన్న రొట్టెలు తీసుకోవాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.

**జొన్నరొట్టెలతో ప్రయోజనాలు:**

జొన్నల్లో గ్లూటెన్ ఉండదు.

ఫైబర్ అధికంగా ఉంటుంది.

రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించే గుణం ఉంది.

జొన్నల్లో ప్రోటీన్ ఎక్కువగా ఉంటుంది.

ఐరన్, మెగ్నీషియం, కాపర్, కాల్షియం, జింక్, విటమిన్ బీ3 వంటివి ఉండటం వల్ల ఎముకలకు ఎంతో బలం.

బరువు తగ్గాలనుకునేవారికి జొన్నలు ఎంతో ఉపయోగకరం.

మలబద్ధకాన్ని దూరం చేస్తుంది.

జొన్న రొట్టె గుండె ఆరోగ్యాన్ని పెంచుతుంది.

రక్త ప్రసరణ మెరుగు పడుతుంది.

జొన్నల్లో కాల్షియం అధికంగా ఉంటుంది. ఇది ఎముకలను దృఢంగా ఉండే విధంగా చేస్తుంది. అలాగే రక్తం బాగా తయారయ్యేలా చేస్తుంది. రక్తహీనత నుంచి బయటపడవచ్చు.

**షుగర్ లెవల్స్ కంట్రోల్..**

జొన్నలతో డయాబెటిస్ ఉన్నవాళ్లకు షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. జొన్న రొట్టె డయాబెటిస్ వాళ్లకు ఎంతో మేలు చేస్తుంది. జొన్నల్లో ప్రోటీన్స్, ఫైబర్ అధికంగా ఉండటం వల్ల శరీరానికి శక్తి లభిస్తుంది. అజీర్ణం, గ్యాస్, అసిడిటీ, మలబద్ధకం వంటి సమస్యల నుంచి బయటపడవచ్చు. జొన్నల్లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచుతాయి. వీటితో పాటు గుండెజబ్బులు, క్యాన్సర్ వంటి సమస్యలను దూరం చేస్తాయి.

# ఇద్దరు చిన్నారులతో తల్లి ఆత్మహత్య

**సత్తుపల్లి:** పచ్చగా సాగిపోతున్న ఆ కుటుంబంలో పేర్లలో పెట్టుబడులు, బెట్టింగులు చిచ్చుపెట్టాయి. షేర్ మార్కెట్‌లో పెట్టుబడులు పెట్టి దివాలా తీసిన భర్త...పుట్టింటినుంచి కట్నంగా ఇచ్చిన ఆస్తిని తీసుకురమ్మని వేధించడంతో భార్య ఇద్దరు పిల్లలతో చెరువులో దూకి తనువు చాలించింది. సత్తుపల్లి సీఐ కరుణాకర్, బాధిత కుటుంబ సభ్యుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేటకు చెందిన అదపా కృష్ణారావు కుమార్తె మృదుల (38)ను సత్తుపల్లిలోని ఎన్టీఆర్‌నగర్‌కు చెందిన సాఫ్టవేర్ ఉద్యోగి పాటిబండ్ల ప్రశాంత్‌కు ఇచ్చి 2009లో వివాహం చేశారు. తర్వాత అమెరికా వెళ్లి ఉద్యోగం చేస్తూ మూడేళ్లపాటు భార్యతో నివాసం ఉన్నారు. అక్కడే పెద్దకుమారుడు ప్రజ్ఞాన్(7) జన్మించాడు. అయిదేళ్ల క్రితం తిరిగి హైదరాబాద్ వచ్చి హయత్‌నగర్‌లో ఓ ఇంట్లో అద్దెకు ఉంటున్నారు. ఆ తర్వాత మహాన్(5) పుట్టాడు. ప్రజ్ఞాన్ రెండో తరగతి, మహాన్ యూకేజీ చదువుతున్నారు. ఈ క్రమంలో షేర్లలో పెట్టుబడులు, బెట్టింగ్‌లతో అప్పులు కావడంతో కొంపాపూర్‌లో ఉన్న ప్లాట్‌ను రూ.65 లక్షలకు అమ్మేసి

కుమారులతో కలిసి మృదుల, మహేష్ ఫైల్ ఫోటో

అప్పులు తీర్చారు. భార్యకు కట్నంగా ఇచ్చిన రూ.2 కోట్ల విలువ చేసే ఏడున్నర ఎకరాల జిడిమామిడి తోటను కూడా అమ్మేయాలని ఏడాది నుంచి గొడవపడుతుండేవాడు. ఇదే విషయాన్ని మృదుల తన తల్లిదండ్రుల దృష్టికి తీసుకుపోగా ఇప్పటికే అన్నీ అమ్మేసుకుంటున్నారు. ఈ తోటను కూడా అమ్మేసుకోవద్దు' అని వారు పలుమార్లు చెప్పారు. అయినా వినకుండా భార్యను వేధింపులకు గురి చేస్తుండటంతో ఓ సందర్భంలో ఆమె తల్లిదండ్రులు భర్తను వదిలేసి ఇంటికొచ్చేయమని చెప్పారు.

జిడిమామిడి తోటను అమ్మేందుకు వారం క్రితమే ప్రశాంత్ తన భార్య మృదుల, కుమారులు ప్రజ్ఞాన్, మహాన్‌లతో సత్తుపల్లిలోని తన సొంతింటికి వచ్చారు. మృదుల కుమారులతో కలిసి తన పుట్టింటికి వెళ్లి మూడు రోజులున్నారు. నాలుగు రోజుల క్రితమే దామెర చెరువు సమీప పిరమిడ్ ధ్యానమందిరంలో పెద్ద కుమారుడి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. విజయవాడలో ఉన్న తన పెద్దమ్మను మృదుల ఆదివారం సాయంత్రం పరామర్శించారు. సత్తుపల్లి బస్టాండ్‌కు చేరుకుని ఆమెకు ఫోన్ చేశారు. భర్త వేధింపులు భరించలేక ఆత్మహత్యకు పాల్పడుతున్నట్లు చెప్పారు. తర్వాత ఆటోలో నేరుగా అయ్యగారిపేట శివారులోని దామెర చెరువుకు చేరుకున్నారు. బ్యాగు, ఫోన్‌ను చెరువు ఒడ్డున పెట్టారు. ప్రజ్ఞాన్ కాలికి చున్నీతో కట్టి, మహాన్‌ను ఎత్తుకుని చెరువులోకి దిగి బలవన్మరణానికి పాల్పడ్డారు. మంగళవారం తెల్లవారుజామున చెరువులో వారి మృతదేహాలను కుటుంబ సభ్యులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. తాను చనిపోతే పిల్లలు అనాథలవుతారనుకుని.. వారితో కలిసి ఆమె ఆత్మహత్యకు పాల్పడినట్లు భావిస్తున్నామని పోలీసులు తెలిపారు.

# నన్ను తీహార్ జైలుకు పంపాలనుకున్నారు... ముద్రగడ ఆవేదన

ఏపీ రాజకీయాల్లో కలకలం సృష్టించడానికి కాపు నాయకుడు సీనియర్ నేత ముద్రగడ పద్మనాభం రాబోతున్నారు. ఈ మేరకు ఆయన సంచలన ప్రకటన చేశారు. తాను ఇపుడు నిర్దోషిని అని అంటున్నారు. త్వరలోనే ఏపీ రాజకీయాల్లోకి ఎంట్రీ ఇవ్వనున్నట్లుగా ఆయన చెప్పుకొచ్చారు. అదే సమయంలో తనను తుని రైలు దహనం కేసులో ఇరికించే ప్రయత్నం చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

ఆ కేసుకు సంబంధించి ఏపీలో కూడా తనను ఉండనీయకూడదు అనుకున్నారని ఏకంగా తీహార్ జైలుకు తరలించేందుకు ఏర్పాటు చేశారని ఆయన ఆరోపించారు. అంతే కాదు ఇదే కేసులో బెయిల్ తెచ్చుకోమని వత్తిడి చేశారని అన్నారు. తనను అండర్ గ్రౌండ్ కి కూడా వెళ్లమని సలహాలు ఇచ్చారని ఆయన ఫ్లాష్ బ్యాక్ విషయాలు చెప్పారు.

తాను కనుక అలా చేసి ఉంటే తన కులంతో పాటు తాను ఉద్యమం కూడా చులక పలుచన అయ్యేవారని ఆయన అన్నారు. తాను ఏ తప్పూ చేయలేదని అందుకే ఎవరి వత్తిడులకు లొంగలేదని అలా నిలారుగా నిలబడ్డానని దాని ఫలితమే ఇపుడు తాను నిర్దోషిగా బయటకు వచ్చాను అని ఆయన అన్నారు.

మరి ముద్రగడను తీహార్ జైలుకు తరలించడానికి చూసింది ఎవరన్న ప్రశ్న వస్తుంది. అనాడు ఆయన తెలుగుదేశం ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమించారు. ఒక విధంగా చంద్రబాబు తో ఢీ అంటే ఢీ కొట్టారు. కాపుల ప్రయోజనాలే తప్ప మరేమీ వద్దని కూడా ముద్రగడ పట్టుబట్టారు. భీష్మించుకుని కూర్చున్నారు. ఆయన ఎక్కడా రాజీ పడలేదు.

అందుకే ఆయన క్రెడిబిలిటీ అలా ఉందని కాపు నాయకులే చెబుతారు ఇక ముద్రగడను అండర్ గ్రౌండ్ కి వెళ్లమని వత్తిడి చేసిన వారు ఎవరో అన్న చర్చ కూడా వస్తోంది. ఏది ఏమైనా ముద్రగడ చేసిన కామెంట్స్ అన్నీ కూడా తుని ఘటన అరెస్టులు తన మీద కేసుల నేపథ్యంలో చేసినవే కాబట్టి ఆయన టీడీపీ అధినాయకత్వం మీదనే తన బాణాలను ఎక్కుపెట్టారని అంటున్నారు.

తుని రైలు దహనం ఘటనకు సంబంధించి విజయవాడలోని కోర్టు ఇటీవలనే ముద్రగడ తదితరులను నిర్దోషులుగా తేల్చింది. దాంతో ఆయనను మళ్లీ రాకీయాల్లోకి రమ్మంటూ కాపు నేతలతో సహా అన్ని వర్గాల వారూ కోరుతున్నారు. ముద్రగడ సైతం ఈ విషయం మీద ఆలోచిస్తున్నారు అని అంటున్నారు. ఇపుడు ఆయన ఇచ్చిన ప్రకటనతో ఆయన కచ్చితంగా రాజకీయల్లోకి వస్తారు అని అంటున్నారు.

అయితే ఆయన ఏ పార్టీలో చేరుతారు అన్న దాని మీదన కనుక ఆలోచిస్తే ఆయన తన అరెస్ట్ మీద ఇప్పటికీ విమర్శలు చేస్తున్నారు అంటే టీడీపీ నాడు ఆయన్ని అవమాన పరచిన తీరుని మరచిపోలేదు అని అంటున్నారు. దాంతో ఆయన టీడీపీలో చేరేది ఉండదని అంటున్నారు. అయితే వైసీపీ లేకపోతే బీజేపీ అనే అంటున్నారు. మరి ఈ రెండింటిలో ఏది చేరాలనుకున్నా బాబు నీడ పడకూడదు అన్నదే ముద్రగడ ఆలోచన. బీజేపీ తెలుగుదేశంతో పొత్తులు పెట్టుకోకపోతే మాత్రం కమలం వైపు చూస్తే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. అలా జరగకపోతే ఆయన జగన్ కే మద్దతు ఇస్తారని తెలుస్తోంది.

ఏది ఏమైనా పవన్ కల్యాణ్ చంద్రబాబుకు బాహాటంగా మద్దతు ఇచ్చి పొత్తులకు సిద్ధమని సంకేతాలు పంపుతున్న నేపథ్యంలో బలమైన కాపు నేతగా కాపుల్లో అరాధ్యనీయుడిగా ఉన్న ముద్రగడను వైసీపీ చేర్చుకోవడానికి సిద్ధపడుతుంది అని అంటున్నారు. మొత్తానికి ముద్రగడ తాజా ప్రకటనతో ఏపీ రాజకీయ వర్గాలలో ప్రకంపలను రేగుతున్నాయని చెప్పాల్సి ఉంది.

# ఏపీ, తెలంగాణ సహా 9 రాష్ట్రాల ఎన్నికలకు ఈసీఐ సమాయత్తం

దిల్లీ: కేంద్ర ఎన్నికల సంఘం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సహా 9 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధమవుతోంది. ఉమ్మడి ఎన్నికల గుర్తుల కోసం పార్టీల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తూ మంగళవారం ప్రకటన విడుదల చేసింది. ఎలక్షన్ సింబల్స్ (రిజర్వేషన్ అండ్ అలాట్‌మెంట్) ఆర్డర్ 1968లోని పేరా 10-బిని అనుసరించి 2023-24 సంవత్సరాల్లో జరిగే లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే పార్టీలు ఉమ్మడి గుర్తుల కోసం దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొంది.

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే పార్టీలు జులై 17 తర్వాత, ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే పార్టీలు డిసెంబరు 12 తర్వాత, లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే పార్టీలు డిసెంబరు 17 తర్వాత దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపింది. వచ్చే ఏడాది కాలంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మిజోరం, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, సిక్కిం, అరుణాచల్‌ప్రదేశ్, ఒడిశా అసెంబ్లీ ఎన్నికలతో పాటు, లోక్‌సభ సార్వత్రిక ఎన్నికలు జరుగనున్నాయి. తెలంగాణ అసెంబ్లీ గడువు 2024 జనవరి 16తో, ఏపీ అసెంబ్లీ గడువు 2024 జూన్ 11తో, లోక్‌సభ గడువు 2024 జూన్ 16తో ముగియనున్నట్లు వెల్లడించింది. ఒకవేళ ఏదైనా అసెంబ్లీ గడువు తేదీ కంటే ముందే రద్దయితే, ఆ రోజు నుంచి నోటిఫికేషన్ జారీచేసే నాటికి అయిదురోజుల ముందు వరకూ దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొంది.

# మీ ఒక్కఓటు కర్ణాటక భవిష్యత్తును నిర్ణయిస్తుంది, మార్పు కోసం ఓటెయ్యండి: ప్రియాంకా గాంధీ

కర్ణాటక రాష్ట్రంలో ఎన్నికల పోలింగ్ కొనసాగుతోంది. కర్ణాటక రాష్ట్ర ఎన్నికలను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న బీజేపీ, కాంగ్రెస్, జేడీఎస్ పార్టీలు హోరాహోరీగా ప్రచార పర్వాన్ని నిర్వహించి కర్ణాటక ప్రజల మద్దతును చూరగొనే ప్రయత్నం చేస్తున్నాయి. మొత్తం 224 నియోజకవర్గాల్లో, 2613 మంది అభ్యర్థులు నేడు తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు.

కర్ణాటక రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు భవిష్యత్తులో జరగనున్న లోక్‌సభ పై ప్రభావం చూపిస్తాయని భావిస్తున్నారు. కర్ణాటక ఎన్నికలు, దేశ రాజకీయాల్లో కీలక పరిణామంగా భావిస్తూ దేశం మొత్తం కర్ణాటక ఎన్నికలను ఆసక్తికరంగా తిలకిస్తోంది. ఈ ఎన్నికల్లో ఎలాగైనా విజయం సాధించాలని శతవిధాలా ప్రయత్నం చేసిన కాంగ్రెస్ పార్టీ, పోలింగ్ రోజున కూడా ఓటర్లను,తమవైపుకు తిప్పుకునేందుకు ప్రయత్నం చేస్తుంది.

ఇందులో భాగంగా ఇప్పటికే కర్ణాటక కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డీకే శివకుమార్ వంట గ్యాస్ సిలిండర్ కు పూజచేసి, హారతిచ్చి, ఓటు వేయడానికి వెళ్లేముందు భక్తిచేతంగా అందరూ ఈ పని చేసి వెళ్లాలని చెబితే, కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకురాలు ట్విట్టర్ వేదికగా కన్నడ భాషలో ఒక పోస్ట్ చేశారు. మార్పు కోసం ఓటు వెయ్యాలన్నారు.

కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ సోషల్ మీడియాలో చేసిన పోస్ట్ లో ప్రియమైన కన్నడిగులారా..ఈ రోజు తప్పకుండా ఓటు వేయండి. మార్పుకోసం ఓటువేయండి. అవినీతిని అరికట్టేందుకు ఇప్పటికే 40 శాతం మంది ఓట్లు వేశారు అంటూ పోస్ట్ చేసారు. అంతేకాదు, ధరల పెరుగుదలను అడదానికి , కర్ణాటక అభివృద్ధికి తాము ఇచ్చిన ఐదు హామీలను నెరవేర్చడానికి ఓటు వేయాలని పిలుపునిచ్చారు.

కర్ణాటక గుర్తింపును కాపాడడానికి, పేదలు సుఖంగా జీవించడానికి ఓటు వేయాలన్నారు.కర్ణాటకను అన్ని వర్గాల వారు నివసించే శాంతియుతమైన తోటగా మార్చడానికి ఓటు వేయాలన్నారు. మీ ఒక్క ఓటు కర్ణాటక భవిష్యత్తును నిర్ణయిస్తుందని, కాబట్టి రాష్ట్ర అభివృద్ధి మరియు పురోగతికి ఓటు వేయాలని తాను అభ్యర్థిస్తున్నానని ప్రియాంక గాంధీ ట్విట్టర్ వేదికగా పోస్ట్ చేశారు.

# ఎలక్ట్రానిక్ సిటీలో ఇళ్ల స్థలాల కేటాయింపుపై నిరశన దీక్ష

ఏపీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తీవ్రంగా తప్పు పడుతున్నారు అమరావతి ప్రాంతానికి చెందిన రైతులు. రాజధాని ప్రాంతంలో పేదల ఇళ్ల కోసం భూములు ఇవ్వాలన్న లక్ష్యాన్ని అమలు చేసే క్రమంలో ఇప్పటికే కొన్ని ప్రాంతాల్ని ఎంపిక చేస్తూ జగన్ సర్కారు నిర్ణయం తీసుకుంది. అయితే.. ఈ అంశంపై వివాదం నెలకొంది. తాజాగా ప్రభుత్వ నిర్ణయాన్ని తప్పు పడుతూ.. ఆంధ్రప్రదేశ్ పరిరక్షణ సమితి అధ్యక్షుడు కె.శ్రీనివాసరావు అమరణ నిరాహార దీక్షకు కూర్చొనున్నారు.

రాజధాని అమరావతిలోని అబ్బురాజుపాలెంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆమరణదీక్ష చేపడుతున్నట్లు వెల్లడించారు. రాజధాని కోసం రైతులు ఇచ్చిన భూముల్లో ఐదు శాతం భూమిని ఇళ్లు లేని పేదలకు ఇంటి పట్టాలు ఇచ్చే వైనం సీఆర్ డీఏ చట్టంలో ఉందన్న విషయాన్ని ప్రస్తావించారు. ఇందులో భాగంగా గత ప్రభుత్వం 5024 టిడ్కో ఇళ్లను నిర్మించారని.. అయితే.. దాన్నిపక్కన పెట్టిన జగన్ సర్కారు భిన్నమైన నిర్ణయాన్ని తీసుకుందని చెబుతున్నారు.

అమరావతి మాస్టర్ ప్లాన్ లో ఎక్కడైతే పారిశ్రామిక అవసరాల కోసం భూములు కేటాయించారో.. ఆ ప్రాంతంలోని భూములు పేదలకు ఇవ్వాలన్న పట్టుదలను జగన్ సర్కారు అమలు చేస్తారంటున్నారు.

మాస్టర్ ప్లాన్ లో ఎక్కడైతే ఎలక్ట్రానిక్ సిటీని ఏర్పాటు చేస్తూ నిర్ణయం తీసుకున్నారో.. అక్కడే పేదల ఇళ్ల స్థలాల్ని పంపిణీ చేయటం ఏమిటి? అంటూ ప్రశ్నిస్తున్నారు. ఇదిలా ఉండే.. మంగళవారం అనూహ్య పరిణామాలు చోటు చేసుకున్నాయి.

పేదల ఇళ్ల కోసం రెండు జిల్లాలకు చెందిన లబ్ధిదారులకు ఇళ్ల స్థలాల్ని పంపిణీ చేయటం కోసం జగన్ సర్కారు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు.దీనికి సంబంధించిన కసరత్తు ఇప్పటికే పూర్తి అయ్యింది. త్వరలోనే ఈ భూములు పేదలకు పంపిణీ చేయాలన్న యోచనలో ఉన్న నేపథ్యంలో.. ఈ భూములకు చెందిన సరిహద్దు రాళ్లను గుర్తు తెలియని వారు తొలగించారు.

దీంతో.. ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ వ్యవహారాన్ని అధికారులు సీరియస్ గా తీసుకున్నారు. మొత్తంగా పేదలకు ఇళ్ల స్థలాలకు కేటాయించిన భూముల్ని ఇచ్చే వేళలో.. భారీగా నిరసనలు తప్పవన్న మాట వినిపిస్తోంది.

# వోడా ఫోన్ సేవలకు గుజరాత్ సర్కార్ గుడ్ బై

గుజరాత్‌లోని ప్రభుత్వ ఉద్యోగులు జియో సర్వీసుల్ని మాత్రమే వినియోగించాలని నిర్ణయించారు. దీనికి సంబంధించిన కీలక ఆదేశాల్ని జారీ చేసింది. ప్రస్తుతం వొడాఫోన్ - ఐడియా సర్వీసుల్ని వాడుతున్న స్థానే.. జియో సర్వీసులోకి మారిపోవాలని నిర్ణయిం చారు. ఇప్పటికే వాడుతున్న వొడాఫోన్ -ఐడియా సర్వీసుల్ని నిలిపేసినట్లుగా వారు పేర్కొన్నారు. జియోకు పోర్టు అవు తున్నట్లుగా పేర్కొన్నారు. కేవలం రూ. 37.50 స్వల్ప మొత్తానికి సేవల్ని ఉద్యో గులకు అందించేందుకు జియో సిద్ధ మైంది. గుజరాత్ - రిలయన్స్ సంస్థల మధ్య కుదిరిన ఒప్పందం ప్రకారం ఈ నిర్ణయానికి వచ్చినట్లుగా చెబుతున్నారు. జియో సేవలతో ఉద్యోగులకు నెలకు 30 జీబీ డేటాతో పాటు 4జి సర్వీసు లభిస్తుంది. బీఎస్ఎన్ఎల్ వదిలేసి.. బయట ఆపరేటర్ల వద్దకు రావాల్సిన అవసరం ఏమిటి? అని ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగులంతా తప్పనిసరిగా జియో సిమ్ ను వాడాలని నిర్ణయించిన నేపథ్యంలో.. వేలాది కనెక్షన్లు జియో సొంతం కానున్నాయి.

# టీడీపీలో 'విష్ణు' మాయ.. వస్తారా.. రారా..?

టీడీపీని విష్ణుమాయ కమ్మేసింది! తాజాగా సోషల్ మీడియాలో కనిపిస్తున్న వినిపిస్తున్న కామెంట్ ఇది. బీజేపీ మాజీ ఎమ్మెల్యే పెన్మత్స విష్ణుకుమార్ రాజు.. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర బీజేపీలో కలకలం రేపాయి. తను టీడీపీలో వెళ్లాలనే విషయాన్ని ఆయన నర్మగర్భంగా చెప్పారు. మూడు పార్టీలుకలిస్తే.. వెళ్లాల్సిన అవసరం లేదని.. కలవకపోతే.. ప్రజాభిప్రాయం ప్రకారం తాను నిర్ణయం తీసుకుంటానని కూడా ఆయన వెల్లడించారు.

అదేసమయంలో గత 2019 ఎన్నికల్లో బీజేపీ ఒక్కసీటు కూడా పొందదని తాను నేరుగా ప్రధాని మోడీకే చెప్పి నట్టు వివరించారు. ఈ రెండువిషయాలు కూడా.. పార్టీలో కలకలానికి కారణం అయ్యాయి. దీంతో విష్ణుకు రాష్ట్ర నేతల ఫిర్యాదుతో కేంద్ర నాయకత్వం.. షోకాజ్ నోటీసులు జారీ చేసింది. అయితే.. బీజేపీ సంగతి ఎలా ఉన్నా.. ఇప్పుడు టీడీపీలో విష్ణు విషయం హాట్ టాపిక్గా మారింది. ఆయన పార్టీలోకి వచ్చేసేందుకు సిద్ధమేనని పార్టీలోనూ కొందరు చెబుతున్నారు.

విష్ణు వస్తే.. పార్టీకి ఒరిగేది ఎలా ఉన్నా.. ఒక్కస్థానం మాత్రం టీడీపీకి దక్కే అవకాశం ఉంది. ఆ ఒక్కసీటు కోసం.. టీడీపీ ప్రయత్నం చేస్తే.. విష్ణువస్తే.. ఇది బీజేపీకి మరింత ఇబ్బంది కదా? అనేది టీడీపీలో చర్చ. ప్రస్తుతం బీజేపీతో చేతులు కలిపి.. ఒక రక్షణ తెచ్చుకుని వచ్చే ఎన్నికల్లో విజయం సాధించాలని చంద్ర బాబు యోచిస్తున్నారు. అయితే.. ఇటీవల కీలకమైన కన్నా లక్ష్మీనారాయణను పార్టీలో చేర్చుకోవడంపై.. బీజేపీ పెద్దలు గుర్రుగా ఉన్నారు.

ఏ పార్టీ ఏ పార్టీతో చేతులు కలిపినా.. వ్యక్తిగత ఆశలు ఆకాంక్షలు ఉంటాయి. టీడీపీ.. బీజేపీతో ఎందుకు చేతులు కలుపుతోంది.. అంటే.. అధికారంలో కి వచ్చేందుకు. మరి బీజేపీ ఎందుకు టీడీపీతో చేతులు కలపాలి.. అంటే.. అంతో ఇంతో బలపడాలనే ఉద్దేశంతోనే కదా! మరి అలాంటి పార్టీ నుంచి కీలక నేతలను రాబట్టుకుంటే.. టీడీపీకి బీజేపీ ఎలా మద్దతు ప్రకటిస్తుందనే చిన్న లాజిక్.. ఇప్పుడు టీడీపీలో చర్చకు దారి తీసింది. మరి చంద్రబాబు ఏం చేస్తారోమాదాలి.

# ప్రజా మరుగుదొడ్లను ప్రారంభించిన నగర మేయర్

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నగర పరిశుభ్రతకు సందర్భకులు, పర్యాటకులు ప్రజా మరుగుదొడ్లను ఉపయోగించాలని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. బుధవారం అమె బీచ్ రోడ్ లోని వైఎంసిఎ వద్ద రూ.19.86 లక్షలతో అధునికరించిన ప్రజా మరుగుదొడ్లను జివిఎంసి అదనపు కమిషనర్ డాక్టర్ వి. సన్యాసిరావు, ఇతర అధికారులతో కలిసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ విశాఖ నగరం ఎంతో సుందరమైన నగరమని, ఇటువంటి మహా సుందర నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు నగర ప్రజలు, పర్యాటకులు, సందర్భకులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. వైఎంసిఎ వద్ద ప్రజల అవసర్థార్థం అధునికరించిన ప్రజా మరుగుదొడ్లను ప్రారంభించామని, వీటిని ఉపయోగించి నగర స్వచ్ఛతకు సహకరించాలన్నారు. అలాగే బీచ్ రోడ్లో వ్యర్థాలు వేయరాదని, పెంపుడు కుక్కలను రోడ్లే పై మలమూత్రాలు వేయకుండా చూడాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# హజ్ యాత్రికులకు ఏపీ ప్రభుత్వ సహకారం

**న్యూఢిల్లీ/చిత్తూరు:** కేంద్ర ప్రభుత్వ నిబంధనల వల్ల ఆంధ్రప్రదేశ్ నుంచి హజ్ యాత్రకు వెళ్లేవారిపై పడే అధిక భారాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందని ఉప ముఖ్యమంత్రి, మైనారిటీశాఖ మంత్రి అంజాద్ బాషా చెప్పారు. ఆయన కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియాను కలిశారు. అనంతరం అంజాద్ బాషా ఏపీ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. హజ్ యాత్రికుల సమస్యపై పౌరవిమానయాన శాఖ మంత్రితో చర్చించామని, బుధవారం కేంద్ర మైనారిటీ శాఖ మంత్రి స్మృతి ఇరానీతో సమావేశం అవుతామని తెలిపారు.

హైదరాబాద్, బెంగళూరులలోని ఎంబార్కేషన్ పాయింట్ల కన్నా విజయవాడ ఎంబార్కేషన్ పాయింట్ నుంచి ధరలు అధికంగా ఉన్నాయని, ఇదే అంశాన్ని కేంద్రం దృష్టికి తీసుకెళ్లామని వివరించారు. ఒక్కొక్కరికీ హైదరాబాద్ నుంచి రూ.3.05 లక్షలు, బెంగళూరు నుంచి రూ.3.04 లక్షలు ఉండగా.. విజయవాడ నంచి రూ.3,88,350 ఉందని తెలిపారు. ఒకవేళ ధర తగ్గించడం సాధ్యం కాకపోతే రాష్ట్ర ప్రభుత్వమే అదనపు భారం భరిస్తుందని చెప్పారు.

ఈ నేపథ్యంలో ఎంబార్కేషన్ పాయింటును హైదరాబాద్ లేదా బెంగళూరుకు మార్చాలని మంత్రిని కోరామన్నారు. మైనారిటీల ఓట్ల కోసం హజ్ యాత్రికుల సమస్యను టీడీపీ రాజకీయం చేయడం తగదని ఆయన హితవు పలికారు. కేంద్ర మంత్రిని కలిసినవారిలో ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, ఏపీ హజ్ కమిటీ చైర్మన్ గౌసులాజమ్, సభ్యులు ఉన్నారు.

# విద్యా దీవెన ఇబ్బందులపై కాణతాల ఆవేదన

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** విద్యా దీవెన ఫీజు రియంబర్స్మెంట్ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాట మాడుతుందని, ప్రైవేటు విద్యా సంస్థలతో బేరసారాలు చేస్తుందని తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు వైసీపీ ప్రభుత్వం పై విరుచుకు పడ్డారు. జగనన్న విద్యా దీవెనతో అటు కళాశాలలు, ఇటు విద్యార్థులు చికాకు పడుతున్నారని విద్యార్థుల ఫీజులు నాలుగు విడతలుగా విద్యార్థుల తల్లుల ఖాతాలో వేస్తున్నారని, ఈ క్రమంలో గతంలో ఒక విడత ఫీజు ఇవ్వకుండా ఎగ్గొట్టిన ఘనత జగన్ రెడ్డిదే నని, ఈ ఏడాదికి సంబంధించిన ఫీజు రియంబర్స్మెంట్ ఇప్పటికీ మూడు విడతల చెల్లించకపోతే ఉండగా ఒక విడత మాత్రమే జగన్ బటన్ నొక్కి మిగతా మూడు విడతలు విద్యాసంస్థలు 112 కోట్లు వదులుకుంటే ఫీజు రియంబర్స్మెంట్ చెల్లిస్తామని కాలేజ్ యాజమాన్యంతో బేరసారాలకు దిగుతుందని, ఈ క్రమంలో మరో నెలలో ఫైనల్ ఇయర్ విద్యార్థుల కోర్సులు పూర్తవుతాయని ఫీజు రీయంబర్స్మెంట్ చెల్లించకపోతే కాలేజ్ యాజమాన్యం విద్యార్థులకు ఉసారి సర్టిఫికెట్లు ఇచ్చే పరిస్థితి ఉందదని దీంతో సర్టిఫికెట్లు తీసుకోవాలంటే విద్యార్థులు అప్పులు చేసి ఫీజులు చెల్లించే పరిస్థితిని జగన్ రెడ్డి ప్రభుత్వం తీసుకువచ్చిందని వెంకటరావు మండిపడ్డారు. తెలుగుదేశం ప్రభుత్వం కంటే మెరుగైన ఫీజు రియంబర్స్మెంట్ విధానం తెస్తామని గొప్పలు చెప్పిన జగన్ రెడ్డి సర్కార్ ఇప్పుడు విద్యార్థుల జీవితాలతో ఆటలాడుతుందని, లోపభూయిష్టమైన విధానంతో వారి భవిష్యత్తును అగమ్యగోచరంగా మార్చేసిందని వెంకట్రావు ఆవేదన వ్యక్తం చేశారు.

# మొబైల్ రికవరీ మేళాలో బాధితులకు 20 లక్షల విలువైన మొబైల్ ఫోన్లు అందజేసిన ఎస్పీ

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా పోలీస్ 3 వ విడతలో రికవరీ చేసిన 116 (రూ.20 లక్షల విలువగల) మొబైల్ ఫోన్లను బాధితులకు జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ బుధవారం అందజేశారు.ఇప్పటివరకు 68 లక్షల విలువైన 357 మొబైల్ ఫోన్ల ను పోగొట్టుకున్నవి ఇతర రాష్ట్రాలు, జిల్లాల నుండి రికవరీ చేసి బాధితులకు అందజేయడం జరిగింది. జిల్లా పోలీస్ కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటైన మొబైల్ రికవరీ మేళా కార్యక్రమం లో ఎస్పీ మురళి కృష్ణ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల నుండి చోరీకి గురైన బాధితుల ఫోన్లను రికవరీ చేసి ఇవ్వడంతో బాధితుల కళ్ళల్లో ఆనందం కనిపించింది అన్నారు

ఈ రోజు 116 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేయడం సంతోషంగా ఉందన్నారు. ప్రజలకు మంచి సేవలందించేందుకు ఐటీ కోర్ టీమ్ పోలీసులు మొబైల్ ట్రాకింగ్ పై బాగా పని చేస్తున్నారన్నారు. పోయిన మొబైల్ ఫోన్లను రికవరీ చేసేందుకు గట్టిగా ప్రయత్నిస్తున్నామన్నారు.మొబైల్ మిస్సింగ్ గురించి ప్రజలు పోలీసు స్టేషన్ లకు వెళ్ళడం పై ఆసాకర్యంగా ఉందని ఫీడ్ బ్యాక్ రావడంతో సులభతరమైన పద్ధతిలో మొబైల్ ట్రాకింగ్ సర్వీస్ వెబ్ సైట్ ను ఏర్పాటు చేశామన్నారు.

ఏవరైనా మొబైల్ ఫోన్ పోగొట్టుకుంటే జిల్లా పోలీస్ వాట్స్‌అప్ నెంబర్ 95052 00100 కు ఏవరలు తెలపడం ద్వారా లేదా పోలీసు మొబైల్ ట్రాకింగ్ సర్వీస్ వెబ్ సైట్ కి వెళ్ళి మొబైల్ ఫోన్ వివరాలు అందించవచ్చన్నారు. ఆప్రి వెంటనే ఐటీ కోర్ బృందం ట్రేస్ చేస్తూ బాధితులకు మొబైల్స్ అందజేసేందుకు కృషి చేస్తుందన్నారు.

మొబైల్ మిస్సింగ్ కేసులలో త్వరితగతిన రికవరీ అవుతున్నందువలన ప్రజలు మొబైల్ మిస్సింగ్ పై ఫిర్యాదులు చేయుటకు ముందుకు వస్తున్నారు. సెల్ ఫోన్లు పొగొట్టుకున్న, చోరి అయిన వాటి పరిష్కారం పై అనకాపల్లి జిల్లా పోలీసులు ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు.సెల్ ఫోన్లు రికవరి చేసి ఇవ్వడం ఆనందంగా ఉందని, జిల్లా ఎస్పీ గారికి, అనకాపల్లి జిల్లా పోలీసులకు సెల్ ఫోన్లు పొందిన లబ్ధిదారులు , బాధితులు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ మొబైల్ రికవరీ మేళా కార్యక్రమంలో అదనపు ఎస్పీ(పరిపాలన) శ్రీ బి. విజయభాస్కర్, అదనపు ఎస్పీ (క్రైమ్స్) శ్రీ పి.సత్యనారాయణరావు, ఇన్స్ పెక్టర్ లు లక్ష్మణ్ మూర్తి, చంద్రశేఖర్, అప్పలనాయుడు, పైడపు నాయుడు , ఐటి కోర్ ఎస్సై రమ్య వర్మ , సిబ్బంది పాల్గొన్నారు.

## డైట్‌లో ముగిసిన పాలిటెక్నిక్ -2023 ఎంట్రన్స్ పరీక్ష

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక దాడి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో పాలిటెక్నిక్ -2023 ఎంట్రన్స్ పరీక్ష ప్రశాంతముగా జరిగినది . వివిధ ప్రాంతముల నుండి విద్యార్థిని, విద్యార్థులు హాజరయ్యారు . డైట్ కళాశాల యాజమాన్యం విద్యార్థులకు వారి తల్లితండ్రులకు చల్లని మజ్జిగ పంపిణీ చేశారు.

# ప్రజల సంక్షేమమే... నిరంతర అభివృద్ధికి నిర్వచనం

**విజయనగరం:** ప్రజల సంక్షేమమే నిరంతర అభివృద్ధికి అసలైన నిర్వచనం అని రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు, రాష్ట్ర ప్రభుత్వ సామాజిక న్యాయ సలహాదారు జూపూడి ప్రభాకర్ పేర్కొన్నారు. యు.ఎన్.వో., ఆర్థిక వేత్త అమర్త్యసేన్ నిర్వచనం ప్రకారం అభివృద్ధి అంటే సంక్షేమం రూపంలో ప్రజలకు అందుతున్న ఆర్థిక సాయమే అని ఉద్ఘాటించారు. అంబేద్కర్ స్ఫూర్తిని తీసుకొని రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, తద్వారా సామాజిక న్యాయం దిశగా చర్యలు తీసుకుంటోందని గుర్తు చేశారు. నూతన పాలసీ విధానాలను అనుసరిస్తూ ప్రజలకు సుపరిపాలన అందిస్తోందని పేర్కొన్నారు. ఒక్క రోజు పర్యటనలో భాగంగా బుధవారం జిల్లాకు విచ్చేసిన ఆయన స్థానిక జిల్లా పరిషత్ అతిథి గృహంలో విలేకరులతో మాట్లాడారు.

ఎస్సీ, ఎస్టీలకు సముచిత స్థానం కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో బృహత్తర కార్యక్రమాలు చేపట్టిందని, దానిలో భాగంగానే విద్య, వైద్య రంగంలో అనేక సేవలు అందిస్తోందని పేర్కొన్నారు. అంబేద్కర్ రాజ్యాంగంలో పేర్కొన్న అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొని రాష్ట్ర ప్రభుత్వం పాలన సాగిస్తోందని గుర్తు చేశారు. అందుకే దళితులు రాష్ట్ర ప్రభుత్వానికి కుడి భుజంలా ఉన్నారని పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాలతో పోల్చితే ఆంధ్రప్రదేశ్‌లోనే అన్ని వర్గాల వారికి, ముఖ్యంగా దళితులకు న్యాయం జరిగిందని తెలిపారు. వివిధ సంక్షేమ పథకాల ద్వారా 1.40 కోట్ల మందికి లబ్ధి చేకూరిందని గుర్తు చేశారు. కంటికి కనిపించే అంశాలు మాత్రమే అభివృద్ధికి కొలమానం కాదని.. సంక్షేమ ఫలాలు కూడా ప్రామాణికమే అని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన పథకాల ద్వారా, అవలంభించిన విధానాల ద్వారా అట్టడుగు వర్గాల వారికి అనేక విధాలుగా న్యాయం జరిగిందని వివరించారు. దీనిలో భాగంగానే రాష్ట్రంలో కూడా దళిత బంధు పథకం ప్రవేశ పెట్టే యోచన ఉందని విలేకరి అడిగిన ప్రశ్నకు బదులిచ్చారు. భూమల కొనుగోలు విధానాన్ని పునరుద్ధరించనున్నామని మరొక ప్రశ్నకు సమాధానం చెప్పారు. సమావేశంలో భాగంగా ప్రతినిధులాలపై పలు విమర్శలు చేశారు.

విలేకరుల సమావేశంలో రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రతినిధులు రాజబాబు, వెంకటరావు, శ్రీనివాసరావు, జయప్రద, వైకాపా రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు జై హింద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వేగవంతమైన, నాణ్యమైన పరిష్కారం కోసం.. "జగనన్నకు చెబుదాం

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** అర్జీల ద్వారా పరిష్కారానికి సాధ్యం కాని సమస్యలను "జగనన్నకు చెబుదాం" కార్యక్రమం ద్వారా 1902 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి ఫిర్యాదు చేసి.. వేగవంతమైన, నాణ్యమైన పరిష్కారాన్ని పొందవచ్చిన జిల్లా కలెక్టర్ డా॥ మల్లికార్జున తెలిపారు.

బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లాలో "జగనన్నకు చెబుదాం" కార్యక్రమం పై.. జిల్లా కలెక్టర్ డా॥ మల్లికార్జున, పోలీస్ కమీషనర్ త్రివిక్రమ్ వర్మ తో కలిసి ప్రెస్ మీట్ నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. గడిచిన నాలుగు సంవత్సరాలుగా.. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న "స్పందన" అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని ప్రతి సోమవారం నిరంతరయంగా నిర్వహించడంతో పాటు జిల్లా స్థాయిలో ప్రతిరోజు ప్రజల నుండి వినతులు స్వీకరిస్తూ.. సమర్థవంతంగా సమస్యలను పరిష్కరించడం జరుగుతోందన్నారు. ఇదే సేవలను మరింత నాణ్యతతో, ఒక టైంలైన్ ప్రకారం ప్రణాళికాబద్ధంగా వేగవంతంగా పరిష్కరించే ప్రధాన ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం "జగనన్నకు చెబుదాం" అనే కార్యక్రమాన్ని తాజాగా ప్రారంభించింది. ఈ కార్యక్రమం ద్వారా.. అర్జీదారులు "1902" అనే టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా.. కాల్ చేసి తమ ఫిర్యాదులను నమోదు చేసుకోవచ్చన్నారు. ప్రత్యేకంగా నియమించిన సీనియర్ లెవెల్ ఐఏఎస్ అధికారులు నెలకు రెండు పర్యాయాలు జిల్లాల్లో పర్యటించి ఈ కార్యక్రమం అమలు తీరును పరిశీలించడం జరుగుతుందన్నారు. ఈ వినూత్న ప్రాజెక్టు విధానం ద్వారా నాణ్యమైన, సంతృప్తికరమైన, పారదర్శకమైన.. పరిష్కారం అందుతుందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా "స్పందన" గ్రీవిన్స్ కార్యక్రమం కంటే బెటర్ గా అర్జీల పరిష్కారం అందుతుందన్నారు. ఇందులో 1902 కాల్స్ స్వీకరణ, ఐవిఆర్‌ఎస్ ఎస్.ఎం.ఎస్. సందేశంతో.. మల్టిబుల్, ఫీడ్ బ్యాక్, అప్ డేట్ సమాచారం ఎప్పటికప్పుడు.. హెల్ప్ డెస్క్, కంట్రోల్ రూమ్ నుండి అందుతుందన్నారు. ఫోన్ కాల్స్ ద్వారా అందిన ఫిర్యాదులను రాష్ట్ర ముఖ్యమంత్రి స్వీయ పరిశీలనలో.. సీఎంవో స్థాయి నుండి నేరుగా సచివాలయాల పరిధిలోని

ఆయా శాఖల విభాగాల వరకు సీనియర్ అధికారుల పర్యవేక్షణలో క్షేత్ర స్థాయిలో పరిష్కారాలను చూపడం జరుగుతుందన్నారు.

**"డిస్ట్రిక్ట్ ఆడిట్ టీమ్"**

ఈ కార్యక్రమం విజయవంతంగా నడిచేందుకు గాను.. జిల్లా స్థాయిలో "డిస్ట్రిక్ట్ ఆడిట్ టీమ్" ను ఏర్పాటు చేయడం జరిగింది, ఈ టీమ్ ద్వారా.. ప్రజల నుండి అందిన ఫిర్యాదులను పరిశీలించి, విశ్లేషణ చేయడంతో పాటు.. 15 రోజులకు ఒకసారి సంబంధిత నివేదికలను తనకు (జిల్లా కలెక్టర్), పోలీస్ కమీషనర్ కి అందివ్వడం జరుగుతుందన్నారు. ఉద్యాదా.. ఫిర్యాదుల పరిష్కారం ఎంత మేర జరుగుతుందనేది స్పష్టం అవుతుందన్నారు. ఒకవేళ పరిష్కారం కాకుండానే ఫిర్యాదులను అధికారులు క్లోజ్ చేసినట్లయితే.. సంబంధిత ఫైల్ ను పై స్థాయి అధికారి తిరిగి ఓపెన్ చేసే రైట్స్ కూడా "డిస్ట్రిక్ట్ ఆడిట్ టీమ్"కు ఉంటుందన్నారు.

**పర్చుయేషన్ మేనేజ్మెంట్ యూనిట్ (పి.ఎం.యూ.)**

డివిజన్ స్థాయిలో అందే ప్రజా ఫిర్యాదులను పరిష్కరించేందుకు.. జిల్లాలోని అన్ని రెవెన్యూ డివిజన్ల పరిధిలో ఒక పి.ఎం.యూ. ను ఏర్పాటు చేసి ఒక నోడల్ అధికారిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లా స్థాయి ఆడిట్ టీమ్ లాగే.. పర్చుయేషన్ మేనేజ్మెంట్ యూనిట్ కూడా మండల స్థాయిలో అందే ఫిర్యాదులను డివిజన్ స్థాయిలో.., గ్రామ స్థాయిలో అందే ఫిర్యాదులను మండల స్థాయిలో పరిష్కరించేందుకు ప్రత్యేక పర్యవేక్షణ చేయడం జరుగుతుందన్నారు. ఇందులో ముఖ్యంగా రెవెన్యూ, పంచాయతీ రాజ్, వైద్య ఆరోగ్యం, హోమ్ శాఖ, వ్యవసాయ శాఖల అధికారులు సభ్యులుగా వ్యవహరిస్తారన్నారు. ఈ యూనిట్ నిరంతరాయ పర్యవేక్షణ ద్వారా.. ఒకే సమస్యను వివిధ శాఖల అధికారుల ప్రమేయంతో పరిష్కార మార్గం దొరుకుతుందన్నారు.

ఈ "డిస్ట్రిక్ట్ ఆడిట్ టీమ్", "పర్చుయేషన్ మేనేజ్మెంట్ యూనిట్" ల ప్రత్యేక పర్యవేక్షణ ద్వారా.. అన్ని శాఖలతో పాటు పోలీసు శాఖ సమన్వయంతో ఫిర్యాదుదారుకు వేగవంతమైన, నాణ్యమైన, పరిష్కారం అందడంతో పాటు.. ఎప్పటికప్పుడు పరిష్కార స్టేటస్ మొబైల్ ఫోన్ కు మెసేజ్ ద్వారా అందివ్వడం జరుగుతుందన్నారు.

సంక్షేమ పథకాలు, ప్రభుత్వ సేవలకు సంబంధించి వ్యక్తిగత స్థాయిలో ప్రజలకు ఎదురయ్యే సమస్యలకు మరింత మెరుగైన, నాణ్యమైన పరిష్కారం చూపాలన్న ఉద్దేశ్యంతోనే.. రాష్ట్ర ప్రభుత్వం "జగనన్నకు చెబుదాం" కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుకోవడంలో ఏమైనా ఇబ్బందులున్నా, వైఎస్సార్ పెన్షన్ కానుక అందుకోవడంలో ఏమైనా సమస్యలు ఉన్నా, రేషన్ కార్డు వంటివి పొందడంలో ఆటంకాలు ఎదురైనా, రైతన్నలకైనా, మహిళలకైనా, ప్రభుత్వ సేవలు పొందడంలో ఆటంకాలు ఎదురైనా, వైఎస్సార్ ఆరోగ్యశ్రీ సేవలు అందడంతో సమస్యన్నా, రెవెన్యూ రికార్డులకు సంబంధించి సమస్యలున్నా, ప్రభుత్వ సేవలకు సంబంధించి మరే ఇతర వ్యక్తిగత ఇబ్బందులున్నా, ఏ ఒక్కరికైనా ఈ సమస్య వున్నా సరే "జగనన్నకు చెబుదాం" కార్యక్రమం ద్వారా ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చు నన్నారు. నగర పోలీస్ కమిషనర్ త్రివిక్రమ వర్మ మాట్లాడుతూ కమిషనర్ ఆఫీస్ లో కూడా కాల్ సెంటర్ ఓపెన్ చేయ బడుతుందని, ఇది 24 గంటలు పని చేస్తుందని చెప్పారు. దీనికోసం ప్రత్యేకంగా ఒక బృందం ఏర్పాటు చేయడం జరుగుతుంది అని, ఈ కాల్ సెంటర్ను ఒక సర్కిల్ ఇన్స్పెక్టర్, మరియు ఇద్దరు సబ్ ఇన్స్పెక్టర్లు పర్యవేక్షిస్తారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో డిఆర్వో ఎస్ శ్రీనివాసమూర్తి , సమాచార శాఖ అర్జేడీ వి మణిరామ్ , కలెక్టరేట్ ఏవో ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయ శాస్త్రంలో గిరిజారాణి రెడ్డికి వర్సిటీ డాక్టరేట్

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రవిశ్వవిద్యాలయం న్యాయ కళాశాల పరిశోధక విద్యార్థిని గిరిజారాణి రెడ్డికి వర్సిటీ డాక్టరేట్ లభించింది. కళాశాల అచార్యులు డి.సూర్య ప్రకాశ రావు పర్యవేక్షణలో 'ది కాంట్రిబ్యూషన్ ఆఫ్ జస్టిస్ వి.ఆర్ క్రిష్ణ అయ్యర్ టు ఇండియన్ జూడీషియల్ ఎక్స్పిజిబ' అంశంపై జరిపిన పరిశోధనకు డాక్టరేట్ లభించింది. ఏయూ వీసీ అచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి నుంచి డాక్టరేట్ ఉత్తర్వులను గిరిజారాణి స్వీకరించారు. భారతీయ న్యాయపరమైన క్రియాశీలతో సుప్రీం కోర్టు విశ్రాంత న్యాయమూర్తి స్వర్గీయ వి.ఆర్ క్రిష్ణఅయ్యర్ చేసిన సేవలపై జరిపిన పరిశోధనకు డాక్టరేట్ లభించింది. ఈ సందర్భంగా గిరిజారాణిని విభాగ అచార్యులు, పరిశోధకులు అభినందించారు.

**విజయనగరం:** రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చిన జగనన్నకు చెబుదాం కార్యక్రమం ద్వారా అత్యున్నత స్థాయిలో ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి.ఎస్ పేర్కొన్నారు. ప్రజలు తమ ఇంటివద్ద నుంచే ప్రభుత్వం అందిస్తున్న సేవలు, సంక్షేమ పథకాలపై సమస్యలుంటే టోల్ ఫ్రీ నెం.1902కు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చని, సంబంధిత సమాచారాన్ని కూడా తెలుసుకోవచ్చని అన్నారు. సమస్యలు పరిష్కరించిన తర్వాత కాల్ సెంటర్ ప్రతినిధి స్వయంగా ఫోన్ చేసి సంబంధిత ఫిర్యాదుదారు నుంచి అభిప్రాయాన్ని కూడా సేకరించే బృహత్తరమైన కార్యక్రమం జగనన్నకు చెబుదాం అని అభివర్ణించారు. ఈ వేదికను ఉపయోగించుకొని ప్రజలు తమ సమస్యలను పరిష్కరించుకోవచ్చని సూచించారు. అధికారులు కూడా బాధ్యతగా వ్యవహరించి ప్రజలకు నాణ్యమైన సేవలందించాలని ఆదేశించారు.

స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం తాజాగా అందుబాటులోకి తీసుకొచ్చిన జగనన్నకు చెబుదాం

# ప్రజా సమస్యలకు అత్యున్నత స్థాయిలో పరిష్కారం

కార్యక్రమం ఉద్దేశాలు, లక్ష్యాలను కలెక్టర్ నాగలక్ష్మి.ఎస్, జేసీ మయూర్ అశోక్, డీఎస్పీ శ్రీనివాసరావులతో కలిసి వివరించారు.

ప్రస్తుతం నిర్వహిస్తున్న స్పందనకు ఇది మరింత మెరుగైన రూపమని, సేవల విస్తృతికి ఈ వేదిక దోహదపడుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సోమవారం జరిగే స్పందన యథావిధిగా సాగుతుందని స్పష్టం చేశారు. జగనన్నకు చెబుదాం అనేది స్పందన 2.0గా పరిగణించాలని చెప్పారు. ప్రజల నుంచి వచ్చే వినతులను సకాలంలో పరిష్కరించేందుకు వీలుగా జిల్లా స్థాయిలో ప్రత్యేక బృందాలను నియమించామని చెప్పారు. ఆడిట్ టీం, మానిటరింగ్ టీంలు ఉంటాయని ప్రత్యేక సేవలందిస్తాయని తెలిపారు. ఇక్కడ నమోదయ్యే ఫిర్యాదులను నేరుగా ముఖ్యమంత్రి కార్యాలయం పర్యవేణ ఉంటుందని పేర్కొన్నారు. ప్రజా వినతుల పరిష్కారంలో నాణ్యతను సాధించడం, సకాలంలో వినతులను పరిష్కరించేందుకు ప్రత్యేక పర్యవేక్షణ బృందాలు మండల, డివిజన్, జిల్లా స్థాయిల్లో పని చేస్తాయని వివరించారు. 1902కు ఫోన్ చేయటం ద్వారా ప్రజలు ప్రభుత్వ సేవలకు, సంక్షేమ పథకాలు, ఇతర వ్యక్తి గత స్థాయిలో ఉంటే ఎలాంటి సమస్యనైనా చెప్పుకోవచ్చిన స్పష్టం చేశారు. ఫిర్యాదు స్వీకరించిన తర్వాత ప్రత్యేక వైఎస్ఆర్ (యువర్ సర్వీస్ రిక్వెస్ట్) ఐడీ వస్తుందని, దాని సహాయంతో ఎప్పటికప్పుడు మెసేజ్ రూపంలో ఫిర్యాదు తాలూక అప్ డేట్స్ వస్తాయని వివరించారు.

**ఉద్యోగులకు ప్రత్యేక శిక్షణ శిబిరాలు**

ప్రజలకు మెరుగైన రీతిలో సేవలందించేందుకు వీలుగా ప్రభుత్వ ఉద్యోగులందరికీ వివిధ దశల్లో ప్రత్యేక శిక్షణా శిబిరాలు నిర్వహిస్తామని, జగనన్నకు చెబుదాం కార్యక్రమంపై అవగాహన కల్పించే తీసుకొనే చర్యలు గురించి వివరిస్తామని కలెక్టర్ తెలిపారు. జిల్లా, డివిజన్ స్థాయి శిక్షణల అనంతరం, సచివాలయ ఉద్యోగులకు ప్రత్యేకంగా శిక్షణ ఇస్తామని పేర్కొన్నారు. ప్రతి దశలో ప్రజలకు మెరుగైన రీతిలో సేవలందించటంతో పాటు, సంక్షేమ పథకాలు, ప్రభుత్వ సేవలపై అవగాహన కల్పించే విధంగా తర్ఫీదు అందిస్తామని కలెక్టర నాగలక్ష్మి.ఎస్ వివరించారు.

**పర్యవేక్షణ కోసం ప్రత్యేక బృందం**

ఫిర్యాదుల అందిన తర్వాత వాటి పరిష్కార దశను కనుక్కునేందుకు వీలుగా జిల్లా స్థాయిలో ప్రత్యేక ఆడిట్ టీంను నియమించినట్లు కలెక్టర్ తెలిపారు. అందులో జిల్లా పరిషత్ సీఈవో, ప్రత్యేక ఉప కలెక్టర్, పంచాయతీ రాజ్ అధికారి, ఒక డిప్యూటీ తహశీల్దార్, మెడికల్ అధికారి ఉంటారని వివరించారు. పర్యవేక్షణాధికారులుగా సీఏవో, సాంకేతిక విభాగం నుంచి ఒక అధికారి వ్యవహరిస్తారని వెల్లడించారు. విలేకరుల సమావేశంలో కలెక్టర్‌తో పాటు, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, డీఎస్పీ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# నగర మేయర్‌చే అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ నగరాన్ని అభివృద్ధిలో ప్రథమ స్థానంలో నిలిచే విధంగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. బుధవారం ఆమె జోన్-4, 31వ వార్డులో చాకలిపాట, లక్ష్మి ఏధి, గొల్లలపాలెం పరిధిలో సుమారు రూ.40.00 లక్షల అంచనా వ్యయంతో బిటి రోడ్డు, సిసి కాలువ, సడక వంతెన ఎంఎల్‌ఎ వాసుపల్లి గణేష్ కుమార్, వార్డు కార్పొరేటర్ బిపిన్ జైన్ తో కలసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ వార్డు అభివృద్ధిలో భాగంగా 31వ వార్డులో కార్పొరేటర్ విస్తృత మేరకు పలు అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని, అందులో భాగంగా 31వ వార్డు పరిధిలో రూ.40 లక్షల అంచనా వ్యయంతో లక్ష్మిఏధి లో బిటి రోడ్డు, సడక వంతెన, సిసి డ్రైన్ నిర్మాణానికి నేడు శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. వార్డులో మిగిలిన అభివృద్ధి కార్యక్రమాలను త్వరలో ప్రారంభిస్తామని, 4వ జోన్ పరిధిలో తాగునీరు, వీధి దీపాల నిర్వహణ, పారిశుద్ధ్యం ప్రత్యేక దృష్టి సారించి వార్డులో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూస్తున్నామని ఆమె తెలిపారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమానికి విశేష ఆదరణ లభిస్తుందని, ప్రతి సంక్షేమ పథకాలు, అభివృద్ధి 95 శాతం పూర్తి చేసి శాసనసభ్యులతో గడపగడపకు వెళ్లడం జరుగుతుందని, వెళ్లిన ప్రతి చోట మహిళలు బ్రహ్మరథం పడుతున్నారని, ఇదే జగనన్న మంచి పాలనకు నిదర్శనమని తెలిపారు. ఇదే స్ఫూర్తితో రానున్న రోజుల్లో ఇంకా మంచి అభివృద్ధి కార్యక్రమాలు ఎన్నో చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు.

ఈ పర్యటనలో వార్డు జోనల్ కమిషనర్ శివ ప్రసాద్, కార్యనిర్వాహక ఇంజనీర్లు, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్లు, సహాయక ఇంజనీర్లు, పెద్ద ఎత్తున వైఎస్ఆర్ సిపి నాయకులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడలో మరో పెద్ద ఫ్లై ఓవర్

**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** అచ్చంపేట నుంచి కాకినాడ యాంకరేజ్ పోర్టు వరకు నాలుగు లైన్ల జాతీయ రహదారికి సంబంధించి బ్రిడ్జి నిర్మాణానికి బుధవారం ఉదయం కాకినాడ ఎంపీ వంగాగీత, జిల్లా కలెక్టరు డా కృతికా శుక్ల, సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరెడ్డి, ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ ఇతర ప్రజాప్రతినిధులు శంకుస్థాపన చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.

రాగిరెడ్డి వెంకట జయరాం కుమార్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కాకినాడ సామాన్య ఆసుపత్రి ఓపీ విభాగం వద్ద ఏర్పాటుచేసిన మజ్జిగ చలివేంద్రాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ డా. కృతికాశుక్ల.. పద్మశ్రీ అవార్డు గ్రహీత డా. సంకురాత్రి చంద్రశేఖర్.. కుడా చైర్ పర్సన్ రాగిరెడ్డి చంద్రకాంతీప్తితో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. జిల్లాలో ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని కార్పొరేట్ రెస్పాన్సిబిలిటీ నిధులు (సిఎస్ఆర్), కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్, పంచాయతీ శాఖల ద్వారా జిల్లాలో దాదాపుగా రెండు వందల పైనే చలివేంద్రాలు ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ కృతికా శుక్ల తెలిపారు. ఈ చలివేంద్రాన్ని రానున్న 20 రోజులు పాటు ప్రజలకు అందుబాటులో ఉంటుందన్నారు. ఇప్పటికే కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి గైనిక్, కలెక్టరేట్లో రాగిరెడ్డి వెంకట జయరాం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, ఆసుపత్రికి వైద్యశాల నిమిత్తం రోజువారి వచ్చే సుమారు వెయ్యి మందికి ఈ చలివేంద్రం ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందని కలెక్టరు తెలిపారు. అదేవిధంగా ఆసుపత్రి దగ్గర అత్యధిక సంఖ్యలో ప్రజలు ఓపీ నిమిత్తం నిలబడటం జరుగుతుందని ఏరికి అవసరమైన కుర్చీలు త్వరలోనే ఏర్పాటు చేయడం జరుగుతుందని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో కాకినాడ సామాన్య ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. డి.హేమలతాదేవి, ఇతర జిజిహెచ్ వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి ద్రవ్యోల్బణంపై మాట్లాడే హక్కు లేదు: నిర్మలా సీతారామన్

కాంగ్రెస్ పార్టీకి ద్రవ్యోల్బణంపై మాట్లాడే హక్కులేదని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బెంగళూరులో ఆమె ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, యూపీఏ హయాంలో దేశంలో ద్రవ్యోల్బణం తీరును ప్రస్తావించారు. ధరల పెరుగుదలపై కాంగ్రెస్ కు ప్రశ్నించే హక్కు లేదన్నారు. తమ ప్రభుత్వం ప్రజల వెంటే ఉంటుందని, ధరలు తగ్గించే ప్రయత్నాలు చేస్తున్నట్లు చెప్పారు. ఇక్కడకు మహిళలు, వృద్ధులు అందరూ తరలి వచ్చి ఓటు హక్కును వినియోగించుకోవడం కోసం క్యూలో నిలుచున్నారన్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్ తో వృద్ధి పరుగులు పెడుతుందన్నారు.

తాను ప్రజల్లోనే ఉంటానని, కాబట్టి ధరలు మరింత తగ్గాల్సి ఉందని చెబుతున్నానని నిర్మలమ్మ అన్నారు. కానీ ఈ అంశంపై కాంగ్రెస్ పార్టీకి ప్రశ్నించే నైతిక హక్కు మాత్రం లేదన్నారు. ధరలు తగ్గించేందుకు 2014 నుండి మోదీ ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందన్నారు. కర్ణాటకలో బసవరాజు బొమ్మై ప్రభుత్వం కూడా పెట్రోల్ పై రెండుసార్లు ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించినట్లు చెప్పారు. నిర్మలా సీతారామన్ కర్ణాటక నుండి రాజ్యసభకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు.


**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

టెండరు నెం. WAT_CIB_SCM_JDB

పని పేరు: (1) వాల్తేరు డివిజన్ నందు సింహాచలం మరియు జగదల్‌పూర్ స్టేషనులు మధ్య కోచ్ ఇండికేషన్ బోర్డులు ఏర్పాటు చేయుట (2) వాల్తేరు డివిజన్ నందు పరు (07) సంవత్సరాల కాలం పాటు సింహాచలం మరియు జగదల్‌పూర్ స్టేషనులు మధ్య కోచ్ ఇండికేషన్ బోర్డులు కొరకు సమగ్ర వార్షిక నిర్వహణా కాంట్రాక్టు (CAMC).

ప్రతిపాదిత విలువ: ₹ 80,16,919.50, బయానా: ₹ 1,60,300/-, పూర్తి చేయు కాలం: 108 నెలలు.

బిడ్‌లు స్వీకరించే తేదీ: 11.05.2023.

టెండరు ముందస్తు తేదీ మరియు సమయం: 25.05.2023 కు 1500 గంటలకు

ఈ టెండరుకు సంబంధించిన మరిన్ని వివరాలకు దయచేసి www.ireps.gov.in మరియు ఎఫైర్ బిడ్ మాడ్యూల్ లో అందుబాటులో ఉన్నవి.

జ-టెండరు డాక్యుమెంట్లతోపాటు పూర్తి వివరాలు & సవరణలు లభించు వెబ్‌సైట్: http://www.ireps.gov.in

సీనియర్ డివిజనల్ ఫైనాన్స్ & టెండర్ ఇంజనీరు, వాల్తేరు

PR-149/O/23-24


# ఘనంగా శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం వార్షికోత్సవం

**గాజువాక, (విశాఖ సమావారమ్):** గాజువాక నియోజకవర్గం వడ్లపూడి నిర్వశిత కాలనీ పాత వడ్లపూడి గ్రామం లో శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం వార్షికోత్సవం బుధవారం ఘనంగా ఏర్పాటు చేశారు . ఈ కార్యక్రమం లో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, జీవీఎంసీ 87 వార్డు కార్పొరేటర్ బోండా జగన్నాథం పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం నా చేతుల మీదుగా అనసమారాధన కార్యక్రమం ప్రారంభించి భక్తులకు కి ప్రసాదం పద్మించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కి తన వంతు కృషి చేస్తానని అన్నారు. పాత వడ్లపూడి పూర్తి అభివృద్ధి కి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో జి. రామకృష్ణ, అప్పారావు, క్రిను, తదితర కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభించిన ఎంపీ గీత

**కాకినాడ, (విశాఖ సమావారమ్):** కాకినాడ రూరల్ మండలం, సర్పవరం గ్రామంలో ఎంజిఎన్ఆర్ఈజిఎస్ నిధులు రూ. 25.80 లక్షలతో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని బుధవారం కాకినాడ పార్లమెంటు సభ్యురాలు వంగా గీత.. జిల్లా కలెక్టరు డా. కృతికా శుక్ల, కాకినాడ రూరల్ శాసనసభ్యులు కురసాల కన్నబాబు ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కృతికా శుక్ల మాట్లాడుతూ గ్రామ సచివాలయం, వైఎస్సార్ హెల్త్ క్లినిక్లు, రైతు భరోసా కేంద్రాలకు సంబంధించి బిల్లులు విడుదలైన నేపథ్యంలో వేగవంతంగా ప్రభుత్వ శాశ్వత భవనాలు పూర్తిచేయడం జరుగుతుందన్నారు. ఇంకా నిధులు అవసరమైన చోట ప్రభుత్వంతో మాట్లాడి సమకూర్చడం జరుగుతుందన్నారు. రైతులకు అన్ని సేవలు అందుబాటులోకి తీసుకువచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో రబీ సీజన్కు సంబంధించి 50 శాతం పంట కోతలు పూర్తయ్యాయని, పంటలు కోసిన రైతుల నుంచి ఆర్బికేల ద్వారా ధాన్యం సేకరణ చేపట్టడం జరిగిందన్నారు. జిల్లాలో నేటి వరకు 25 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించినట్లు కలెక్టర్ తెలిపారు. ఇటీవల జిల్లాలో కురిసిన వర్షాల కారణంగా తడిచిన ధాన్యం రైతులు ఆరబెట్టడం జరుగుతుందని రైతులు ఎవరు కనీస మద్దతు ధర కన్నా తక్కువకు అమ్మవద్దన్నారు. జిల్లాలో తేమ శాతం, రైస్ మిల్లులు సమన్వయ ఎదురుకాకుండా ధాన్యం సేకరణలో రైతులు ఎవరు ఇబ్బందులు పడకుండా ప్రతి మండలానికి ప్రత్యేక అధికారులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వర్షాల కారణంగా దెబ్బతిన్న పంటలకు నేటి నుంచి పంట గణన ప్రారంభించడం జరిగిందని, మే 24 నాటికి నివేదిక ప్రభుత్వాన్ని పంపించడం జరుగుతుందని నష్టపోయిన ప్రతి రైతుకు ఇన్పుట్ సబ్సిడీ ఇతర పంట సహాయం అందించడం జరుగుతుందని కలెక్టరు తెలిపారు.

కాకినాడ గ్రామీణ శాసనసభ్యులు కన్నబాబు మాట్లాడుతూ ఇటీవల కాలంలో కురిసిన అకాల వర్షాలు కారణంగా కొంత మేర పంట నష్టం వాటిల్లిందని.. కొన్ని చోట్ల పంట కోసిన ధాన్యం తడిచి పోవడం వల్ల రైతులకు కొంతమేర ఇబ్బంది పడ్డారన్నారు. గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎప్పటికప్పుడు అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్షించి అప్రమత్తం చేయడం జరిగిందన్నారు. ఈరోజు నుంచి ప్రారంభమైన పంట నష్టం అంచనాకు సంబంధించి నష్టపోయిన ప్రతి ఎకరానికి ఇన్పుట్ సబ్సిడీ అందిచే విధంగా గౌరవ ముఖ్యమంత్రి ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. రైతు భరోసా కేంద్రం ద్వారా రైతుల నుంచి సేకరిస్తున్న ధాన్యం సేకరణలో 21 రోజులోనే రైతులు ఖాతాలో సొమ్ము జమవుతుందని.. జిల్లాలో పూర్తి పారదర్శకంగా ధాన్యం సేకరణ ప్రక్రియ జరుగుతోందని రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన పనిలేదని ప్రభుత్వం అన్ని విధాలుగా రైతులకు అండగా ఉంటుందని ఎమ్మెల్యే కురసాల కన్నబాబు ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం కలెక్టరు కృతికా శుక్ల ఆర్బికేల ద్వారా ధాన్యం కొనుగోలు చేసిన రైతులకు స్లిప్పులను అందజేశారు. కార్యక్రమంలో కాకినాడ డీఎల్డీవో పి.నారాయణమూర్తి, ఎడీఎం జీపీ పద్మశ్రీ, తహసీల్దార్ మురార్జీ, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దుమ్ములపేటలో ఆరోగ్య కేంద్రం నిర్మాణం

**కాకినాడ, (విశాఖ సమావారమ్):** కాకినాడ సి పోర్టు లిమిటెడ్ వారి సౌజన్యంతో కాకినాడ నగరపాలక సంస్థ పదో డివిజన్, తారకరామా నగర్ దుమ్ములపేటలో డా. వైఎస్సార్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి సంబంధించి బుధవారం ఉదయం కాకినాడ పార్లమెంట్ సభ్యురాలు వంగా గీత, జిల్లా కలెక్టరు కృతికాశుక్ల, ఎస్పీ ఎస్.సతీష్ కుమార్, కాకినాడ పట్టణ శాసనసభ్యులు ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి, కాకినాడ కమిషనర్ ఆర్.మహేష్ కుమార్, కాకినాడ సీ పోర్టు లిమిటెడ్ సీఎండి కేపీ రావు, కుడా చైర్ పర్సన్ రాగిరెడ్డి చంద్రకాంతీప్తి ఇతర ప్రజా ప్రతినిధులు ముఖ్య అతిథులుగా హాజరై శంకుస్థాపన చేసి, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.

**ప్రజారోగ్యానికి తొలి ప్రాధాన్యత...ఎంపీ వంగాగీత**

గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్ రెడ్డి పరిపాలన ప్రారంభించిన నాటి నుంచి ప్రజారోగ్యానికి తొలి ప్రాధాన్యత ఇస్తున్నారని ఎంపీ వంగాగీత పేర్కొన్నారు. కేవలం కొత్త ఆసుపత్రులను నిర్మించడం మాత్రమే కాకుండా నాడు-నేడు కింద ఆసుపత్రులను అభివృద్ధిచేయడంతో పాటు ఆసుపత్రికి అవసరమైన అత్యధిక పరికరాలు ఇతర మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు. అదేవిధంగా ఆసుపత్రిలో నిరంతర వైద్య సేవలు అందించేందుకు అవసరమైన వైద్య అధికారులు ఇతర పారామెడికల్ సిబ్బందిని పూర్తిస్థాయిలో నియమించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టడం జరిగిందని ఆమె తెలిపారు. గౌరవ ముఖ్యమంత్రి ఆరోగ్యం, విద్యను సామాన్య ప్రజలకు మరింత చేరువ చేయాలనే ఉద్దేశంతోనే పెద్ద ఎత్తున పట్టణ కేంద్రాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను నిర్మాణం చేపట్టడం జరిగిందారు. కాకినాడ పట్టణానికి సంబంధించి 13 నూతన యూపీహెచ్ లకు గాను ఇప్పటికే 9 యూపీహెచ్ల నిర్మాణం పూర్తి చేసుకోవడం జరిగిందని దుమ్ములపేట పరిసర ప్రాంతాల్లో సుమారుగా 20 వేల మంది ప్రజలు నివసిస్తున్నారని వీరంతా మత్స్యకారులు, ఇతర కష్టజీవులు ఎక్కువగా ఉన్నారన్నారు. వారందరి ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని కాకినాడ సీ పోర్టు వారు ఆసుపత్రి నిర్మాణానికి ముందుకు రావడం అభినందనీయమని ఎంపీ వంగాగీత తెలిపారు.

**రూ.1.39 కోట్ల సీఎస్ఆర్ నిధులతో యూపీహెచ్ నిర్మాణం**

కాకినాడ సీ పోర్టు లిమిటెడ్ కార్పొరేటు సామాజిక బాధ్యత కింద రూ.1.39 కోట్లతో కాకినాడ పట్టణం దుమ్ములపేటలో నూతన యూపీహెచ్ నిర్మాణం చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టరు డా. కృతికాశుక్ల అన్నారు. ఇప్పటికే సంజయ్ నగర్ లో ఒక యూపీహెచ్ ఉన్నప్పటికీ అధిక జనాభా కారణంగా సీఎస్ఆర్ నిధులతో దుమ్ములపేటలో మరో ఆసుపత్రిని ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ యూపీహెచ్లో అవసరమైన ల్యాబ్, వైద్యాధికారులు, ఓపి డాక్టర్స్ , ఇన్ పేషెంట్స్, అబ్జర్ పేషెంట్స్ కు అవసరమైన అన్ని సదుపాయాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ప్రజలు ఈ ఆసుపత్రి ద్వారా వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లాలో సీఎస్ఆర్ నిధులతో దుమ్ములుపేటలోనే తొలిసారిగా ఆసుపత్రి నిర్మాణం జరుగుతుందని, సామాజిక బాధ్యతతో ఆసుపత్రి నిర్మించడంతో పాటు నిర్వహణకు అవసరమైన అన్ని సమకూర్చేందుకు ముందుకు వచ్చిన కాకినాడ సీ పోర్టు యాజమాన్యాన్ని కలెక్టర్ కృతికా శుక్ల ప్రత్యేకంగా అభినందించారు.

కాకినాడ పట్టణం దుమ్ములపేటలో ఉంటున్న ప్రజలతో పాటు సిపోర్టులో పనిచేస్తున్న ఉద్యోగులకు అత్యవసర వైద్య సేవలు అందించే లక్ష్యంతో కాకినాడ సీ పోర్టు వారి సౌజన్యంతో యూపీహెచ్ నిర్మాణం చేపట్టడం శుభపరిణామని కాకినాడ పట్టణ శాసనసభ్యులు ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆరోగ్య రంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నారన్నారు. ఈ ఆసుపత్రిలో అన్ని సదుపాయాలు కల్పించడంతోపాటు అవసరమైన అన్ని విభాగాల వైద్యులను ట్రస్ట్ ఆసుపత్రి ద్వారా సమకూర్చడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. తక్కువ సమయంలో నిర్మాణ పనులు పూర్తిచేసుకుని పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు కృషి చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

అనంతరం కాకినాడ కుంబాభిషేకం వద్ద అచ్చంపేట నుంచి కాకినాడ యాంకరేజ్ పోర్టు వరకు నాలుగు లైన్ల జాతీయ రహదారికి సంబంధించి బ్రిడ్జ్ నిర్మాణానికి ఎంపీ కలెక్టరు, సిటీ ఎమ్మెల్యే, ఎస్పీ ఇతర ప్రజాప్రతినిధులు శంకుస్థాపన చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ మేయర్ సుంకర శివ ప్రసన్న, ట్రస్ట్ ఆసుపత్రి ప్రతినిధి కళ్యాణ్, కాకినాడ సీ పోర్టు సిబ్బంది, నేషనల్ హైవే పీడీ బెనర్జీ ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నాన్ జ్యూడీషియల్ స్టాంపుల స్థానే ఈ-స్టాంపింగ్

**విజయనగరం:** ఇప్పటి వరకు ఉన్న నాన్ జ్యూడిషియల్ స్టాంపులకు ప్రత్యామ్నాయంగా ఈ-స్టాంపుల విధానాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని దీని ప్రకారం ఇక నుంచి అన్ని లావాదేవీలు ఈ- స్టాంపింగ్ విధానంలోనే సాగనున్నాయని స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ డీఐజి పి. విజయలక్ష్మి పేర్కొన్నారు. స్టాక్ హోల్డింగ్ కార్పొరేషన్ వారిచే ఈ-స్టాంపింగ్ విధానం ద్వారా ప్రజలకు సేవలు అందుతాయని తెలిపారు. స్టాంపుల విక్రయ లైసెన్సులు కొరకు దరఖాస్తు చేసుకున్నట్లయితే స్టాక్ హోల్డింగ్ కార్పొరేషన్ సత్వరమే లైసెన్సులు మంజూరు చేస్తుందని వివరించారు. నూతన విధానానికి చట్టబద్ధత కల్పిస్తూ ప్రభుత్వ నిర్ణయం తీసుకుందని ఆమె పేర్కొన్నారు. ఈ-స్టాంపింగ్ కేంద్రాల, లైసెన్స్ వెండర్ల వివరాలను www.registration.ap.gov.in లేదా http://www.shcilestamp.com వెబ్ సైట్లను సంప్రదించటం ద్వారా తెలుసుకోవచ్చని సూచించారు. ఇప్పటికే వివిధ ప్రభుత్వ రంగ సంస్థలు, బ్యాంకుల్లో ఈ విధానం వినియోగంలో ఉందని తెలిపారు. సులభంగా, వేగంగా సేవలందించే ఈ నూతన విధానాన్ని ప్రజలను అనుసరించి విస్తృత సేవలు పొందాలని బుధవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో ఆమె పేర్కొన్నారు. ఈ-స్టాంపింగ్ విధానం ద్వారా స్టాంపుల కృత్రిమ కొరతను నివారించవచ్చని ప్రజలకు నిరంతరం సేవలు అందించవచ్చని అన్నారు. ఉమ్మడి జిల్లాలోని అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిలో ఈ సేవలు అందుతాయని ప్రకటనలో వివరించారు.

# జగనన్నకు చెబుదాం- ప్రయోజనాలను వివరించిన కలెక్టర్

**కాకినాడ, (విశాఖ సమావారమ్):** పరిపాలనా సంస్కరణల్లో భాగంగా ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం గ్రామ, వార్డు సచివాలయాలు గ్రామ, వార్డు వాలంటీర్లు రైతు భరోసా కేంద్రాలు, డీబీటీ అధారిత పథకాలు వంటివి విజయవంతంగా అమలుచేస్తోందని ఇప్పుడు జగనన్నకు చెబుదాం (జేకేసీ) పేరుతో మరో కొత్త కార్యక్రమాన్ని గౌరవ ముఖ్యమంత్రి ప్రారంభించినట్లు కాకినాడ జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్ల తెలిపారు. కొత్తగా ఏర్పడిన జిల్లాస్థాయి అడ్రిడిటేషన్ కమిటీ సభ్యులు బుధవారం కలెక్టర్ కృతికా శుక్లాను మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం కలెక్టర్ జగనన్నకు చెబుదాం కార్యక్రమం గురించి వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలు ఎవరైనా 1902 హెల్పైన్ నంబర్కు ఫోన్ చేసి తమ సమస్యను చెప్పొచ్చన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ ప్రజలకు మరింత చేరువుగా పాలనను తీసుకెళ్లడం, చాలా తేలిగ్గా సేవలు పొందేలా చూడటం, పాలనలో ప్రజలను భాగస్వాములను చేయడం, జవాబుదారీతనంతో విధానాల ప్రయోజనాలను ప్రజలందరూ సమానంగా పొందాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు వివరించారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమం స్పందన కార్యక్రమానికి బూస్టెడ్ వెర్షన్ అని.. ప్రభుత్వం అమలుచేస్తున్న వైఎస్సార్ పెన్షన్ కానుక, ఆరోగ్యశ్రీ, నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు ఇలా వివిధ పథకాలు, సేవలకు సంబంధించి వ్యక్తిగతంగా ఏ సమస్య ఉన్నా హెల్పైన్ నంబరుకు ఫోన్ చేసి చెప్పొచ్చని తెలిపారు. మారుమూల ప్రజల నుంచి సైతం మిషన్ మోడ్లో గ్రీవెన్సులను స్వీకరించి.. గడువులోగా (సర్వీస్ లెవెల్ అగ్రిమెంట్) అర్జీదారులకు సంతృప్తి చెందేలా నాణ్యతతో పరిష్కరించడం ఈ కార్యక్రమం ముఖ్య లక్ష్యమని కలెక్టర్ వివరించారు.

ఎవరూ ఎక్కడికీ వెళ్లాల్సిన అవసరం లేదు:- జగనన్నకు చెబుదాం కార్యక్రమం ద్వారా ఇంటి దగ్గరి నుంచే 1902కు కాల్ చేయడం ద్వారా పథకాలు, సేవల గురించి తెలుసుకోవచ్చు.. అదే విధంగా ఏదైనా సమస్య ఉంటే పరిష్కరించుకోవచ్చని కలెక్టర్ కృతికా శుక్ల తెలిపారు. 1902 కు ఫోన్ చేసి సమస్యను చెప్పగానే ఫిర్యాదును నమోదు చేసుకొని వై.ఎస్.ఆర్ (యువర్ సర్వీస్ రిక్వెస్ట్) ఐడీని కేటాయిస్తారని.. ఎప్పటికప్పుడు ఎస్.ఎం.ఎస్ ద్వారా అర్జీ స్టేటస్ గురించి సమాచారం అందుతుందన్నారు. జగనన్నకు చెబుదాం ద్వారా అందిన అర్జీల పరిష్కారాన్ని స్వయంగా ముఖ్యమంత్రి కార్యాలయం (సీఎంవో) పర్యవేక్షిస్తుందని.. అందువల్ల చాలా నాణ్యతతో సమస్యకు పరిష్కారం లభిస్తుందని తెలిపారు. జేకేసీ అర్జీల పరిష్కార ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుంది.. మండలం, డివిజన్, జిల్లాస్థాయిలో ప్రత్యేకంగా ప్రాజెక్టు మానిటరింగ్ యూనిట్లు ఏర్పాటు చేశామని, వీటితో ఎప్పటికప్పుడు అర్జీల పరిష్కార ప్రక్రియను మానిటరింగ్ చేయడం జరుగుతుందన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి:- జిల్లాస్థాయిలో అడిటింగ్ కోసం రెవెన్యూ, పంచాయతీరాజ్, మెడికల్, పోలీస్, పట్టణాభివృద్ధి, గ్రామీణ అభివృద్ధి వంటి 8 శాఖల అధికారులను నోడల్ అధికారులుగా నియమించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఈ మొత్తం ఈ విధానాన్ని పర్యవేక్షించేందుకు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, డిప్యూటీ తహసీల్దార్, ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్తో కలెక్టరేట్ కమాండ్ కంట్రోల్ పాయింట్ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. సమస్య పరిష్కారం పూర్తయిన తర్వాత ప్రభుత్వ సేవలపై ప్రజలు తమ అభిప్రాయాన్ని తెలియజేసేందుకు వీలుంటుందని.. వ్యక్తిగా ప్రజలకు ఎదురయ్యే సమస్యల పరిష్కారానికి ఉపయోగపడే జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా జిల్లా ప్రజలను కోరుతున్నట్లు తెలిపారు. సామూహిక సమస్యల (కమ్యూనిటీ గ్రీవెన్సు) పరిష్కారానికి ఎన్ ఆర్ ఈ జి ఎస్, గడప గడపకు మన ప్రభుత్వం (జిజిఎంపీ) ఉన్నందున ప్రజలు వ్యక్తిగతంగా ఎదరయ్యే సమస్యలను తెలియజేసేందుకు ఈ కార్యక్రమాన్ని ఉపయోగించుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నట్లు కలెక్టర్ కృతికా శుక్ల పేర్కొన్నారు.

# కష్టడీ అందరినీ అలరిస్తుంది - హీరో నాగ చైతన్య

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** తాను నటించిన కస్టడీ సినిమా అన్ని వర్గాల ప్రేక్షకులను అలరిస్తుంది అనీహీరో నాగ చైతన్య అన్నారు. విశాఖలోని నోవాటెల్ హొటల్ లో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. శ్రీనివాస సిల్వర్ స్క్రీన్ పతాకంపై నిర్మించిన ఈ సినిమా ఈనెల 12 వ తేదీన విడుదల అవుతుందని తెలిపారు. ఈ సినిమాకి ప్రముఖ సంగీత దర్శకుడు ఇళయరాజా తనయుడు యువన్ శంకర్ రాజాలో కలిసి సంగీతం అందించడం విశేషం అన్నారు. వైజాగ్ లో తీసిన తన ప్రతి సినిమా హిట్ అవుతుంది అని నమ్మకంగా చెప్పారు. వైజాగ్ అంటే తనకు చాలా ఇష్టం అన్నారు.

సినిమా చాలా బాగా వచ్చింది అని సంతోషం వ్యక్తం చేశారు. సినిమాలో బ్యాగ్రౌండ్ మ్యూజిక్ బాగా వచ్చింది అన్నారు. అరవింద్ స్వామి, శరత్ కుమార్ వంటి సీనియర్ నటులు ఇందులో నటించారు అన్నారు. నటి ప్రియమణి కీలక పాత్ర పోషించారు అన్నారు. సినిమాలో ప్రతి పది నిమిషాలకు ట్విస్ట్ లు వుంటాయి అన్నారు. నిర్మాతలు శ్రీనివాస్, పవన్ కుమార్ ఎంతో సపోర్ట్ చేసి సినిమా తీశారని ధన్య వాదాలు తెలిపారు. అనంతరం మీడియా అడిగిన ప్రశ్నలకు సమాధానం చెబుతూ, కస్టడీ సినిమాను శివ సినిమాతో పోల్చవద్దు అని కోరారు.

దర్శకుడు వెంకట్ ప్రభు చెప్పిన కథ మొదటి సిటింగ్ లోనే బాగా నచ్చింది అన్నారు.

సినిమా మొదలైన 40 నిమిషాల తరువాత నెక్స్ట్ లెవెల్ లో వుంటుంది అన్నారు. కిశోర్ తడిశరులు కావల్సినంత వినోదం అందిస్తారు అని తెలిపారు. కంటెంట్ వుంటే పాన్ ఇండియా సినిమా అవుతుంది అన్నారు. విశాఖలో ఖచ్చితంగా సినిమా ప్రమోషన్ చేస్తున్నాము అని గుర్తు చేశారు.

హీరోగా అన్ని జోనర్ సినిమాలు చేస్తాను అన్నారు.

ఈ సినిమా తమిళ ప్రేక్షకులను కూడా అలరిస్తుంది అన్నారు. మంచి కథ కుదిరితే అఖిల్ తో సినిమా చేయాలని వుంది అన్నారు.


**Looking for Builder/Developer.**

10 Acres land available for sale Near Ghatkesar, Only for out rate or Half Development half Out rate. 3.5 Cr Per Acre, Inside ORR, Conservative Zone, Clear Title, Suitable for Villas, Suitable for Layout,

**Further details contact me 8147212488**

**Wanted Independent House**

Madhurawada, kommadi, pm palem line lo individual house or villa purchase cheyutaku kavalenu. 200 -250 sq yards lo kavalenu. Budget 2 to 2.5 cr. Compound wall undali Car parking kuda undali. Please confirm me if anybody knows.

**7989422831, 9652694110**
**my contact numbers**

STAR Health and Allied Insurance Co. Ltd.
స్టార్ హెల్త్ అండ్ అల్లైడ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్.
మీకు ఆరోగ్య బీమా ఉందా..?
DO YOU HAVE A HEALTH CARD..?
If not, its Available Here
M.Chandra Mouli
Health Insurance Specialist
8977899939

Praveen Kolachina
9849977252
9493116339
9666386878
SRI SAI SUBHAM TOURS & TRAVELS
We are giving good service....
All Luxury Cars, Buses Available
D No. 17-75, Ganesh Nagar, Narasimha Nagar, Akkayyapalem, Vizag
24 HOUR SERVICE

**WANTED DISTRIBUTERS**

A food supplement powder to drink with milk to regain Energy. Purely without sugar and Very Very Tasty.

**IQ Up-HG**

A food supplement for school and college going GIRLS to Improve Memory power, Growth, balance Harmones and keep ENERGYTIC.

Fitear Sugar Fr

An interesting and tasty food supplement for school and college going boys to improve concentration on study, sports, memory, IQ, fitness and keeps always ENERGYTIC.

These Three products are manufactured by shri Akella Subrahmanya Sharma, M.D., Herbindo pvt.ltd. Hyderabad.

* Marketing and Business promotion Support is offered for Distributors. Minimum Investment :

Rs. 25,000/- Only

Atractive profits and lagre Sales assured.

Contact : 9393949345
S.V.Rao, Visakhapatnam


# ఘంటసాల నాటకం గోడపత్రిక ఆవిష్కరణ

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** గాన గాంధర్వుడు ఘంటసాల వెంకటేశ్వర రావు జీవిత చరిత్ర ఆధారంగా రూపొందించిన నాటకం గోడ పత్రికను నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి ఆవిష్కరించారు. మేయర్ చాంబర్ లో బుధవారం గోడపత్రి కను ఆవిష్కరిస్తూ రంగసాయి నాటక గ్రంథాలయం శాశ్వత నిధులు సమీకరణ కోసం నిర్వహిస్తున్న ఘంటసాల నాటకం ప్రతి ఒక్కరూ చూడాలని పిలుపునిచ్చారు. ఈనెల 28వ తేదీ సాయంత్రం కళాభారతి ఆడిటోరియంలో రెండు ప్రదర్శనలుగా ఈ నాటకాన్ని ప్రదర్శిస్తున్నట్లు రంగసాయి నాటక గ్రంథాలయం వ్యవస్థాపకులు బాదంగీర్ సాయి తెలిపారు. దేశంలోనే మొట్టమొదటి, ఏకైక నాటక గ్రంథాలయం విశాఖ నగరంలో నిర్వహిస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. జివిఎంసి సహాయ సహకారాలతో సమర్థవంతంగా గ్రంథాలయం పని చేస్తుందని తెలిపారు. గ్రంథాలయ అవసరాల నిమిత్తం నిధులు సమకరించే క్రమంలో ప్రముఖ నేపథ్య గాయకులు ఘంటసాల వెంకటేశ్వరరావు జీవిత చరిత్ర నాటకాన్ని ఏర్పాటు చేశామని అన్నారు. స్టేషన్ ఫన్ పూర్ కు చెందిన శ్రీ సాయి సంతోషి నాట్యమండలి సురభి కళాకారులు ఈ నాటకాన్ని ప్రదర్శిస్తున్నట్లు బాదంగీర్ సాయి తెలిపారు. నాటక రచన దర్శకత్వం భాస్కరుని సత్య జగడేష్. గోడపత్రిక ఆవిష్కరణలో సీనియర్ జర్నలిస్ట్ ఎన్. ఎన్. ఆర్, రంగసాయి నాటక గ్రంథాలయం గ్రంథ పాలకులు జమ్మా చిన్నబాబు పాల్గొన్నారు.

## అగనంపూడి టోల్ ప్లాజా మూసివేతకు ప్రతిపాదించిన బీజేపీ ఎంపీ జీవీఎల్

**గాజువాక, (విశాఖ సమాచారమ్):** గాజువాక ఎన్.హెచ్ 16 అగనంపూడి టోల్‌ప్లాజాను మూసివేయాలని కోరుతూ ఎంపీ జీవీఎల్ నరసింహారావు కేంద్ర హైవే మంత్రిత్వ శాఖకు నిన్న లేఖ రాసిన నేపథ్యంలో గౌరవ రోడ్డు రవాణా మరియు రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ కార్యాలయం తక్షణమే స్పందించి దానిపై త్వరలో చర్యలు తీసుకుంటామని జి పీ ఎల్ కి తెలియచేయడం జరిగినట్లు తెలియపరిచారు.

అగనంపూడి టోల్ ప్లాజాపై స్థానికంగా పాలించే నాయకులు మరియు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి నిర్లక్ష్యం వహించిన నేపథ్యంలో కేవలం ఎంపీ జీవీఎల్ నరసింహారావు జోక్యం కారణంగా ఈ విషయంలో సానుకూల సత్వర స్పందన వచ్చిందని స్థానిక ప్రజలు గాజువాక బీజేపీ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ విషయంపై త్వరలోనే సానుకూల నిర్ణయం వస్తుందని కేఎన్ఆర్ స్థానిక ప్రజలు కోరుతున్నారు.


**FLAT for SALE** MVP colony, 1250/1160 SFT 2Flats for sale, 2BHK, 2years old,
Floring granite, cupboards, modular kitchen,car parking,lift, generator available. South/North. facing, UDS 40, For details contact
KADAMBARI consultancy services,
**PSR Prabhu,**
**9063801556, 8977901556 (wats up number)**


# కర్ణాటక లో బీజేపీ ఆశలు ఫలించేనా..?

కర్ణాటక ఎన్నికల ఫలితాలపై ప్రధాన పార్టీలైన బీజేపీ, కాంగ్రెస్ ఉత్కంఠత తో ఎదురుచూస్తున్నాయి. ముఖ్యంగా బీజేపీ కాంగ్రెస్ లకు ఈ ఎన్నికలు జీవన్మరణ పోరాటానికి వేదికగా మారాయి. మూడు రోజులో ఫలితాలు తేలనున్నాయి.

విజయమే లక్ష్యంగా కొనసాగిన ఎన్నికల పోరులో ఓటర్లను ప్రసన్నం చేసుకోవడానికి అన్ని పార్టీలు రకరకాల ప్రయత్నాలు చేసాయి. హామీల వర్షం కురిపించడం తో పాటు డబ్బు మద్యం ప్రలోభాలకు కొదువలేకుండా పోయింది. రాష్ట్రంలో మార్చి 29 నుండి ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చింది. ఈ ఎన్నికల సందర్భంగా తొలి సారిగా అమలు చేసిన సి-విజిల్ యాప్ ద్వారా అనేక అక్రమాలు వెలుగులోకి వచ్చాయి. ఎన్నికల్లో బీజేపీ కాంగ్రెస్ పోటా పోటీగా ప్రచారాన్ని కొనసాగించాయి. 89 ఏళ్ల మాజీ ప్రధాని దేవెగౌడ తనయుడు కుమార స్వామి సారథ్యంలోని జేడి ఎస్ కూడా తన ప్రభావాన్ని చూపనుంది. తృతీయ స్థానంలో నిలవనున్నా, పరిస్థితులు కలసి వస్తే కింగ్ మేకర్ కానుంది. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో భజరంగ్ దళ్ ని నిషేధిస్తాం అని చెపితే దానికి కౌంటర్ గా ప్రధాని ఎన్నికల సభలో ప్రసంగిస్తూ జై భజరంగ్ బలీ అంటూ ఓటేయండి అని పిలుపునిచ్చారు.

2024 సార్వత్రిక ఎన్నికలకు ముందు నాలుగు సెమి ఫైనల్ జరుగనున్నాయి. మొదటిగా కర్ణాటక లో ఎన్నికల ప్రక్రియ ప్రారంభం అయ్యింది. ఈ ఎన్నికల ఫలితాలు వరుసగా రాజస్థాన్, మధ్య ప్రదేశ్, చత్తిస్ ఘడ్ ఎన్నికల పైనా ఆ తర్వాత లోక్ సభ ఎన్నికల పై ప్రభావం చూపనున్నాయని చెప్పవచ్చు.

కర్ణాటక ఎన్నికల్లో దాదాపు 40-50 స్థానాల్లో తెలుగు వారి ప్రాబల్యం ఉంది. సుమారు ఒక కోటి మంది తెలుగువారు కర్ణాటకలో ఉన్నట్లు అంచనా. 1956 లో కర్ణాటక రాష్ట్రం ఏర్పడిన నాటినుండి ఎందరో తెలుగువారు రాజకీయాల్లో క్రియాశీలక పాత్ర పోషించారు.

అయితే ఈ ఎన్నికల్లో మొత్తం 224 స్థానాలకు గాను బీజేపీ 224, కాంగ్రెస్ 223, జేడీఎస్ 207 స్థానాలలో పోటీకి అభ్యర్థులను నిలబెట్టింది. మేజిక్ ఫిగర్ 113 ఏ పార్టీ ఈ సంఖ్యను దాటనుందో అన్ని పార్టీలలో ఉత్కంఠత నెలకొంది. మాజీ ముఖ్యమంత్రి సిద్ద రామయ్య కాంగ్రెస్ ఈ ఎన్నికల్లో 130 స్థానాలను కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఎ ఐ సి సి అధ్యక్షులు మలికార్జున్ ఖర్గే కర్ణాటక రాష్ట్రానికి చెందిన వ్యక్తి కావడంతో ఈ ఎన్నికలు ఆ పార్టీ కి ప్రతిష్టాత్మకంగా మారాయి. దక్షిణ భారతంలో బీజేపీ అధికారంలో ఉన్న ఏకైక రాష్ట్రం కర్ణాటక. ఇక్కడ పార్టీ అధికారికి దూరమైతే మొత్తం దక్షిణాది నుండి ఆ పార్టీ కి ప్రాతినిధ్యం లేకుండా పోతుంది. బీజేపీ కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో ఎప్పుడూ పూర్తి స్థాయి మెజార్టీ పొందలేకపోయింది. అతిపెద్ద పార్టీగా అవతరించి ఇండిపెండెంటుల్ పొత్తు లేదా ఇతర పార్టీల నుండి పలసల ప్రోత్సాహం వంటి పద్ధతుల ద్వారా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలిగింది. ఈ సారి ప్రభుత్వం పై పూర్తి వ్యతిరేకత వ్యక్తం అవుతున్న నేపథ్యంలో ఇక్కడ బీజేపీ విజయం ప్రశ్నార్థకం కానుంది.

కర్ణాటక శాసనసభ పదవీకాలం 24 మే 2023న ముగియనుంది. మునుపటి అసెంబ్లీ ఎన్నికలు మే 2018లో జరిగాయి. ఎన్నికల తర్వాత, జనతాదళ్ (సెక్యులర్) మరియు ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ సంకీర్ణం రాష్ట్ర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది , హెచ్ డి కుమారస్వామి ముఖ్యమంత్రి గా ప్రమాణ స్వీకారం చేశారు .

జూలై 2019లో, అసెంబ్లీలో కాంగ్రెస్ మరియు జేడీఎస్ కి చెందిన పలువురు సభ్యులు రాజినామాలు చేయడంతో సంకీర్ణ ప్రభుత్వం కూలిపోయింది . తదనంతరం, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది, బి ఎస్ యడియూరప్ప ముఖ్యమంత్రి అయ్యారు.

26 జూలై 2021న, యడ్యూరప్ప ముఖ్యమంత్రి పదవికి రాజినామా చేశారు . మరియు 28 జూలై 2021న కొత్త ముఖ్యమంత్రిగా బసవరాజ్ బొమ్మై ప్రమాణ స్వీకారం చేశారు . కర్ణాటకలో మొత్తం 224 స్థానాలకు గాను ప్రస్తుతం 119 బీజేపీ, 75 కాంగ్రెస్, 28 జేడీ ఎస్ కలిగివున్నాయి. 2 స్థానాలు ఖాళీ.

**డా జొన్నకూటి ప్రమోద్ కుమార్**
**9676683631**

# అక్రమంగా తరలిస్తున్న 25 మంది పిల్లలను రక్షించిన రైల్వే పోలీసులు

రైల్వే స్టేషన్లలో మానవ అక్రమ రవాణాపై రైల్వే పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. తాజాగా సికింద్రాబాద్ రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ పశ్చిమ బెంగాల్, ఒడిశా నుంచి అక్రమ తీసుకొస్తున్న 25 మంది పిల్లలను రక్షించారు. 10 మంది నిందితులను అదుపులోకి తీసుకున్నారు. 12 నుంచి 17 ఏళ్లలోపు పిల్లలను నగరంలోని చిన్నతరహా పరిశ్రమల్లో పనులు చేయించడానికి తీసుకొస్తున్నట్లు తెలిసింది. ఆపరేషన్ యాక్షన్ ఎగైనెస్ట్ హ్యూమన్ ట్రాఫికింగ్‌లో భాగంగా, సికింద్రాబాద్ సిబ్బంది ఒక సహకారంతో, బచ్‌పన్ బచావో ఆందోళన్ ఈస్ట్ కోస్ట్ ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణిస్తున్న పిల్లలను రక్షించారు.

"ఆర్‌పిఎఫ్ విజయవాడ, వరంగల్ స్టేషన్‌ల మధ్య సోదాలు నిర్వహించి పిల్లలను రక్షించింది" అని సికింద్రాబాద్ సీనియర్ డివిజనల్ సెక్యూరిటీ కమిషనర్ దేబాష్మితా సి. బెనర్జీ తెలిపారు. వివిధ రాష్ట్రాలకు చెందిన పిల్లలకు హన్మకొండలోని బాలల గృహంలో ఆశ్రయం కల్పించారు. మే 2022లో BBA, RPF ఉమ్మడి లక్ష్యంతో అవగాహన ఒప్పందంపై సంతకం చేశాయి. RPF, BBA రెండూ కలిసి సమాచారాన్ని పంచుకోవడానికి, మానవ అక్రమ రవాణాకు వ్యతిరేకంగా పని చేయడానికి కృషి చేయనున్నాయి.

ప్రతి సంవత్సరం వేలాది మంది మహిళలు, పిల్లలను నిందితులు అక్రమ రవాణా చేస్తున్నారు. అక్రమ రవాణాకు రైళ్లను ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. అందుకే రైళ్లలో తరుచూ తనిఖీలు నిర్వహిస్తున్నారు. "బాలల రక్షణకు చాలా బలమైన చట్టాలు ఉన్నప్పటికీ అన్ని రకాల దోపిడీ, బాల కార్మికుల పిల్లలు, ప్రజలు తక్కువ వయస్సు గల పిల్లలను వాణిజ్య కార్యకలాపాలలో నియమించడం, వారిని దోపిడీ చేయడం కొనసాగిస్తున్నారు" అని బచ్‌పన్ బచావ్ ఆందోళన్ డైరెక్టర్ మనీష్ శర్మ చెప్పారు.

"ఇవి తీవ్రమైన నేరాలు, సమస్యను అరికట్టడానికి కేంద్ర ప్రభుత్వం అక్రమ రవాణా నిరోధక బిల్లును పిలిచినంత త్వరగా అమలులోకి తీసుకురావాలి" అని ఆయన అన్నారు. మానవ అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరిస్తున్నారు. చిన్న పిల్లలను ఎవరూ పనిలో పెట్టుకోవద్దని స్పష్టం చేశారు.


ॐ తీరస్తు ॐ శుభమస్తు ॐ అవిఘ్నమస్తు
శ్రీ మహాగణాధిపతయే నమః

లోకకళ్యాణార్థం
శ్రీ కాశీ విశ్వనాథ టంపుల్ ట్రస్ట్
శ్రీ పరాశర వైదికాగమ వేదశాస్త్ర పరిషత్ సంయుక్త ఆధ్వర్యంలో
మొట్ట మొదట సారిగా - పవిత్ర గంగానదీ తీర వారణాసి (కాశీ) క్షేత్ర స్థిత
శ్రీ అన్నపూర్ణ విశ్వేశ్వర్ల సమేత శ్రీకాశీవిశ్వనాథ స్వామి వారికి జీర్ణోద్ధారణ
"అతిరుద్రం" - "కోటి బిల్వార్చన" (మహారుద్ర రుద్ర పారాయణ) 11 రోజులు
మహాసామ్రాజ్య పట్టాభిషేక మహోత్సవము
విశేష నిత్యప్రణాళికలు
తేది 23 నవంబర్ 2023 గురువారము
ఉదయం : నామమీత శ్రీ సత్యనారాయణ వ్రతములు.
సాయంత్రము : శ్రీ గణపతేత శ్రీ సత్యనారాయణ స్వామి బాల శాంతి కళ్యాణం.
తేది 24 నవంబర్ 2023 శుక్రవారము
ఉదయం : శ్రీ చిల్కు ద్వాదశి శ్రీ మహాలక్ష్మి వ్రతం పూజ శ్రీ మహాలక్ష్మీ, వినేష కమల అర్చన. శ్రీ కాశీ అన్నపూర్ణ విశ్వాధిపతి సమేతుడైన విశ్వనాథునకు విశేష పవిత్ర నదుముద్ర, 108 నదీ జలములు, పవిత్ర గంగాజలములతో మహాక్షర స్నపన విధానము, మహా సామ్రాజ్య పట్టాభిషేక మహోత్సవము, సర్వాలంకారయుక్త కుంకుమ పూజ, మంగళహారతి.
ఈ కార్యక్రమము ఉభయ తెలుగు రాష్ట్రములలో గల వేదశాస్త్ర పండితుల మరియు కాశీ క్షేత్ర పండితుల ఆధ్వర్యంలో నమక్షములో జరుపబడుచున్నది. ఈ కార్యక్రమమునకు మాన్యులు శ్రీ రమేష్ వల్లూరి గారు అట్లాంటా, యూఎస్ఎ. పత్రికల అభినందనలతో సౌజన్యముతో జరుపబడుచున్నది.
1) ఈ కార్యక్రమములలో పాల్గొనే భక్తులకు దేవాలయమునకు సమీపంలో అన్న సౌకర్యములతో కూడిన వసతి, శ్రీ విశ్వనాథ ఆలయంనందే భోజన ఫలహార పానీయాదులు పేర్కొన్న చేయబడినవి.
2) ఈ కార్యక్రమము శ్రీ కాశీవిశ్వనాథ టెంపుల్ ట్రస్ట్ సౌజన్యంతో శ్రీ పరాశర వైదికాగమ వేదశాస్త్ర పరిషత్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమము నిర్వహించబడుచున్నది. ఈ కార్యక్రమములో పాల్గొనే భక్తులందరకు దేవస్థానం ట్రస్ట్ వారిచే దేవాలయములో ప్రవేశమునకు టి.ఐ.పి. పాసులు ఇవ్వబడును.
3) ఈ కార్యక్రమములో పాల్గొని ఈ మహాసామ్రాజ్య పట్టాభిషేక మహోత్సవమును జరిపించు ఆసక్తి కలిగిన భక్తులు తమ గోత్రనామములతో స్వయముగా పాల్గొని స్వామిని సేవించుకుంటూ లోకకళ్యాణార్థం చేయువారు పాల్గొనేవారు సంప్రదించవలసినది గోరుచున్నాము.
సంప్రదించవలసిన నెంబర్లు
శ్రీ పరాశర వైదికాగమ వేద-శాస్త్ర పరిషత్ (రిజస్టర్ నెం. 61/08)
సెల్ : 9848369716, ఫోన్ : 8331008686 / 8332008686
శ్రీ బృహత్తర కార్యక్రమము శ్రీశ్రీశ్రీ విశ్వనాథ దేవస్థానం ట్రస్ట్ ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ, ఉత్తరప్రదేశ్ ప్రభుత్వములు దేవస్థానములు సౌజన్యంతో మరియు తి.తి. దేవస్థానం మరియు వైదిక ధార్మిక సంస్థల భక్తుల సహకారములతో జరుపబడుచున్నది.
శుభం భూయాత్ ....
నిర్వహణ
శ్రీ పరాశర వైదికాగమ వేద-శాస్త్ర పరిషత్ (రిజస్టర్ నెం. 61/08)


VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96526 99699, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389, Cheedikaada : Cell: 97686 33999.